# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,97 | పేజీలు -12 | మంగళవారం - 03 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


దలైలామాకు గ్రామీ అవార్డు..

## తీవ్రంగా స్పందించిన చైనా

90 ఏళ్ల వయస్సులో మెడిటేషన్ అనే ఆల్బమ్‌కు అవార్డు



చైనా వ్యతిరేక వేర్పాటువాద కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపణ

# నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దంటే ఎలా?





హైదరాబాద్: రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పనిచేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాటం చేశారు. నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై పోరాడారు. 500 ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారు. స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుంది. ప్రజల తిరుగుబాటు సాయుధ పోరాటంగా మారుతుందని ఆయన చాటి చెప్పారు. 60 ఏళ్లు వచ్చేసరికి రాజకీయ పదవీ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి. ప్రజల నుంచి తిరస్కారం పొందినా.. నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదు. తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించింది. వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకెలా వచ్చాయి..? బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారు. నేరాలు చేస్తాం.. పశ్నించవద్దని మీరెలా అంటారు? అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదు" అని సీఎం స్పష్టం చేశారు. రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం ఎంతో గొప్పదిగా భావిస్తానని అవార్డు గ్రహీత జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి అని కొనియాడారు. సొంత ఆస్తులను ప్రజలకు పంచిన మహానుభావుడని ప్రశంసించారు.



## ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణపై కవిత కీలక వ్యాఖ్యలు

- సిట్ పిలిస్తే విచారణకు వెళతానన్న జాగృతి అధ్యక్షురాలు
- విచారణ సుదీర్ఘంగా కొనసాగడంపై విమర్శలు
- త్వరగా పూర్తిచేసి దోషులను శిక్షించాలని డిమాండ్

హైదరాబాద్: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ట్యాపింగ్ వ్యవహారంలో విచారణను తొందరగా ముగించి దోషులకు శిక్ష పడేలా చేయాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సిట్ విచారిస్తున్న విషయం తెలిసిందే. ఈ కేసులో అధికారులకు మిగతా.. 2లో

## ఏపీ అభివృద్ధికి ఈ బడ్జెట్ ఊతం ఇస్తుంది

- 'వికసిత్ భారత్ లక్ష్యాలు సాధించేలా కేంద్ర బడ్జెట్
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇది ఊతం ఇచ్చేలా ఉంది'
- 2047 నాటికి భారత్‌ను ప్రబల ఆర్థికశక్తిగా నిలపాలన్న ప్రధాని మోదీ సంకల్పం ఈ బడ్జెట్‌లో కనిపిస్తోంది



అమరావతి: 'వికసిత్ భారత్ లక్ష్యాలు సాధించేలా కేంద్ర బడ్జెట్ ఉంది. యువశక్తిని మేల్కొల్పి, ప్రతి అవకాశాన్నీ అందిపుచ్చుకుని మిగతా.. 2లో

## 2026-27 కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మరోసారి మొండిచెయ్యే

- రాష్ట్రానికి నిర్మలమ్మ నిరాశే మిగిల్చారు
- పెండింగ్ బకాయిలు, ప్రభుత్వ ప్రతిపాదనలు, విభజన హామీలకు కలగని మోక్షం



హైదరాబాద్: ఎప్పటిలాగే కేంద్ర బడ్జెట్ తెలంగాణకు తీవ్ర నిరాశను మిగిల్చింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 202627 వార్షిక బడ్జెట్‌లో రాష్ట్ర ఆర్థికాభివృద్ధి కోసం ఎలాంటి ప్రత్యేక కేటాయింపులు చూపెట్టలేదు. దేశ వ్యాప్తంగా ప్రకటించిన ఏడు రైల్వే కారిడార్లు ( మూడు హైదరాబాద్ మీదుగా) మినహా ఈసారి బడ్జెట్‌లో కూడా తెలంగాణ ప్రస్తావన కనిపించలేదు. విజన్2047కు అనుగుణంగా రీజినల్ రింగురోడ్డు నుంచి ఫ్యూచర్ సిటీలో మౌలిక సదుపాయాల కల్పన వరకు రాష్ట్ర ప్రభుత్వం అడిగిన మిగతా.. 2లో

## కేంద్ర ప్రభుత్వానికి ఆలోచనలు కరవయ్యాయి

- బడ్జెట్‌పై ఖర్గే విమర్శలు.. దీటుగా బదులిచ్చిన బీజేపీ
- ప్రభుత్వానికి విధానపరమైన దార్శనికత లోపించిందన్న ఖర్గే



ఢిల్లీ: కేంద్ర బడ్జెట్ 2026-27పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన తీవ్ర విమర్శలకు బీజేపీ గట్టిగా బదులిచ్చింది. ప్రధాని మోదీ అభివృద్ధి అజెండాను, ప్రపంచ ఆర్థిక వాస్తవాలను కాంగ్రెస్ విస్మరిస్తోందని కమలం పార్టీ అధికార ప్రతినిధి ప్రతుల్ షా డియో మండిపడ్డారు. ఈ సందర్భంగా ప్రతుల్ షా మాట్లాడుతూ, మిగతా.. 2లో

## కవిత వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందన

కేటీఆర్ మాటలు రాచరికపు పోకడలకు నిదర్శనంగా ఉన్నాయన్న కవిత



కవిత గురించి స్పందించాల్సిన అవసరం లేదన్న కేటీఆర్

ప్రతి వ్యాఖ్యకు కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం లేదని వ్యాఖ్య

హైదరాబాద్: కేటీఆర్ మాట్లాడుతున్న మాటలు రాచరికపు పోకడలకు, నియంతృత్వానికి నిదర్శనంగా ఉన్నాయని మిగతా.. 2లో

## తెలంగాణకు అప్పుడే తాడిచెర్ల-1 గనులు కేటాయించాం

- 2015 ఆగస్ట్ 31న తెలంగాణ విద్యుత్ సంస్థకు కేటాయించినట్లు వెల్లడి
- రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తాడిచెర్ల కోల్ బ్లాక్ గురించి స్పందించిన కేంద్రమంత్రి



ఢిల్లీ: తాడిచెర్ల-1 బొగ్గు గనుల విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. 2015 ఆగస్ట్ 31న తెలంగాణ విద్యుత్ సంస్థకు దీనిని కేటాయించినట్లు తెలిపింది. ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాజ్యసభలో వెల్లడించారు. 2019 మార్చిలో ఉన్నత స్థాయి కమిటీ నివేదిక ఆమోదం అనంతరం, 2020 జూన్ నుంచి బొగ్గు గనుల కేటాయింపుల ప్రక్రియ మారినట్లు తెలిపారు. మిగతా.. 2లో

## చైనా యుద్ధ ట్యాంకులు భారత్ సరిహద్దులను దాటాయి

- రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై లోక్‌సభలో వాగ్వాదం



ఢిల్లీ: ఐదేళ్ల క్రితం నాటి డొక్లామ్ సరిహద్దు ఉద్రిక్తతల అంశాన్ని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రస్తావించడంతో గందరగోళం ఏర్పడింది. చైనా యుద్ధ ట్యాంకులు భారత్ సరిహద్దులను దాటాయని రాహుల్ గాంధీ లోక్‌సభలో అన్నారు. ఆయన వ్యాఖ్యలపై బీజేపీ సభ్యులు నిరసన తెలిపారు. మిగతా.. 2లో



## రాష్ట్రంలో హింసను ప్రేరేపించాలని చూస్తోంది..

- వైసీపీపై చంద్రబాబు ఫైర్
- అధికారం కోల్పోయామనే అసహనంతో రెచ్చగొట్టేందుకు యత్నం
- ఆ పార్టీ ట్రాప్ లో పడొద్దంటూ పార్టీ నేతలకు సూచన

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో అలజడి సృష్టించాలని, హింసను ప్రేరేపించాలని వైసీపీ ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. ఇందులో భాగంగానే రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తోందని... ఆ ట్రాప్ లో పడొద్దని టీడీపీ నేతలకు ఆయన సూచించారు. ఈ మేరకు మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో ఆయన ఈ రోజు ఉదయం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే వైసీపీ రెచ్చగొట్టాలని చూస్తోందని చంద్రబాబు చెప్పారు. మిగతా.. 2లో

# రాజకీయాల్ని నేరమయం చేయటమే వైకాపా సంస్కృతి

రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తోందని... ఆ ట్రాప్ లో పడొద్దు

- ఓర్వలేక ఆ పార్టీ నాయకులు రగిలిపోతున్నారు
- చట్టరహిత పరిపాలనకు వారి హయాం హాల్‌మార్క్ వంటిది
- '2024లో మేం అధికారం చేపట్టాక రాష్ట్రంలో చట్టబద్ధ పాలన పునరుద్ధరించాం
- ప్రజలకు సేవ చేయడం, వారికి సాధికారత కల్పించడం మా సంస్కృతి



అమరావతి: వైకాపా పాలనలో వారు విధ్వంసం చేసిన వ్యవస్థలను పునర్నిర్మిస్తుంటే.. అది చూసి ఓర్వలేక ఆ పార్టీ నాయకులు రగిలిపోతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. రాజకీయాల్ని నేరమయం చేయడం (క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్) వైకాపా ప్రధాన సంస్కృతి మిగతా.. 2లో

## నిడదవోలులో 3 ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపండి...

కేంద్ర మంత్రికి పురందేశ్వరి విజ్ఞప్తి



కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరిన రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి

జన్మభూమి, కోకనాడ, లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్‌ల నిలుపుదలకు వినతి

ప్రయాణికుల ఇబ్బందులను తొలగించి, రైల్వే ఆదాయం పెంచాలని సూచన

అమరావతి: ప్రయాణికుల సౌకర్యార్థం తూర్పు గోదావరి జిల్లా మిగతా.. 2లో

### ఇదేనా మీ రూల్ ఆఫ్ లా?

## కూటమి ప్రభుత్వంపై రోజా ఫైర్

అమరావతి: తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైసీపీ నేతలు, వారి ఆస్తులు, పార్టీ కార్యాలయాలే లక్ష్యంగా దాడుల పరంపర కొనసాగుతోందని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ఈ పరిస్థితులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆమె డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్న 'రూల్ ఆఫ్ లా' (చట్టబద్ధమైన పాలన) ఇదేనా? అంటూ ఆమె సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నేతలపై జరిగిన దాడుల జాబితాను ఆమె వివరించారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేశ్, కొడాలి నాని, పేర్ని నాని, దాడిశెట్టి రాజా ఇళ్లతో పాటు, వల్లభనేని వంశీ, ముద్రగడ పద్మనాభం, భూమన కరుణాకర్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి వంటి సీనియర్ నేతల నివాసాలపై దాడులు జరిగాయని ఆమె పేర్కొన్నారు. హిందూపురం వైసీపీ కార్యాలయం, మార్గాని భరత్ కార్యాలయాలపై కూడా దాడి చేశారని తెలిపారు. అంతేకాకుండా, దేవినేని అవినాశ్, విడదల రజినిపై దాడికి ప్రయత్నించారని, ఎమ్మెల్సీ రమేశ్ యాదవ్‌పై దాడి జరిగిందని ప్రస్తావించారు. తనపై కూడా ఓ వ్యక్తిని ప్రయోగించి బూతులతో దాడి చేయిస్తున్నారని రోజా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడులు కేవలం రాజకీయ నాయకులకే పరిమితం కాలేదని, పత్రికా కార్యాలయాలపైనా జరుగుతున్నాయని రోజా ఆరోపించారు. సాక్షి, డెక్కన్ క్రానికల్ మీడియా సంస్థల ఆఫీసులపై జరిగిన దాడులను ఆమె తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఇంత జరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ఆమె ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చాక ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకోవడం దారుణమని, చంద్రబాబు పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోందని రోజా విమర్శించారు. ఈ దాడులన్నింటికీ ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని ఆమె స్పష్టం చేశారు.

### పసిడి ప్రియులకు శుభవార్త.. బంగారం,

## వెండి ధరలు రికార్డు స్థాయిలో పతనం!

ఢిల్లీ: బంగారం, వెండి ధరలు భారీగా పతనమయ్యాయి. ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరిన తర్వాత, గత నాలుగైదు రోజులుగా పసిడి, వెండి ధరలు నేలచూపులు చూస్తున్నాయి. ఈ క్రమంలో ఇవాళ ఒక్కరోజే బంగారం ధర రికార్డు స్థాయిలో పడిపోయింది. ఈ పరిణామం పెట్టుబడిదారులకు షాక్ ఇవ్వగా, కొనుగోలుదారులకు ఊరటనిచ్చింది. (ఫిబ్రవరి 2) ఉదయం 9:30 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.9,050 తగ్గి రూ.1,51,530కి చేరింది. అలాగే, 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.8,300 తగ్గి రూ.1,38,900 వద్ద ట్రేడ్ అవుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో కూడా దాదాపు ఇదే పరిస్థితి కొనసాగుతోంది. అక్కడ 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,51,680గా నమోదైంది.

### పసిడి బాటలోనే వెండి

బంగారం బాటలోనే వెండి కూడా పయనిస్తోంది. కిలో వెండి ధర నిన్నటితో పోలిస్తే ఏకంగా రూ.50,000 పతనమైంది. ప్రస్తుతం హైదరాబాద్, ఢిల్లీ మార్కెట్లలో కిలో వెండి ధర రూ.3 లక్షల వద్ద ఉంది. కొద్ది రోజుల క్రితం కిలో వెండి ధర రూ.4.25 లక్షల వరకు చేరడం గమనార్హం. ఇటీవల రికార్డు గరిష్ఠాలకు చేరడంతో పెట్టుబడిదారులు భారీ ఎత్తున లాభాల స్వీకరణకు (ప్రాఫిట్ బుకింగ్) మొగ్గు చూపడమే ఈ పతనానికి ప్రధాన కారణంగా బులియన్ మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ ధరల పతనం పెట్టుబడిదారులను ఆందోళనకు గురిచేస్తుండగా, కొనుగోలు చేయాలనుకునే వారికి ఊరటనిస్తోంది.

## ఏపీ, తెలంగాణలకు హైస్పీడ్ రైళ్లు గేమ్ ఛేంజర్..

## బెంగళూరుకు 2 గంటల్లో చేరుకోవచ్చు: అశ్వినీ వైష్ణవ్

హైదరాబాద్ : హైస్పీడ్ రైళ్లు గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పరుగు పెడతాయని, హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల్లో వెళ్లవచ్చని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. హైస్పీడ్ కారిడార్‌తో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మధ్య ఆర్థిక, హెల్త్ టూరిజం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే పనులకు రూ.5,454 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఈ హైస్పీడ్ రైళ్లు ఉభయ తెలుగు రాష్ట్రాలకు (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) గేమ్ ఛేంజర్‌గా మారతాయని వెల్లడించారు. హైదరాబాద్ నుంచి చెన్నై, పుణే, బెంగళూరుకు 3 హైస్పీడ్ రైళ్లు రానున్నాయని, దీంతో హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల్లో వెళ్లవచ్చని అన్నారు. పుణేకు గంట 55 నిమిషాలు, చెన్నైకి 2 గంటల 55 నిమిషాల్లో చేరుకోవచ్చని అన్నారు.

## ఇప్పుడు రేవంత్ రెడ్డికి సమాచారం

## ఎలా వస్తుందో, నాడు కేసీఆర్‌కు అలాగే వచ్చింది

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన అవసరం తమకు లేదని, ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమాచారం ఎలా వస్తుందో, నాడు కేసీఆర్ ప్రభుత్వానికి కూడా అలాగే వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ నిన్న రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పట్టణాలలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కదిలారని అన్నారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే మళ్లీ ఉద్యమ రోజులు గుర్తుకువస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో పాలనా వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని, మేడారం జాతర ఏర్పాట్లలో కూడా ప్రభుత్వం విఫలమైందని అన్నారు. దావోస్ ఒప్పందాల ద్వారా వచ్చిన పెట్టుబడులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో వారు చెబుతున్న అబద్ధాలు ఒక్కటొక్కటి తేలిపోతున్నాయని అన్నారు. మొదట వ్యాపారవేత్తలు, ఆ తర్వాత సినిమా తారల ఫోన్లు ట్యాప్ చేశారని చెప్పారని, ఇప్పుడు ఏమీ లేదని అంటున్నారని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన ఖర్మ తమకు లేదని స్వయంగా కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇకనైనా పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సజ్జనార్ తీర్పు చెప్పడానికి ఆయన జడ్జి కాదని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో వచ్చిన అభియోగాలపై కోర్టులు తేల్చుతాయని అన్నారు. హైదరాబాద్ నగరంలో పట్టపగలు కాల్పులు, దోపిడీ ఘటనలు చోటు చేసుకుంటున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సహజ వనరుల దోపిడీ జరుగుతోందని ఆరోపించారు. సింగరేణి కుంభకోణం అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి స్పష్టమైన సమాధానం రాలేదన్నారు. బొగ్గు కుంభకోణంపై సిట్టింగ్ జడ్జి, సీబీఐ విచారణ కోరుతుంటే ఎందుకు వెనక్కి పోతున్నారని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో సృజన్ రెడ్డి కాల్ డేటా తీస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ నిలదీస్తోందని, అందుకే సిట్‌ల పేరిట విచారణలు చేస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. పైశాచిక ఆనందం కోసం కేసీఆర్‌ను అంతసేపు విచారణ పేరుతో కూర్చోబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌పై కేటీఆర్ పెదవి విరిచారు. ఉపాధి హామీని కుదించారని, ఎరువులు, ఆహార రాయితీ, స్వచ్ఛ భారత్ నిధులు తగ్గించారని ఆరోపించారు. బయో ఫార్మా తయారీకి రూ.10 వేల కోట్లు కేటాయించిన కేంద్రం హైదరాబాద్‌కు రూ.10 కూడా కేటాయించలేదని విమర్శించారు. ఢిల్లీకి 60 సార్లు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాధించిందేమిటని ప్రశ్నించారు. రెండు పార్టీల నుంచి 8 మంది చొప్పున ఎంపీలు గెలిచినా రాష్ట్రానికి కలిగిన ప్రయోజనం ఏమీ లేదన్నారు.

### 93 ఏళ్ల వయసులో 'మెట్రోమ్యాన్' కొత్త లక్ష్యం..

## కేరళ హైస్పీడ్ రైలుపై శ్రీధరన్ పట్టు

ఢిల్లీ: భారత 'మెట్రోమ్యాన్'గా పేరుగాంచిన ఇ.శ్రీధరన్, 93 ఏళ్ల వయసులోనూ తనలోని కార్యదీక్ష, పట్టుదల ఏమాత్రం తగ్గలేదని నిరూపించారు. కేరళలో ప్రతిపాదిత హైస్పీడ్ రైలు ప్రాజెక్టును వాస్తవరూపంలోకి తెచ్చేందుకు ఆయన నడుం బిగించారు. ఇందులో భాగంగా ఇవాళ మలప్పురం జిల్లాలోని పొన్నానిలో తన నివాసానికి సమీపంలో ప్రాజెక్టు అధికారిక కార్యాలయాన్ని ప్రారంభించారు. నిరాడంబరంగా జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీధరన్ అర్ధాంగి జ్యోతి ప్రజ్వలన చేయడం విశేషం. ఈ సందర్భంగా శ్రీధరన్ మాట్లాడుతూ... ఒక ప్రొఫెషనల్ మాస్టర్ బిల్డర్‌గా తన పనిని కొనసాగిస్తానని స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టు గురించి ప్రస్తావన లేకపోవడం తన సంకల్పాన్ని ఏమాత్రం నీరుగార్చలేదని అన్నారు. రైల్వే మంత్రిత్వ శాఖ నుంచి అనుమతి లభిస్తుందన్న గట్టి నమ్మకం తనకు ఉందని, ఇలాంటి భారీ ప్రాజెక్టులకు పట్టుదల, స్పష్టమైన లక్ష్యం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రారంభ దశలో ఈ కార్యాలయం ప్రజలకు ప్రాజెక్టుపై ఉన్న సందేహాలను నివృత్తి చేసే కేంద్రంగా పనిచేస్తుంది. ఈ నెల 15 నుంచి ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక, ఆర్థిక, సామాజిక అంశాలను ప్రజలకు వివరించేందుకు సమావేశాలు నిర్వహించనున్నారు. తొలిదశ సమావేశాలు మలప్పురంలో ప్రారంభించి, ఆ తర్వాత ప్రాజెక్టు మార్గం వెళ్లే ఇతర జిల్లాల్లోనూ కొనసాగిస్తారు. కేంద్ర రైల్వే మంత్రితో జనవరి 16న జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయని శ్రీధరన్ తెలిపారు. డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారని, ఈ బాధ్యతను ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ కు అప్పగిస్తూ అధికారిక ఉత్తర్వులు మరో 3-4 రోజుల్లో వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తనకు వయసు అడ్డంకి కాదని, దేశానికి సేవ చేయడమే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

## నిడదవోలులో 3 ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపండి...

అమరావతి: ప్రయాణికుల సౌకర్యార్థం తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు రైల్వే స్టేషన్‌లో మూడు ముఖ్యమైన ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల (హాల్ట్) కల్పించాలని రాజమండ్రి ఎంపీ, బీజేపీ నేత దగ్గుబాటి పురందేశ్వరి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి ఆమె ఒక వినతిపత్రం అందజేశారు. విజయవాడవిశాఖపట్నం, విజయవాడనర్సాపురం ప్రధాన మార్గాలను అనుసంధానించే కీలకమైన జంక్షన్‌గా నిడదవోలు ఉందని పురందేశ్వరి తన వినతిలో పేర్కొన్నారు. లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ (18519/18520), జన్మభూమి ఎక్స్‌ప్రెస్ (12805/12806), కోకనాడ ఎక్స్‌ప్రెస్ (12775/12776) రైళ్లకు ఇక్కడ హాల్ట్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ముంబై వెళ్లే చిన్న వ్యాపారులు, రోజువారీ కూలీలు, ఉద్యోగులతో పాటు ద్వారకా తిరుమల, విజయవాడ, మంగళగిరి వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే యాత్రికులు ఈ రైళ్ల కోసం ఇతర స్టేషన్లకు వెళ్లాల్సి వస్తోందని ఆమె తెలిపారు. సాధ్యత నివేదిక (ఫీజిబిలిటీ రిపోర్ట్) ప్రకారం, ఈ రైళ్లను నిడదవోలులో ఆపడానికి కేవలం 4 నుంచి 5 నిమిషాల అదనపు సమయం మాత్రమే పడుతుందని, దీనివల్ల ఇతర రైళ్ల రాకపోకలకు ఎలాంటి ఆటంకం ఉండదని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో రైల్వేకు అదనపు ఆదాయం కూడా సమకూరుతుందని పురందేశ్వరి పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఈ రైళ్లకు నిడదవోలులో హాల్ట్ మంజూరు చేయాలని ఆమె కేంద్రాన్ని కోరారు.

## చైనా యుద్ధ ట్యాంకులు

## భారత్ సరిహద్దులను దాటాయి

మొదటి పేజి తరువాయి

బీజేపీ సభ్యులు నిరసన తెలిపారు. చైనా సైన్యం భారత సరిహద్దులోకి చొరబడుతోందని ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణే తన పుస్తకంలో రాసిన కొన్ని అంశాలను ఒక మ్యాగజైన్ ప్రచురించింది. ఆ వివరాలను రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రస్తావించారు. లద్దక్, డొక్లామ్ ప్రతిష్ఠంభనకు సంబంధించి దేశ సైనికులకు వాస్తవాలు తెలుసని రాహుల్ గాంధీ అన్నారు. దేశ ప్రజలకు వాస్తవాలు దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలను మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ ఖండించారు. సభను అవమానించేలా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ చెబుతున్న పుస్తకం ఇంకా ప్రచురణ కాలేదని, ప్రచురితం కాని పుస్తకంలోని అంశాల గురించి ఎలా మాట్లాడతారని రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ నిబంధనల ప్రకారం మాట్లాడాలని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సూచించారు. వార్తాపత్రికల క్లిప్పింగ్‌లు, ప్రచురణ కాని పుస్తకాలకు సంబంధించిన విషయాలను లోక్‌సభలో ప్రస్తావించకూడదని స్పీకర్ ఓం బిర్లా రూల్ బుక్ నియమాలను చదివి వినిపించారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై మాట్లాడాలని రాహుల్ గాంధీకి సూచించారు.

## కేంద్ర ప్రభుత్వానికి

## ఆలోచనలు కరవయ్యాయి

మొదటి పేజి తరువాయి

"వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రధాని మోదీకి స్పష్టమైన దార్శనికత ఉంది. కాంగ్రెస్ హయాంలో ఆర్థిక క్రమశిక్షణ గాడితప్పింది. ద్రవ్య లోటు ఎప్పుడూ అదుపులో ఉండేది కాదు. ఈసారి ద్రవ్య లోటు కేవలం 4.3 శాతంగా ఉంది" అని గుర్తుచేశారు. ప్రభుత్వానికి విధానపరమైన దృష్టి లేదన్న ఖర్గే ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు మాంద్యంలో ఉన్నప్పటికీ, భారత్ ఒక ప్రకాశవంతమైన శక్తిగా నిలుస్తోందని, బడ్జెట్ అన్ని కీలక రంగాలకు ప్రాధాన్యత ఇచ్చిందని వివరించారు. అంతకుముందు ఆదివారం, కేంద్ర ప్రభుత్వానికి ఆలోచనలు కరవయ్యాయని ఖర్గే విమర్శించారు. ఉద్యోగాలు, తయారీ రంగం, ద్రవ్యోల్బణం, రైతుల సమస్యలకు బడ్జెట్‌లో ఎలాంటి పరిష్కారాలు చూపలేదని ఆయన 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. ఎగుమతుల క్షీణత, వాణిజ్య లోటు వంటి అంశాలను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రస్తావించలేదని అన్నారు. ఖర్గే ఆరోపణలను తిప్పికొడుతూ, దేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేయడం అత్యవసరమని ప్రతుల్ షా అన్నారు. "ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సాయుధ బలగాలు పాకిస్థాన్‌లోకి వెళ్లి తమ పరాక్రమాన్ని చూపాయి. సరిహద్దుల్లో శత్రుదేశాల నుంచి ముప్పు ఉన్నందున మనం సన్నద్ధంగా ఉండాలి" అని తెలిపారు. ఆర్థిక వివేకం, వృద్ధి, జాతీయ భద్రతకు సమ ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్ రూపొందించామని, కాంగ్రెస్ కేవలం రాజకీయ కారణాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని బీజేపీ ఆరోపించింది.

### ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణపై

## కవిత కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ఈ కేసులో అధికారులకు సహకరించేందుకు తాను సిద్ధమని చెప్పారు. అధికారులు పిలిస్తే తాను విచారణకు హాజరవుతానని కవిత తెలిపారు. ఈ మేరకు ఈ హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ మొదలై రెండు సంవత్సరాలు గడించిందని గుర్తుచేశారు. విచారణ సుదీర్ఘంగా కొనసాగడంపై విమర్శలు గుప్పించారు. విచారణ ఇంకెప్పుడు ముగుస్తుందని, దోషులను ఎప్పుడు శిక్షిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సిట్ విచారణలో ఏం జరిగిందనే వివరాలను కేసీఆర్ బయటపెడతారని భావిస్తున్నట్లు ఆమె చెప్పారు. కేసు విచారణనే తప్పుబడుతున్నట్లు కేటీఆర్ మాట్లాడటం సరికాదని కవిత అభిప్రాయపడ్డారు. చట్టాలను గౌరవించాల్సిన బాధ్యత, అధికారులకు సహకరించాల్సిన విధి ప్రతీ పౌరుడిపైనా ఉందని వ్యాఖ్యానించారు. గుంట నక్కలతో కలిసి డ్రామాలాడుతోందంటూ కాంగ్రెస్ పార్టీపై ఆమె మండిపడ్డారు. తన ఫోన్ ను, తన భర్త ఫోన్ ను ట్యాప్ చేశారనే అనుమానిస్తున్నట్లు చెప్పిన కవిత.. సిట్ విచారణకు అధికారులు పిలిస్తే వెళతానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## 2026-27 కేంద్ర బడ్జెట్‌లో

## తెలంగాణకు మరోసారి మొండిచెయ్యే

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం అడిగిన ఏ కార్యక్రమానికీ నిధులు కేటాయించలేదు. సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా, జాతీయ స్థాయి విద్యా సంస్థలు, పరిశ్రమల ఏర్పాటు విషయంలోనూ తెలంగాణకు ఎలాంటి ఊరట దక్కలేదు. కేంద్ర బడ్జెట్‌ను పరిశీలిస్తే దేశవ్యాప్తంగా అమలు చేసే పథకాల్లో భాగంగానే రాష్ట్రానికి ప్రయోజనం చేకూరాలి తప్ప ఎలాంటి ప్రత్యేక ప్రయోజనం లేదని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### సాయం అడిగినా చేయలేదు

ఈసారి కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంపెడాశలు పెట్టుకుంది. రాష్ట్రంలో ప్రస్తుతమున్న ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో మూడు అంశాల్లో కేంద్ర సహకారాన్ని ఆశించింది. ముఖ్యంగా 2047 నాటికి త్రీ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నిధులు వస్తాయని, 2014 సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయిలకు మోక్షం కలుగుతుందని, విభజన హామీల్లో కొన్నింటికైనా ఈసారి కేటాయింపులు ఉంటాయని రాష్ట్రం భావించింది. అయితే తెలంగాణకు సంబంధించి ఎలాంటి ప్రత్యేక కేటాయింపులు లేకుండానే బడ్జెట్ ప్రతిపాదనలు జరిగాయి. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు ప్రతిష్ఠాత్మక పథకాలకు రూ.1.65 లక్షల కోట్లు అవసరమవుతాయని రాష్ట్ర ప్రభుత్వం లెక్కలు కట్టింది. ఇందుకోసం పలుమార్లు కేంద్రాన్ని రాష్ట్ర పెద్దలు కలిశారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు తోడు రాష్ట్ర ఎంపీలు, తమ శాఖలకు నిధుల కేటాయింపు కోసం రాష్ట్ర మంత్రులు ఇప్పటికే కేంద్ర మంత్రులు, ఆర్థికమంత్రి, ప్రధాన మంత్రిని కూడా కలిసి విజ్ఞప్తి చేశారు. కానీ ఈ విజ్ఞప్తులేవీ కేంద్రం పట్టించుకోలేదు.

రీజినల్ రింగు రోడ్డు, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో ప్రాజెక్టు విస్తరణ, హైదరాబాద్‌లో సీవరేజి మాస్టర్ ప్లాన్, వరంగల్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రేడియల్ రోడ్లు, గ్రీన్‌ఫీల్డ్ హైవే, ఇండ్రస్టియల్ హబ్‌లు, లాజిస్టిక్, రీక్రియేషన్ పార్కులు, ఫ్యూచర్ సిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు, కరీంనగర్, జనగామ జిల్లాల్లో లెదర్ పార్కులు, తెలంగాణలోని గోదావరి వ్యాలీ బొగ్గు బ్లాక్‌లను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు కేటాయింపు, సెమీకండక్టర్ మిషన్ కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి, కేంద్రీయ విద్యాలయాలు, జిల్లాకో నవోదయ పాఠశాల, పాలమూరురంగారెడ్డికి జాతీయ హోదాలకు తోడు రాష్ట్రంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదలన్నింటినీ కేంద్ర బడ్జెట్ బుట్టదాఖలు చేసింది.

రాష్ట్రంలో కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి సహకారం ఉంటుందని ఆశించినా, అది కూడా దక్కలేదు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లాంటి సోషల్ ఇంజనీరింగ్ కార్యక్రమాలకు కూడా ఎలాంటి ఆర్థిక సాయం ప్రకటించలేదు. మిర్చిబోర్డు, స్కిల్ వర్సిటీ లాంటి ఊసు కూడా లేకుండానే పార్లమెంటు ముందుకొచ్చిన కేంద్ర వార్షిక బడ్జెట్ రాష్ట్రాన్ని నిరాశలో ముంచెత్తింది. ఈ బడ్జెట్ ప్రభావం రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టనున్న వార్షిక బడ్జెట్‌పై కూడా ప్రభావం చూపుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన కొన్ని పథకాలు, కార్యక్రమాల విషయంలో తెలంగాణ చొరవ తీసుకుంటే... కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే మాత్రం కొంతమేర ప్రయోజనం కలుగుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా హైస్పీడ్ రైల్ కారిడార్లకు అనుసంధానంగా రోడ్డు కనెక్టివిటీని పెంచుకోవడం ద్వారా అభివృద్ధికి బాటలు వేయవచ్చని అంటున్నారు. డాటా సెంటర్లకు ట్యాక్స్ హాలిడే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సహకారం, ఇతర దేశాల నుంచి పెట్టుబడుల సమీకరణ, వాణిజ్య పంటలకు ప్రోత్సాహం తదితర అంశాల్లోనూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించే విధానాలు, కేంద్రం అందించే సాయం బట్టి కొంత ఉపయోగం ఉంటుందని చెబుతున్నారు. ఇక, ఆదాయ పన్ను విషయంలో ఎలాంటి మార్పు లేకపోవడం, ఎంఎస్‌ఎంఈలు, స్టార్టప్‌ల విషయంలోనూ విధానాల్లో ఎలాంటి మార్పు ప్రకటించకపోవడంతో వేతన జీవులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కూడా ఈ బడ్జెట్ ద్వారా ఆశించిన ప్రయోజనాలు కనిపించడం లేదని ఆర్థిక నిపుణులు చెబుతుండడం గమనార్హం. కేంద్ర పన్నుల్లో వాటా ఈసారి బడ్జెట్‌లో స్వల్పంగా పెరిగింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు కలిపి గతంలో ఉన్న 41 శాతం పన్నుల్లో వాటాను ఈసారి 16వ ఆర్థిక సంఘం సిఫారసులకు అనుగుణంగా 42.5 శాతానికి పెంచారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్రానికి వచ్చే పన్నుల్లో వాటా కూడా గత ఏడాది కంటే కొంచెం పెరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో 2.102 శాతంగా ఉన్న పన్నుల్లో వాటా ఈసారి 2.174 శాతానికి పెరగడం గమనార్హం. ఈ మేరకు రానున్న ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి కేంద్ర పన్నుల్లో వాటా కింది రూ. 33,181 కోట్లు వస్తాయని అంచనాలు చెబుతున్నాయి. ప్రతి నెలా సగటున రూ.2,370 కోట్ల చొప్పున మొత్తం 14 విడతల్లో ఈ మొత్తం వస్తుందని రాష్ట్ర ఆర్థిక శాఖ అంచనా వేస్తోంది. అయితే, పన్నుల్లో వాటి ఈసారి రూ.4వేల కోట్ల వరకు పెరిగింది. గత బడ్జెట్‌లో రూ.29,280 కోట్లు రాగా, ఈసారి అది రూ.33వేల కోట్లకు పెరగడం ఒక్కటే తెలంగాణకు ఈసారి కేంద్ర బడ్జెట్‌లో దక్కిన ఊరట అని చెప్పుకోవచ్చు.

## రాష్ట్రంలో హింసను

## ప్రేరేపించాలని చూస్తోంది..

మొదటి పేజి తరువాయి

వైసీపీ రెచ్చగొట్టాలని చూస్తోందని చంద్రబాబు చెప్పారు. అందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని, సంయమనం పాటించాలని చెప్పారు. ఈ టెలీకాన్ఫరెన్స్ లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. వైసీపీ రెచ్చగొట్టే చర్యలకు దిగుతోందన్న చంద్రబాబు.. ఆ పార్టీ ఉచ్చులో పడి టీడీపీ శ్రేణులు సంయమనం కోల్పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత సీనియర్ నేతలదేనని చెప్పారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైసీపీ పుట్టిందని, ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ మనకూ తేడా ఉండదని అన్నారు. ఈ సందర్భంగా తప్పుచేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతామని చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయిన వైసీపీని రాష్ట్ర ప్రజలు చీదరించుకుంటున్నారని అన్నారు. ఈ క్రమంలో తాము చేసిన పాపాల నుంచి ప్రజల దృష్టి మళ్లించాలని ఆ పార్టీ నేతలు కుట్రలు పన్నుతున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్న టీడీపీ అజెండా సహజంగానే వైసీపీ నేతలకు నచ్చదని చంద్రబాబు గుర్తుచేశారు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని తెలిపారు.

### తెలంగాణకు అప్పుడే తాడిచెర్ల-

## 1 గనులు కేటాయించాం

మొదటి పేజి తరువాయి

రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తాడిచెర్ల కోల్ బ్లాక్ గురించి కేంద్రమంత్రి స్పందించారు. రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కేంద్ర బడ్జెట్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయింపులు లేవని, ఇది తెలంగాణ ప్రజలను నిరాశపరిచిందని అన్నారు. 2020 జూన్ నుంచి బొగ్గు వేలం ప్రక్రియలో ప్రభుత్వరంగ సంస్థలకు బొగ్గు బ్లాక్‌లు కేటాయించలేదని తమిళనాడుకు చెందిన ఎంపీ డాక్టర్ తంబిదురై అన్నారు. వేలం ప్రక్రియలో రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, ప్రైవేటు రంగ కొనుగోలుదారులకు కట్టపెడుతున్నారని ఆరోపించారు. దీంతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ, తెలంగాణ విద్యుత్ సంస్థకు తాడిచెర్ల-1 బొగ్గు గనులను కేటాయించినట్లు తెలిపారు.

## కవిత వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందన

హైదరాబాద్: కేటీఆర్ మాట్లాడుతున్న మాటలు రాచరికపు పోకడలకు, నియంతృత్వానికి నిదర్శనంగా ఉన్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఎవరు నిలబడ్డా... కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కేటీఆర్ అంటున్నారని... మున్సిపల్ ఎన్నికల్లో గుణం చూసి ఓటు వేయాలని చెప్పారు. పని చేసే వాళ్లకు, మంచి అభ్యర్థులకు మాత్రమే ఓటు వేయాలని అన్నారు. చెడ్డ వాళ్లకు ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా? అని ప్రశ్నించారు. జాగృతి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తారని తెలిపారు. కవిత వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ... కవితపై బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే చర్యలు తీసుకుందని అన్నారు. ఆమె గురించి తాను ప్రత్యేకంగా స్పందించాల్సిన అవసరం లేదని చెప్పారు. రాజకీయాల్లో రోజూ ఎంతో మంది మాట్లాడుతుంటారని... ప్రతి వ్యక్తికి, ప్రతి వ్యాఖ్యకు కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు.

## దలైలామాకు గ్రామీ అవార్డు.. తీవ్రంగా స్పందించిన చైనా

డిల్లీ: టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా ప్రతిష్ఠాత్మక గ్రామీ అవార్డు గెలుచుకున్నారు. బెస్ట్ ఆడియో బుక్, నెరేషన్ అండ్ స్టోరీ టెల్లింగ్ రికార్డింగ్ జాబితాలో ఆయన ఈ అవార్డును సొంతం చేసుకున్నారు. 90 ఏళ్ల వయస్సులో 'మెడిటేషన్' అనే ఆల్బమ్‌కు గాను దలైలామాను ఈ అవార్డు వరించింది. దలైలామాకు గ్రామీ అవార్డు ఇవ్వడాన్ని చైనా తీవ్రంగా ఖండించింది. దీనిని ఉపయోగించుకుని చైనా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటాన్ని వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొంది. దలైలామా పూర్తిగా ఆధ్యాత్మికపరమైన వ్యక్తి కాదని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ ఓ మీడియా సమావేశంలో అన్నారు. మతం ముసుగులో చైనా వ్యతిరేక వేర్పాటువాద కార్యకలాపాలకు పాల్పడుతున్న రాజకీయ ప్రవాసి అని ఆయనపై ఆరోపణలు గుప్పించారు. ఈ అవార్డును బీజింగ్ వ్యతిరేక కార్యకలాపాలకు ఒక సాధనంగా ఉపయోగించుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. దలైలామా మతం ముసుగులో చైనా వ్యతిరేక వేర్పాటువాద కార్యకలాపాలను ప్రోత్సహించే వ్యక్తి అన్నారు. తనకు గ్రామీ అవార్డు రావడంపై దలైలామా స్పందించారు. ఇది తన వ్యక్తిగత విజయంగా చూడటం లేదని అన్నారు. శాంతి, కరుణ, పర్యావరణంపై శ్రద్ధ, మానవత్వం అనేవి మానవాళి శ్రేయస్సుకు అవసరమని పేర్కొన్నారు. గ్రామీ గుర్తింపు ఈ సందేశాలను మరింత విస్తృతంగా వ్యాప్తి చేయడంలో సహాయపడుతుందని విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు.

## కోర్టు తేల్చకముందే అక్రమమని ఎలా అంటారు?

## సజ్జనార్ పై హరీశ్ రావు ఫైర్

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు చేస్తున్న సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) చీఫ్ వీసీ సజ్జనార్ తీరుపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. న్యాయస్థానం తుది తీర్పు ఇవ్వకముందే ఫోన్ ట్యాపింగ్‌ను "అక్రమం" అని అధికారికంగా ఎలా ప్రకటిస్తారని ఆయన ప్రశ్నించారు. సిట్ చీఫ్ హోదాలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం చట్టబద్ధంగా నిలవదని, ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయమని అన్నారు. ఈ అంశంపై హరీశ్ రావు మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో, ఒక ఆరోపణ నేరమని తేల్చాల్సింది న్యాయస్థానం మాత్రమేనని స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం, నిందితుడు నిరపరాధి అనే భావన ప్రాథమిక సూత్రమని, దీనిని విస్మరించరాదని అన్నారు. దర్యాప్తు చేయడం మాత్రమే పోలీసుల విధి అని, విచారణ దశలోనే ఒక చర్యను చట్టవిరుద్ధమని ప్రకటించడానికి వారేమీ న్యాయమూర్తులు కాదని హరీశ్ రావు అభిప్రాయపడ్డారు. ఒక ఫోన్ సంభాషణను రహస్యంగా వినడం చట్టబద్ధమా, కాదా అనేది ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ సెక్షన్ 5(2), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని నిబంధనలకు లోబడి ఉంటుందని వివరించారు. అలాగే, పీయూసీఎల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా జరిగిందా లేదా అన్నది న్యాయ సమీక్ష ద్వారానే తేలుతుందని, పోలీసుల అధికారిక సందేశాల ద్వారా కాదని అన్నారు. "అక్రమ ఫోన్ ట్యాపింగ్" అనే పదాన్ని అధికారికంగా ఉపయోగించడం ద్వారా, సిట్ చీఫ్ దర్యాప్తు ఫలితంపై ముందుగానే ఒక నిర్ణయానికి వచ్చినట్లు స్పష్టమవుతోందని హరీశ్ రావు ఆరోపించారు. ఆయన ప్రవర్తన తను నిర్వహిస్తున్న పదవికి తగనిదని, సీనియర్ అధికారులు పాటించాల్సిన నిష్పాక్షికత, సమగ్రతకు సంబంధించిన అఖిల భారత సర్వీసుల (ప్రవర్తనా) నిబంధనలు, 1968కు ఇది పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్ష నేతకు సంబంధించిన అత్యంత రాజకీయ ప్రాధాన్యమున్న కేసులో ఇలాంటి తొందరపాటు నిర్ధారణలు చేయడం వల్ల దర్యాప్తు రాజకీయ ప్రేరేపితంగా, పక్షపాతంతో సాగుతోందనే అనుమానాలకు తావిస్తోందని అన్నారు. దర్యాప్తు నిష్పక్షపాతంగా జరగడమే కాదు, అలా జరిగినట్లు ప్రజలకు కనిపించాలని సుప్రీంకోర్టు పలుమార్లు చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయడానికి లేదా రాజకీయ కథనాలను ముందుకు తీసుకెళ్లడానికి పోలీసుల అధికారిక ప్రకటనలను వాడుకోరాదని హరీశ్ రావు హితవు పలికారు. దర్యాప్తు సంస్థలు చట్టపరిధిలో స్వతంత్రంగా పనిచేయాలని డిమాండ్ చేశారు. తీర్పులు ఇవ్వాల్సింది కోర్టులే తప్ప పోలీసుల సందేశాలు కాదని, రాజ్యాంగ పరిమితులను సంస్థలు అతిక్రమిస్తే ప్రజాస్వామ్యం మనలేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా, "కేసీఆర్ గారిని గౌరవ ప్రతిపక్ష నేతగా సిట్ చీఫ్ ఎందుకు గుర్తించడం లేదో తెలంగాణ ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారు" అని హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు. నిన్న కేసీఆర్ విచారణ అనంతరం సిట్ చీఫ్ సజ్జనార్ చేసిన ట్వీట్ కు ప్రతిస్పందనగా హరీశ్ రావు ఈ మేరకు ట్వీట్ చేశారు.

## రాజకీయాల్ని నేరమయం చేయటమే వైకాపా సంస్కృతి

మొదటి పేజి తరువాయి

రాజకీయాల్ని నేరమయం చేయడం (క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్) వైకాపా ప్రధాన సంస్కృతి అని, చట్టరహిత పరిపాలనకు వారి హయాం హాల్‌మార్క్ వంటిదని విమర్శించారు. '2024లో మేం అధికారం చేపట్టాక రాష్ట్రంలో చట్టబద్ధ పాలన పునరుద్ధరించాం. ప్రజలకు సేవ చేయడం, వారికి సాధికారత కల్పించడం మా సంస్కృతి. వైకాపా నిజస్వరూపం రోజురోజుకు బయట పడుతుండటంతో ఆ పార్టీ నాయకులు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ నిరాశ, నిస్పృహలకు లోనై అసభ్య దూషణలకు తెగబడుతున్నారు. ఏదీ ఏమైనా శాంతిభద్రతలను కాపాడతాం. చట్టమే మాకు సుప్రీం. చట్టబద్ధ పాలనను (రూల్ ఆఫ్ లా) ఉల్లంఘించడానికి ఎవర్నీ అనుమతించం' అని హెచ్చరించారు. తాజా పరిణామాల నేపథ్యంలో ఎక్స్‌లో ఆదివారం రాత్రి ఆయన ఈ ట్వీట్ చేశారు.

## ఏపీ అభివృద్ధికి ఈ బడ్జెట్ ఊతం ఇస్తుంది

మొదటి పేజి తరువాయి

ప్రధాని మోదీ సంకల్పం ఈ బడ్జెట్‌లో కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇది ఊతం ఇచ్చేలా ఉంది' అని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అభిప్రాయపడ్డారు. ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 'సంస్కరణలు, సంక్షోభ నివారణ, మౌలిక ప్రగతి, దేశ భద్రత, రైతు సంక్షేమం, వికసిత గ్రామీణ భారతం, ఆర్థిక స్వావలంబన తదితర అంశాలకు ఈ బడ్జెట్ పెద్దపీట వేసింది' అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 'పర్యాటక రంగంలో ఇస్తున్న ప్రోత్సాహకాలు అరకు వంటి పర్యాటక ప్రాంతాలకు ఊతం ఇస్తాయి. ఏడు హైస్పీడ్ కారిడార్లలో మూడు ఆంధ్రప్రదేశ్ మీదుగానే వెళతాయి. కేంద్రం ఎంపిక చేసిన రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్లలో ఆంధ్రప్రదేశ్ కూడా ఉండటం వల్ల విలువైన ఖనిజాల వెలికితీత, తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తుంది. ఉప్పాడ 100 రోజుల ప్రణాళికకు ఈ బడ్జెట్ ఊతం ఇస్తుంది. కొబ్బరి, జీడిపప్పు, కోకో రైతుల కోసం ప్రవేశపెట్టిన పథకాలు కోనసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల రైతులకు ఊరటనిస్తాయి' అని ఆయన అభిప్రాయపడ్డారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

జనరల్ న్యూస్

మంగళవారం -03-ఫిబ్రవరి-2026

# కాల్వపల్లి లో ఉచిత పశు వైద్య శిబిరం

97 పశువులకు చూడి పరీక్షలు.





మిర్యాలగూడ ఫిబ్రవరి 2 (లోకల్ గైడ్ తెలంగాణ) పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యం లో సోమవారం మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జక్కల రమణమ్మ ఎల్లయ్య ప్రారంభించగా ఉప సర్పంచ్ గోవింద చిట్టెమ్మ శ్రీను, మిర్యాలగూడ ఏడి డాక్టర్ శంకర్రావు, తుంగపాడు పశు వైద్యాధికారి డాక్టర్ జ్ఞానేశ్వర ప్రసాద్, దామరచర్ల పశు వైద్యాధికారి డా. సందీప్ కుమార్,పాల్గొని 97 పశువులకు చూడి పరీక్షలు నిర్వహించి పలు రకాల గర్భకోశ వ్యాధులను గుర్తించి వైద్యం చేసి ఉచితం గా మందులు సరఫరా చేయడం జరిగింది. 45 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది.ఈ సందర్భం గా ఏడి మాట్లాడుతూ పశువుల యాజమాన్యం లో మెళకువలు తెలియజేసి రైతులలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది శ్రీకాంత్, నాగేందర్, సూపర్వైజర్ శివారెడ్డి, సహాయకులు నరసయ్య, గోపాలమిత్రలు సతీష్, ప్రవీణ్, ప్రభాకర్, సందీప్, వార్డు మెంబర్లు అధిక సంఖ్య లో రైతులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి అంటూ వ్యాధి కాదు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కుష్టువ్యాధి పక్షోత్సవాల సందర్భంగాఅసోసియేషన్ పీపుల్ ఎఫెక్టెడ్ బై లెప్రసీఇండియా కోఆర్డినేటర్ , సొసైటీ ఆఫ్ లెప్రసీ ఎఫెక్టెడ్ బయ్ లెప్రసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మనియాద రమేష్ సమక్షం లో లెక్సస్ కాలనీ శాంతినగర్ నల్లగొండలో కుష్టువ్యాధి నిర్మూలన పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు .కుష్టు వ్యాధి , అంటు వ్యాధి కాదని సమాజం లో వివక్షత చూపరాదని, తొలిదశలో గుర్తిస్తే అంగవైకల్యం రాదని, ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు సి హెచ్ నాగేష్ స్వరూప పద్మ రాజారెడ్డి వెంకటేటేశు లు తదితరులు పాల్గొని జయప్రదంచేసారు.

# పదవ తరగతి విద్యార్థులకు విశ్లేషణాత్మక ఆలోచనలను పెంపొందించడమే మా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ లక్ష్యం.

గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 (లోకల్ గైడ్)గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన ప్రతిష్ఠాన్ , తెలంగాణ రాష్ట్ర సోషల్ స్టడీస్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాల నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం ,వారి మేధస్సు విశ్లేషణాత్మక ఆలోచనలను పెంపొందించడమే లక్ష్యంగా సాంఘిక శాస్త్రం ప్రతిభాపాటవ పరీక్షను నిర్వహిస్తున్నట్లు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సోషల్ స్టడీస్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బి .రఘురాం పాణి రెడ్డి లు వెల్లడించారు.నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు . ఈ పరీక్ష ద్వారా విద్యార్థుల్లో చరిత్ర భౌగోళిక శాస్త్రం, ఆర్థిక, రాజకీయ శాస్త్రం అంశాలపై అవగాహన పెంచడంతోపాటు, పదవ తరగతి బోర్డు పరీక్షలకు ధైర్యంగా సిద్ధమయ్యేలా చేయడమే ప్రధాన ఉద్దేశం అని అన్నారు .ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారికి ప్రోత్సాహం అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్షణం అని అన్నారు .రాష్ట్రంలోని 33 జిల్లాల ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొనవచ్చని ఇది పూర్తిగా ఉచితంగా నిర్వహించబడుతుందని వెల్లడించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు ,మెరిట్ సర్టిఫికెట్లు ,జ్ఞాపికలు అందించి ప్రోత్సహించనున్నట్లు తెలిపారు . ప్రతిభాపాటవ పరీక్ష విద్యార్థుల్లో పోటీ భావనను పెంపొందిస్తుంది కాకుండా, ప్రభుత్వ విద్యా వ్యవస్థ పై నమ్మకాన్ని బలపరుస్తుందని నిర్వాహకులు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ విద్యార్థులను ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ ప్రయత్నం నిజంగా గాంధీజీ చెప్పిన విద్యా ద్వారా సమాజ నిర్మాణం అనే ఆలోచనకు అద్దం పడుతుందని స్పష్టంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి కే సుభాష్ చంద్ర ,తెలంగాణ రాష్ట్ర సోషల్ ఫోరం ప్రధాన కార్యదర్శి బి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# నల్లగొండ 11 డివిజన్

## కతాల గూడెంలో గడపగడపకు బిజెపి ప్రచారం.

11వ డివిజన్ బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి ఏరుకొండ కావ్యశ్రీ హరి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్). గడపగడపకు బిజెపి ప్రచారం నిర్వహించి, తనను ఆశీర్వదించి, కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని 11వ డివిజన్ కార్పొరేట్ అభ్యర్థి ఏరుకొండ కావ్య శ్రీ హరి కోరారు . నల్లగొండ కార్పొరేషన్ 11వ డివిజన్ కతాల గూడెం లో గడపగడపకు బిజెపి ప్రచారం నిర్వహించారు. ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో మన డివిజన్ కి కేంద్ర ప్రభుత్వ నిధులు అధికంగా మంజూరు చేయించుకుని మన డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ..ఈ కార్యక్రమంలో సోమగోని దినేష్ గౌడ్, అనిమల్ యాదగిరి, కంకణాల ఆదిరెడ్డి, కంకణాల సతీష్ రెడ్డి, ముష్టిపల్లి బాలకృష్ణ, వరికుప్పల సాయి బెజవాడ శివ, అయితే రాజు నాగేశ్వరి, మహేష్ వెంకన్న, మంజుల, భార్గవి స్వప్న, పరమేశ్వరి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సవాళ్లు అనేకం.. కేంద్ర బడ్జెటే కీలకం



ఖమ్మం: లోకల్ గైడ్ నేడు..కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న 2026-27 బడ్జెట్ సందర్భంగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ప్రధాన ప్రతిపాదనలు ఇలా..ఖమ్మం: వికసిత భారత్ కు వెన్నుదన్నుగా నిలుస్తామని, రాష్ట్ర ప్రగతి లక్ష్యసాధనకు తమకు నిధుల కేటాయింపు ద్వారా అధిక ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిన నేపథ్యంలో.. నేడు ( ఫిబ్రవరి 1 ) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్ - 2026-27పై ఎన్నో ఆశలు పెట్టుకున్నట్లు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. కేంద్ర బడ్జెట్ సందర్భంగా.. తన పార్లమెంట్ నియోజకవర్గమైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని ప్రధాన అంశాల గురించి ఇలా ప్రస్తావించారు.భద్రాద్రి కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ పై చలించాలి..రాష్ట్ర ప్రభుత్వం మామునూరు(వరంగల్), అదిలాబాద్, పాల్వంచ(భద్రాద్రి కొత్తగూడెం), పెద్దపల్లి ప్రాంతాల్లో నాలుగు విమానాశ్రయాలను ప్రతిపాదించగా.. మామునూరు ప్రాజెక్టు పురోగతిలో ఉందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని అన్నారు. ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ద్వారా పున:పరిశీలించాలని ఈ సందర్భంగా కోరారు. పాండురంగాపురం- భద్రాచలం రోడ్ రైల్వే మార్గాన్ని చేపట్టాలి..దశాబ్దాలుగా ఉన్న డిమాండ్ మేరకు పాండురంగాపురం - భద్రాచలం రోడ్ రైల్వే మార్గాన్ని చేపట్టాలని చెప్పారు. ఉక్కు కర్మాగారం ఊసును పట్టించుకోండి..ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం -2014 ప్రకారం తెలంగాణలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు సాధ్యాసాధ్యాల నివేదిక కోసం ప్రత్యేక ఏజెన్సీకి బాధ్యతలు అప్పగించాలని ఎంపీ రఘురాం రెడ్డి తెలిపారు. ఈ దిశగా ముందుకు అడుగులు పడాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణికే బొగ్గు బ్లాక్ లు కేటాయించాలి..దక్షిణాది రాష్ట్రాల అవసరాల కోసం బొగ్గు ఉత్పత్తి కొనసాగింపునకు..సింగరేణి పరిధిలోని అన్ని బొగ్గు బ్లాక్ లను దానికే కేటాయించాలని ఎంపీ చెప్పారు.తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి ఏయే అంశాలపై ఎంపీ మాట్లాడారంటే..?15వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమలు చేయాలి.. జీఎస్టీ లో వాటా తగ్గింపు ద్వారా తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, రాష్ట్రానికి ప్రత్యేక గ్రాంటు కింద రూ. 2,362 కోట్లు, సెక్టార్ గ్రాంట్ కింద మరో రూ.3,024కోట్లు, మొత్తం రూ. 5,386 కోట్లను ఇవ్వాలని 15వ ఆర్థిక సంఘం చేసిన సిఫార్సులకు సంబంధించి ఈసారైనా కేటాయింపులు జరగాలని ఎంపీ రఘురాం రెడ్డి కోరారు. సెస్, సర్ చార్జీల బిల్లులు ఏవీ? కేంద్రం రాజ్యాంగపరంగా వసూలు చేయాల్సిన పన్నులను కాదని సెస్ లు, సర్ చార్జీలు వసూలు చేస్తుండడంతో రాష్ట్రానికి అందాల్సిన పన్నుల వాటాలో నష్టం జరుగుతున్నట్లు ఎంపీ తెలిపారు. ఈ సొమ్మును మౌలిక సదుపాయాల నిధిలో జమచేసి.. రాష్ట్రానికి కేటాయించాలని కోరారు.

# ఘనంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జనవరి 2. (లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా.సుఖేందర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నల్లగొండ లోని తన క్యాంప్ కార్యలయంలో జిల్లాపరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ పాశం.రాంరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సుఖేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బగొని.రమేష్, నల్లగొండ మార్కెట్ కమిటి చైర్మన్ జుకూరి.రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం .సంపత్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ చిట్ల వెంకటేశశీ, కాంగ్రెస్ జిల్లా నాయకులు చింతకుంట్ల.రవిందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దుబ్బా అశోక్ , సూరిగి మారయ్య, మందడి మధుసూదన్ రెడ్డి, యామ కవిత దయాకర్,కంచరకుంట్ల గోపాల్ రెడ్డి గుండే రవి, మునాసు వెంకన్న,, అమంచి రాజ లింగం,మాజీ సర్పంచ్ లు నాగులవంచ వెంకటేశ్వర్ రావ్,జాకటి.మోషా , రొట్టేల.రమేష్ , మోయిజ్ , గుండా.సత్యనారాయణ, నాగార్జున కాలనీ అధ్యక్షులు నాంపల్లి మనోహర్, ఆర్యవైశ్య సెక్రటరీ లక్ష్మి శెట్టి శ్రీనివాస్, ఇంద్ర సేన రెడ్డి, రిటైర్డ్ వార్డెన్, కాంగ్రెస్ నాయకులు నలపరాజు.శ్రీను ,మురళి.రాగి, బాబర్ , వనపర్తి.శ్రీరాములు తదితరులు పాల్గోన్నారు.

# నిరాశ నిస్పృహలకు గురిచేసే బడ్జెట్ ఖమ్మం



: లోకల్ గైడ్ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో సామాన్యులను పూర్తిగా విస్మరించి సంపన్న వర్గాలకుఊతమిచ్చేవిధంగా కేటాయింపులు . ఈ దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు ఈ బడ్జెట్లో ఎక్కడ పరిష్కారం చూపే ప్రయత్నం చేయలేదు. మోడీ ప్రభుత్వం కార్పోరేట్, సంపన్న వర్గాలకు అనుకూలమని ఈ బడ్జెట్ తో మరోసారి తేటతెల్లమైంది . -భారతదేశంలో అత్యంత ప్రమాదకర స్థాయికి నిరుద్యోగ సమస్య. ఉద్యోగ, ఉపాధి కల్పన రంగాలను ఎక్కడ ఈ బడ్జెట్లో ప్రస్తావించ లేదు. వాస్తవానికి బిన్నం గా బడ్జెట్లో అంకెల గారడీ తప్ప మరొకటి లేదు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ఊసేలేదు.తెలంగాణ పట్ల కేంద్ర మంత్రి మరోసారి వివక్ష. ఆంధ్రప్రదేశ్ తో పోల్చినప్పుడు కనీస కేటాయింపులు కూడా జరపలేదు అంతిమంగా కార్పోరేట్, సంపన్న వర్గాలకు అనుకూల బడ్జెట్ తప్ప ఈ బడ్జెట్తో సామాన్యులకు ఒరిగేది ఏమి లేదుశ్రీ నూతిసత్యనారాయణ గౌడ్అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ, ఖమ్మం

# ఎన్నికలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

నల్లగొండ వన్ టౌన్ సి.ఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి.

నల్గొండ వన్ టౌన్ పరిధిలోని 10 వార్డు కనక దుర్గ కాలనీ , సూర్య వంశీ కాలనీలో ఎన్నికల అవగాహన సదస్సు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 2. (లోకల్ గైడ్)నల్గొండ జిల్లా ఎస్.పి శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం,డి.ఎస్.పి కె. శివరాం రెడ్డి సూచనల మేరకు నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కనక దుర్గ, సూర్య వంశీ కాలనీలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కాలనీ వాసులను ఉద్దేశించి మాట్లాడుతూ పలు కీలక సూచనలు చేశారు .ఎన్నికల కోడ్: నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉందని, ప్రతి ఒక్కరూ దీనిని కచ్చితంగా పాటించాలని సూచించారు.శాంతి భద్రతలు: ఎన్నికలు ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు, పెట్రోలింగ్ ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.ఎన్నికల సమయంలో ఎవరైనా అల్లర్లు సృష్టించినా, హింసకు పాల్పడినా, లేదా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఓటర్లందరూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్.ఐ బి. లచ్చి రెడ్డి, ఏ.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ లింగా రెడ్డి, శేఖర్, ఇంద్ర రెడ్డి , కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా జైలును సందర్శించిన మాజీ మంత్రి పువ్వాడ..



ఖమ్మం: లోకల్ గైడ్నగర అధ్యక్షుడు పగడాల నాగరాజును పరామర్శించిన పువ్వాడ..మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు జిల్లా జైలును సందర్శించారు.నిన్న జరిగిన కేసీఆర్ గారిని సిట్ విచారణకు పిలిచిన సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో అరెస్ట్ అయిన నగర అధ్యక్షుడు పగడాల నాగరాజును కలిసి దైర్యం చెప్పారు.తొందరలో బెయిల్ తీసుకొని విడుదల చేయిస్తానని తెలిపారు.కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,మాజీ సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రా రెడ్డి,కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ,యూత్ అధ్యక్షుడు దేవభక్తిని కిషోర్, నర్సింహారావు,మేదరమెట్ల రాము,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 27వ వార్డ్ లో టిఆర్ఎస్ ప్రచారం



గద్వాల, లోకల్ గైడ్:గద్వాల మున్సిపల్ పరిధిలోని 27వ వార్డు అభ్యర్థి వై. విజయలక్ష్మి వై. చంద్రశేఖర్ బీ ఆర్ ఎస్ పార్టీ నుండి పోటీ చేశారు. సోమవారం ఉదయం వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తూ తమకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిం చారు. వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, కొళాయిలు లేక ఇబ్బదులు ఎదుర్కొంటున్నాని వార్డు ప్రజలు తెలిపారు. తాను గెలుపొందిన వెంటనే మాజీ సీఎం కెసిఆర్, కేటీ ఆర్, హరీష్ రావు, ఎన్నికల ఇంచార్జి ఆంజనేయ గౌడ్, బాసు హనుమంత్ నాయుడు, గద్వాల మున్సిపల్ మాజీ చైర్మన్ బిఎస్. కేశవ్ సహారంతో పరిష్కరిస్తానని 12వ వార్డు బీ ఆర్ ఎస్ అభ్యర్థి వై విజయలక్ష్మి తెలిపారు. ఆమె వెంట టిఆర్ఎస్ నాయకులు 27వ వార్డు ఇంచార్జి వి. కృష్ణ, ఎర్రన్న నాయుడు, స్వామి నాయుడు, రాజా బాషా, వై. శివకుమార్, అల్తాఫ్, వై. నర్సింహ, వి. రామకృష్ణ, నాగరాజు, బి. శివ, సురేష్, వేణు, నర్సింహులు, పర్శ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూ భారతికి సంబంధించిన ఫైళ్ళు, రిజిస్టర్లు, ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని రికార్డులు సక్రమంగా ఉండాలని సూచించారు. కార్యాలయానికి వచ్చిన ప్రజల అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆ సమస్యలను నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి సేవలు ప్రజలకు మరింత సులభంగా, ఉపయోగకరంగా ఉండేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అలివేలు, ఏవో వెంకట్ రావు, ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జోరుగా ప్రచారం.



మిర్యాలగూడ ఫిబ్రవరి 2 (లోకల్ గైడ్ తెలంగాణ )మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 4 వార్డు లో భారీ ర్యాలీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రచారం పరుగులు పెట్టింది . ర్యాలీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనసముద్రంతో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఆడపడుచులు, పెద్ద ఎత్తున కాలనీ మొత్తం జనంపోటెత్తారు. జనవాహినితో భారీ సంఖ్యలో చేరిన కార్యకర్తలతో మహిళలు, వృద్ధులు, యువకులు, కులమత బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలు కదం తొక్కి కదిలారు. 4 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని గడపగడపకు ప్రచారం చేయడం జరిగింది.

# చిట్యాల మున్సిపాలిటీలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి, మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి జనవరి 2 (లోకల్ గైడ్).శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 08, 10 వార్డుల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రచారం నిర్వహించి, చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుంది అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిట్యాల పట్టణ అభివృద్ధికి రూ.15 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు. చిట్యాల పట్టణంలో ప్లే ఓవర్ (ఫ్లై ఓవర్) నిర్మాణం చేపడుతున్నాం అన్నారు . గత ఐదు సంవత్సరాలుగా చిట్యాల పట్టణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు.రానున్న రోజుల్లో ప్రతి వార్డులో సిసి రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థలు నిర్మించి చిట్యాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది తెలిపారు.



# చెరువు నీరు వృధా...బోర్లలో నీటి వ్యధ చెరువు నీటి విడుదలను ఆపండి

బిజెపి డిమాండ్



నారాయణపేట ఫిబ్రవరి 2: (లోకల్ గైడ్ తెలంగాణ) మరికల్ మండల చెరువు నుంచి నీటి నీ వృథా గా విడుదల చేయడాన్ని వెంటనే ఆపాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం చెరువును సందర్శించిన బీజేపీ మరికల్ మండల అధ్యక్షులు వేణు గోపాల్, మండల నాయకులు రాజేష్ యాదవ్ మాట్లాడుతూ మరికల్ గ్రామం పెద్ద చెరువు నుండి నీరు మొత్తం బయటికి పంపడం వల్ల గ్రామంలోని బోరు మోటార్లు ఎండిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామంలోని పెద్ద చెరువు (మినీ ట్యాంక్ బండ్) ద్వారా గత నెల రోజుల నుండి నీరు మొత్తం బయటికి పంపిస్తున్నారన్నారు, ఈ అక్రమ చర్య వల్ల చెరువులో నీటి స్థాయి తీవ్రంగా తగ్గిపోతోందనీ,దీని వల్ల గ్రామంలోని చాలా బోర్వెల్ మోటార్లలో నీటి ప్రవాహం గణనీయంగా పడిపోయిందన్నారు. ఇప్పటికే కొన్ని బోర్లు ఎండిపోయే స్థితికి చేరుకుం టున్నాయనీ తెలిపారు, మిగిలినవి కూడా త్వరలోనే పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉందనీ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ చెరువు గ్రామ గ్రౌండ్ వాటర్ రీఛార్జ్కు ప్రధాన మూలం, దీని నీటిని అకస్మాత్తుగా, మొత్తంగా బయటికి పంపడం వల్ల గ్రామంలోని తాగునీరు ఇబ్బంది ఏర్పడే ప్రమాదం ఉందన్నారు.ఇది తెలంగాణ ప్రభుత్వం గ్రౌండ్ వాటర్ పరిరక్షణ, సస్టైనబుల్ వాటర్ మేనేజ్మెంట్ విధానాలకు విరుద్ధమని ఇదంతా అధికార పార్టీ నాయకుల అండదండల తోనే జరిగిందని ఆరోపించారు.రెండు సంవత్సరాలు ధన్వాడ పెద్ద చెరువు ఒండ్రు మట్టి మాఫియా చేశారు, ఇప్పుడు మరికల్ పెద్ద చెరువులో ఒండ్రు మట్టి కాలి చేయడానికి మట్టి మాఫియా కుట్ర చేస్తున్నదని అన్నారు.చెరువు నుండి నీరు బయటికి పంపడాన్ని వెంటనే నిలిపివేసి నియంత్రించాలని, కోయిల సాగర్ సాగర్ ద్వారా, మళ్లీ పెద్ద చెరువుని నీటి తో నింపాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై తక్షణ దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని, మరికల్ తహసీల్దార్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారి, గ్రామ సర్పంచ్ ను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, సూరిటి వెంకటేష్, చెన్నయ్య, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆదరించండి అండగా ఉంటా బిజెపి అభ్యర్థి విజయలక్ష్మి వెంకటయ్య



నారాయణపేట ఫిబ్రవరి 2 (లోకల్ గైడ్ తెలంగాణ) ఆదరించి గెలిపిస్తే అండగా ఉంటానని నారాయణపేట మున్సిపల్ 8 వార్డు బిజెపి అభ్యర్థి విజయలక్ష్మి వెంకటయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సోమవారం వార్డులో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీ రిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని కోరారు.కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చి రెండు న్నరేళ్లు కావచ్చిన మున్సి పాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయించ లేదని విమర్శించారు.కానీ ఎన్నికలు రావడంతో మంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధులతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నా రని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపిం చాలని డిమాండ్ చేశారు.తను గెలిచిన ఓడినా ప్రజల మద్యే ఉన్నానని ఏ సమస్య వచ్చిన ముందుండి పోరాడి సాధించానని తెలిపారు. ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధిస్తానని అన్నారు

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా చేవెళ్లలో ప్రచారం

-మాజీ కౌన్సిలర్ ఈగ సుధాకర్ ఆధ్వర్యంలో ప్రచారం



రంగారెడ్డి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చేవెళ్ల పురపాలక సంఘంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధగాని హరిశంకర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్ ఆదేశాలతో మాజీ కౌన్సిలర్ ఈగ సుధాకర్ ఆధ్వర్యంలో అభ్యర్థులు జనార్ధన్, రాజు కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రాంతంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం సందర్భంగా నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తూ, టీఆర్పీ పార్టీ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని, స్థానిక అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతుందని ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికలలో టీఆర్పీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసు కుంటూ, అభివృద్ధి కార్యక్రమా లపై స్పష్టమైన హామీలు ఇచ్చారు. చేవాళ్ళ ప్రాంతంలో పార్టీ బలాన్ని మరింత పెంచే దిశగా ఈ ప్రచారం కీలకంగా మారిందని నాయకులు అభిప్రాయపడ్డారు. స్థానిక నాయకత్వం సమన్వయంతో ప్రజల మధ్యకు వెళ్లడం వల్ల టీఆర్పీకి అనుకూల వాతావరణం ఏర్పడుతోందని తెలిపారు. మహిళలు, యువత, సామాన్య వర్గాల నుంచి మంచి స్పందన లభిస్తోందని, ఇది రానున్న ఎన్నికలలో టీఆర్పీ అభ్యర్థులకు బలంగా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమష్టిగా నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం పార్టీ ఐక్యతను చాటుతూ, సానుకూల ఫలితాలపై విశ్వాసాన్ని పెంచుతోందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఈగ సుధాకర్ తో పాటు కౌన్సిలర్ అభ్యర్థులు జనార్ధన్, రాజు, టిఆర్పి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శంకరోల్ల సురేష్, మహిళా అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మి, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్లా వాసుకి, కార్యవర్గ సభ్యురాలు వనం పద్మ, నర్సింగ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 13వ డివిజన్ ను మోడల్ డివిజన్ గా అభివృద్ధి చేస్తాం. విద్యుత్ నగర్ లో ఉన్న అండర్ డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తా.

13 డివిజన్లో కొనసాగుతున్న గుమ్ముల జానకి మోహన్ రెడ్డి ప్రచారం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . పిబ్రవరి 2. (లోకల్ గైడ్)నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ విద్యుత్ నగర్ ,ఎన్టీఆర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి గుమ్ముల జానకి మోహన్ రెడ్డి ప్రచారం విస్తృతంగా కొనసాగుతుంది.గడప గడపకి ప్రచారంలో భాగంగా సోమవారం కాలనీలలో ప్రతి ఒక్కరిని కలిసి ఓట్లు అభ్యర్థించారు .కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకి వివరిస్తూ కాలనీ మొత్తం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చేలా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆశీస్సులతో 13వ డివిజన్ని మోడల్ డివిజన్ గా అభివృద్ధి చేస్తానని తెలిపారు.విద్యుత్ నగర్ లో ఉన్న అండర్ డ్రైనేజీ సమస్యనుపరిష్కరిస్తానని తెలిపారు.ఈ ప్రచారం కార్యక్రమంలో 13 వ డివిజన్ విధ్యుత్ నగర్ ఎన్టీఆర్ నగర్ కాలనీ నాయకులు కంచరకుంట్ల వెంకటరెడ్డి, మర్రిగూడ గ్రామ శాఖ అధ్యక్షుడు గురజ వెంకన్న గౌడ్, జిల్లా అంజిరెడ్డి, శివారెడ్డి, మొయినుద్దీన,కార్తీక్, కత్తుల రాంబాబు, కత్తుల యాదయ్య,ఆలంపల్లి గోవర్ధనగిరి, గోగిరెడ్డి యాదగిరి రెడ్డి, గుత్తా శ్రీనివాస్ రెడ్డి, నిమ్మన గోటి రమేష్, చెరుపల్లి మురళి, హరిధర్ ,రమేష్ గౌడ్, పాలాడి సంపత్, బి రెడ్డి నర్సిరెడ్డి, వేణు, కత్తుల సతీష్, సందీప్, ఊట్కూరు కృష్ణారెడ్డి, దేవి రెడ్డి, నాగిరెడ్డి, కొప్పుల ఎంక రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బుర్రికి పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . ఫిబ్రవరి 2. (లోకల్ గైడ్)నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను సోమవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం (శ్రీనగర్ కాలనీ)లో ఘనంగా నిర్వహించారు.నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ కేక్ కట్ చేసి బుర్రి శ్రీనివాస్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, ఆర్టిఏ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డి,పలువురు సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పలువురు రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మిత్రపక్షాల అభ్యర్థులను గెలిపించాలి.

జూలకంటి రంగారెడ్డి.



మిర్యాలగూడ ఫిబ్రవరి 2 (లోకల్ గైడ్ తెలంగాణ )ఫిబ్రవరి 11వ తేదీన మిర్యాలగూడ పట్టణ మున్సిపాలిటీకి జరగనున్న కౌన్సిలర్ ఎన్నికల్లో సిపిఎం టిఆర్ఎస్ మి త్ర పక్షాలకు చెందిన అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన మిత్రపక్షాల కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను మర్చిపోయిందని ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని వారు అన్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్న ఉద్దేశంతోటే టిఆర్ఎస్ పార్టీతో సిపిఎం పొత్తు కుదుర్చుకుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ముఠా తగాదాలకు అధికమయ్యాయని వాటి పరిష్కారం కొరకే పాలక యంత్రాంగం పూర్తిగా నివగ్రమైందన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ఎక్కువ సమయాన్ని ఒకరిపై ఒకరు ఆరోపణ చేసుకోవడానికి సమయాన్ని కేటాయిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎన్నికల్లో వారి అసమర్థతను ప్రజలకు తెలియజేసే విధంగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. మిర్యాలగూడ పట్టణంలో సిపిఎం పార్టీ తరఫున ఆరువాడలో అభ్యర్థులను నిర్ణయించామని మిగిలిన 47 వార్డులో ఇతర పక్షమైన టిఆర్ఎస్ను గెలిపించాలన్నారు. పట్నంలోని పట్టణంలోని మూడవ వార్డు నుండి పద్మను 9వ వార్డు నుండి మల్సూర్ను 17వ వార్డు నుండి మల్లు మధులతను 15వ వార్డు నుండి కుమారుని 29 నుండి మల్లేష్ ను 41వ వార్డు నుండి అస్సరపుల కు సిపిఎం పార్టీ బీఫామ్ ఇచ్చిందని వీరంతా పోటీలో ఉంటారని ఆయన తెలిపారు. ప్రత్యర్థులు వేసే ఎత్తులకు పైఎత్తులు వేస్తూ ప్రజలకు వారి విధానాలను వివరించాలని కోరారు. సమావేశంలో సమావేశంలో సిపిఎం నాయకులు మల్లేష్, వెంకటేశ్వర్లు,గౌతమ్ రెడ్డి, మంగారెడ్డి,పాండు,రవి నాయక్,పరశురాములు, జగదీష్ చంద్ర లు పాల్గొన్నారు.

## నిజాయితీపరులు గెలిపించండి మాజీ ఎమ్మెల్యే జూలకంటి



మిర్యాలగూడ ఫిబ్రవరి 2 (లోకల్ గైడ్ తెలంగాణ) ఫిబ్రవరి 11వ తేదీన జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో నిజాయితీపరులైన సిపిఎంఅభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగారెడ్డిఅన్నారు. సోమవారం స్థానిక 29వ వార్డులో సిపిఎం అభ్యర్థి డబ్బు కారు మల్లేష్ ను గెలిపించాలని జరిగిన బహిరంగ సభలో ఆయన కోరారు. సిపిఎం పార్టీ నిజాయితీపరులను ఎప్పుడైనా అలాంటి వ్యక్తులు మున్సిపల్ కౌన్సిల్లో ఉంటే ప్రజా సమస్యలను పరిష్కరించడం వీలుంటుందని అన్నారు. రాష్ట్రంలో అధికారులను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా విస్మరించిందని పైగా ప్రజలపై భారాలను మోపేందుకు సమాయత్తము అవుతుంది అన్న రు. సోమ భావన సంఘ సభ్యులను కోటీశ్వరులు చేస్తామని వాగ్దానం చేసి వారిని కూటికి లేకుండా చేశానన్నారు. ప్రతి మహిళకు 2500రూపాయల పెన్షన్ ఇస్తామన్న మాట నీటి పాల్ అయిందన్నారు. టిఆర్ఎస్ నాయకులు సిద్ధూ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలం విఫలమైందని విమర్శించారు. మిర్యాలగూడ పట్టణంలో ఎన్నికైన కాంగ్రెస్ నాయకులు ఇప్పటివరకు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని విమర్శించారు. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి తప్ప ఇంతవరకు ఏది లేదని తెలిపారు. విజయోత్సవాన్ని తలపించిన మల్లేష్ ప్రదర్శన సోమవారం నాడు స్థానిక 29వ వార్డు నుండి కౌన్సిలర్గా పోటీ చేస్తున్న సిపిఎం నాయకులు డబ్బింగ్ కారు మల్లేష్ ను గెలిపించాలని జరిగిన ప్రదర్శన విజయోత్సవాన్ని తలపించింది. వార్డులోని ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలు మంగళ హారతి ఆయనకు స్వాగతం పలికారు. మహిళలు ఎక్కువ మంది పాల్గొనడం జరిగింది. మైనార్టీలు అధికంగా పాల్గొనడం, బుర్ఖాలు ధరించిన మహిళలు అధికంగా పాల్గొన్నారు. వార్డులో ప్రతి ఒక్కరు మల్లేష్ కు ఆయన వెంట ఉన్న మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి కి టిఆర్ఎస్ నాయకులు సిద్ధూకు ఘనంగా నివాళులర్పించి స్వాగతం పలికారు. ప్రదర్శనలో సిపిఎం నాయకులు వెంకటేశ్వర్లు లింగయ్య బీబమ్మ బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు

## .రఘునాథపాలెం మండలం.పాస్టర్స్ గ్రేస్ ఫెలోషిఫ్ మండలం అధ్యక్షులు టి. జోసఫ్ నాయక్ నూతన కమిటీ...ఏర్పాటు కార్యక్రమం..

ఫౌండర్ పాస్టర్.. నల్లగట్ల లాజరస్ అధ్యక్షతన



ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం (లోకల్ గైడ్) నూతన కమిటీ రఘునాథపాలెం మండలం లో గ్రేస్ పెలోషిఫ్ పువ్వాడ గ్రామ పంచాయతీ నందు ఏకగ్రీవంగా ఫౌండర్ పాస్టర్ లాజరస్ నల్లగట్లు అధ్యక్షతన నిర్వహించడం..జరిగింది..ఈ కార్యక్రమం లో ప్రెసిడెంట్ గా టి.జోసఫ్ గారు కార్యదర్శి గా ఎస్. త్యాగరాజు.. కోశాధికారి ఎస్. సుధీర్ పాల్ ని నియమించటం జరిగింది..ఈ కార్యక్రమం లో పాస్టర్. టి. సత్యపాల్.టి.ఆనంద్ పాల్.ఎ.ఏసుపాదం.. సమూయేలు.అబ్రహం.రౌండ్ టేబుల్ సమావేశం నందు..పాల్గొన్నారు...

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల




సత్తుపల్లి:లోకల్ గైడ్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల విశ్రాంతి భవనంలో రిటైర్డ్ ఉద్యోగులను కలిసి సమావేశం అయినా., శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు కేశవ రెడ్డి గారు, ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రావు గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ అద్దంకి వెంకటరత్నం గారు మరియు ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు ఆధ్వర్యంలో వారి సమస్యలను.. రాగమయి దయానంద్ గారికి వివరించారు.. ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు అడిగిన ఎంప్లాయ్ హెల్త్ స్కీం గురించి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి వివరిస్తామని హామీ ఇచ్చారు.... ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న సహకారం రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు వివరించిన రాగమయి దయానంద్ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులందరూ వారందరి సహకారం కృషితో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యేగా మా గెలుపులో ఎంతో కృషి చేశారు, వారి ఆశీస్సులు ప్రేమానురాగాలు అందించారు.. రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులందరూ సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు ప్రతి ఒక్కరూ అభివృద్ధి కోసం సహకరించాలని పేరుపేరునా కోరారు... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను నా వంతుగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని.. రాగమయి దయానంద్ గారు హామీ ఇచ్చారు... సత్తుపల్లి పట్టణంలో నిత్యం ప్రజలతో అందుబాటులో ఉంటున్నామని, ఏ సమస్య ఉన్న తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు ఎటువంటి అత్యవసరమైన వైద్య చికిత్స అవసరమైతే వెంటనే ఆశా హాస్పిటల్ కి తెలియజేయగా మా హాస్పిటల్ సిబ్బంది స్వయంగా మీ ఇంటికి వైద్య సహాయం ఉచితంగా అందిస్తామని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి హామీ ఇచ్చారు.. ..

## ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ద్వారా నల్లగొండ జిల్లాలో రికార్డ్ స్థాయిలో బాల కార్మికులకు విముక్తి.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . ఫిబ్రవరి 2 .(లోకల్ గైడ్ . ఒక్క జనవరి నెలలో 92 కేసులలో 118 మంది బాల కార్మికుల రెస్క్యూ..కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు పలకా బలపం పట్టి బడిబాట పట్టాల్సిన బాలలను వెట్టిచాకిరీతోనే బంధీ అయిపోతున్న పసిబాల్యాన్ని తమ చేతులతో ఒడిసి పట్టుకుని నల్లగొండ జిల్లా పోలీస్ వారిని విముక్తుల్ని చేసింది ఒక్కరు కాదు.. ఇద్దరు కాదు.. ఏంకంగా 118 మంది పసిపిల్లల భవితవ్యం అంధకారంలో మునిగిపోకుండా కాపాడింది.కేంద్ర హోంశాఖ ఆదేశాల ప్రకారం రాష్ట్ర పోలీస్ శాఖ నేతృత్వంలో ప్రతీ ఆరు నెలలకొసారి ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ పేరుతో బాలకార్మికులు, వీధిబాలలను, ఇటుకబట్టీలో నిర్బంధ కార్మికులుగా ఉన్నవారిని, ముష్టి మాఫియా చేతుల్లో బందీలుగా ఉన్నవారిని,ఇండస్ట్రియల్ కంపెనీల్లో పని చేసే వారిని కాపాడేందుకు ఈ కార్యక్రమాలను చేపడుతున్నరు .నల్లగొండ జిల్లా పరిధిలోని మూడు సబ్ డివిజన్లలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ నేతృత్వంలో అడిషనల్ ఎస్పీ రమేష్, పోలీస్ శాఖ ఏ.హెచ్.టి.యు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంటు అధికారుల సమన్వయంతో టీమ్ లుగా ఏర్పడి ఒక్క జనవరి నెలలోనే 92 కేసుల్లో 118 మంది పిల్లలను రెస్క్యూ చేయడం వీరిలో 105 మంది బాలలు 13 మంది బాలికలు వీరంతా ఎక్కువగా ఇతర రాష్ట్రాలు బీహార్, చత్తీస్గడ్, ఒరిస్సా, యూపీ , ఆంధ్రప్రదేశ్ కి చెందిన వారు కావడం గమనార్హం. బాల కార్మికులకు చేత పనులు చేయించుకుంటే కఠిన చర్యలు తప్పవు అని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు .జిల్లాలో బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని అన్నారు.బాల కార్మికులకు చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.వీధి బాలలను, బాల కార్మికులను చూసినప్పుడు, డయల్- 100 లేదా 1098 లేదా స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజలకు సూచించారు.ఈ ఆపరేషన్ స్మైల్ లో భాగంగా నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా బాలకార్మికులు రెస్క్యూ చేసి కాపాడిన ఏ. హెచ్.టి.యు సిబ్బంది , సంబంధిత అధికారులను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించి రివార్డ్ ప్రకటించారు.

## ఫిబ్రవరి 12న జరిగేసార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



తల్లాడ:లోకల్ గైడ్:కేంద్ర ప్రభుత్వం అనురిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని. ఫిబ్రవరి 12-02-2026 న జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఈరోజు తల్లాడ మండల కేంద్రంలో సమ్మె గోడపోస్టర్ ఆవిష్కరణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమాన్నిఉద్దేశించి ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా ( టి యు సి ఐ) ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియాపాల్గొని మాట్లాడుతూ....కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా విభజించింది. ఈ నాలుగు లేబర్ కోడలు ఏప్రిల్ ఒకటి నుండి అమలు కాబోతున్నాయి. నాలుగు లేబర్ కోడలు వల్ల కార్మికులకు నష్టదాయకంగా ఉన్నాయని, వెంటనే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలనిరైతులకు వ్యతిరేకంగా ఉన్న రైతుచట్టాలను రద్దు చేయాలని రైతుకు మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెకు సంఘటిత, అసంఘటిత కార్మికులు రైతు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో టియుసిఐ తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు సిహెచ్ రామకృష్ణ సిహెచ్ రాఘవ వెంకటేశ్వర్లు చిన్న సైదులు పెద్ద సైదులు ఉమా మహేష్ నాగయ్య వెంకటేశ్వర్లు ఉపేందర్ రావ్ రామకృష్ణ రాకేష్ పిచ్చయ్య రాములుతదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ కబడ్డీ క్రీడలో ఛాంపియన్ గా నిలిచిన శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు..



మధిర:లోకల్ గైడ్:మధిర ఖమ్మం జిల్లా: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతలో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీసేందుకు నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడలలో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థినీలు ఓపెన్ క్యాటగిరి గర్ల్స్ కబడి లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఛాంపియన్ గా నిలిచి నియోజకవర్గస్థాయికి ఎంపిక అవడం జరిగింది.ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ బి.అంజన్ బాబు మాట్లాడుతూ...విద్యార్థులు విద్యతో పాటు అన్నీ రంగాలలో ముందు ఉండేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని కావున విద్యార్థులు మున్ముందు కూడా ఇలాంటి బహుమతులు మరెన్నో గెలుచుకొని జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని తెలిపి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. చందు,వైస్ ప్రిన్సిపల్ డి.శ్రీనివాసరావు, ప్రవీణ్ మరియు కరిష్మా,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు,పాల్గొన్నారు....

## జనరల్ స్థానాల్లో నామినేషన్ వేసిన బీసీలకు బీ ఫాంలు ఇవ్వాలి.

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేసిన.

బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్



మిర్యాలగూడ ఫిబ్రవరి 2 (లోకల్ గైడ్ తెలంగాణ)ఎవరి జనాభా ఎంత ఉందో వారికి అంతా వాటా దక్కాలనే కాంగ్రెస్ నినాదాన్ని తూచా తప్పక పాటిస్తూ మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో నామినేషన్ వేసిన బీసీ లందరికీ బీఫాంలు ఇవ్వాలని కోరుతూ సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ చట్టపరంగా రిజర్వేషన్లు బీసీలకు కల్పించకపోతే పార్టీ పరంగా కచ్చితంగా కల్పిస్తామని పదేపదే కాంగ్రెస్ వారు గతంలో చెప్పారు కనుక ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీసీల జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలని,పార్టీ గుర్తులతో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే 56 శాతం బీఫాంలు బీసీ లకు ఇవ్వాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల కంటే మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు ఎక్కువ శాతం సీట్లు కేటాయించామని,పార్టీ పరంగా బీసీలకు రాజకీయ అవకాశాలు పెంచడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ పాల్గొన్నారు.

## సిట్ విచారణ అనంతరం కేసీఆర్‌ను కలవడం ధైర్యాన్ని ఇచ్చింది తెలంగాణలో పుట్టిన పోరు కేసీఆర్..మల్లేపల్లి సోమిరెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సిట్ విచారణ అనంతరం బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని కలవడం తనకు ఎంతో ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని తెల్లాపూర్ మాజీ సర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డి తెలిపారు. ఎన్ని ప్రశ్నలు, ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా కేసీఆర్ లో అదే ధైర్యం, అదే నిలకడ, అదే ఆత్మవిశ్వాసం కనిపించిందన్నారు. కేసీఆర్ ఎలాంటి పరిస్థితులలోను వెనకడుగు వేయని నాయకుడని, ప్రజల కోసం పోరాడే తత్వం ఆయన రక్తంలోనే ఉందని పేర్కొన్నారు. కేసీఆర్ అంటే కేవలం ఒక పేరు మాత్రమే కాదని, తెలంగాణ కోసం పుట్టిన ఒక మహా పోరాటమని స్పష్టం చేశారు. రాష్ట్ర సాధన ఉద్యమం నుంచి నేటి వరకు ఆయన నాయకత్వం తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. కేసీఆర్ నాయకత్వాన్ని విశ్వసిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా అచంచలంగా నిలబడటం ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. ప్రజల ఆశలు, ఆకాంక్షల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ పోరాటం చేస్తుందని, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు భయపడబోమని మల్లేపల్లి సోమిరెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ గౌరవం, ఆత్మగౌరవం కోసం కేసీఆర్ వెంట బీఆర్ఎస్ శ్రేణులు మరింత బలంగా నిలబడాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

## మాట తప్పిన కాంగ్రెస్ బుద్ధి చెప్పాలిబి నందు నామాజీ



నారాయణపేట ఫిబ్రవరి 2 (లోకల్ గైడ్ తెలంగాణ) హామీలు ఎగ్గొట్టి మాట తప్పిన కాంగ్రెస్ కు బుద్ది చెప్పాలని నమ్మొద్దు అని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సోమవార నారాయణపేట మున్సిపాలిటీలోనీ వార్డు బిజెపి అభ్యర్థి బి.కృష్ణ తరపున ఆయన ఇంటింటి ప్రచారంనిర్వహించారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీ రిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని కోరారు.కాంగ్రెస్ అధికా రంలో కి వచ్చి రెండున్నరేళ్లు కావ చ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయించలేదని విమర్శించారు.కానీ ఎన్నికలు రావడంతోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధులతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నా రని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపిం చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రగతి ఏమిటంటే పట్టణం లోని 65 వేల మందికి జిల్లా ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరం తరలించి వైద్యం దూరం చేయడమేనని ధ్వజ మెత్తారు.పట్టణంలో జరిగిన అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనేనని అన్నా రు.ప్రజలను పట్టించుకొని పూటకో పార్టీ మారే వ్యక్తులకు బుద్ధి చెప్పాలని కోరారు.మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి కి ఆస్కారం ఉంటుందని బిజెపి అభ్యర్థి కృష్ణ నీ ఆదరించా లని గెలిపించాలని కోరారు.

## ఉందమ్మా బొట్టు పెడతా... నన్ను గెలిపించండి బిజెపి అభ్యర్థి లక్ష్మీ



నారాయణపేట ఫిబ్రవరి 2 (లోకల్ గైడ్ తెలంగాణ) ఉందమ్మా బొట్టు పెడతా నన్ను ఆదరించి కౌన్సిలర్ గా గెలిపించాలని 15 వ వార్డు బిజెపి అభ్యర్థి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్ మహిళలకు బొట్టు పెట్టి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఆదరించి కౌన్సిలర్ గా గెలిపి స్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.తనను గెలిపిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2026 పోటీల్లో....మూడు బంగారు పథకాలు

బంగారు పథకాలు సాధించిన వరంగల్ జిల్లా జీడిగడ్డ తండా గుగులోతు వీరన్న నాయక్




జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, రాజస్థాన్ అజ్మీర్ లో జరిగిన ఏడో అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2026 పోటీల్లో తెలంగాణ లోని వరంగల్ జిల్లా చెన్నారావుపేట్ మండలం ఉప్పరపల్లి గ్రామ జీడిగడ్డ తండా కు చెందిన గుగులోతు వీరన్ననాయక్ మూడు బంగారు పతకాలు సాధించి ఉప్పరపల్లి జీడిగడ్డ తండా ఊరు పేరును దేశస్థాయిలో కీర్తిని చాటాడు. మూడు బంగారు పథకాల్లో లాంగ్ జంప్ బంగారు పతకం, త్రిపుల్ జంప్ బంగారు పతకం,రన్నింగ్ లో బంగారు పతకం సాధించాడు. అదేవిధంగా పోలీస్ డిపార్ట్మెంట్ నందు ఉద్యోగం చేసుకుంటూ తన కర్తవ్యాన్ని నెరవేర్చినందుకు గ్రామ పెద్దలు, స్నేహితులు, బంధువులు వీరన్న నాయక్ ను అభినందించారు.



# ఖమ్మం నగర బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజును



ఖమ్మం నియోజవర్గం ఖమ్మం: లోకల్ గైడ్ఖమ్మం నగర బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన సందర్భంగా పగడాల నాగరాజు సతీమణి 53వ డివిజన్ కార్పొరేటర్ పగడాల శ్రీవిద్యను వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, ధైర్యం చెప్పిన 20వ డివిజన్ దీ=గా పార్టీ కార్పొరేటర్ బిక్కసాని ప్రశాంతి లక్ష్మి, నగర దీ=గా పార్టీ ప్రచార కార్యదర్శి షేక్. షకినా, 21వ డివిజన్ దీ=గా పార్టీ ఇన్ చార్జి షేక్. ఉస్మాన్, యుత్ నాయకులు కందాల వీరెందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ లో పువ్వాడ నగర్ సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన సర్పంచ్



రఘునాథపాలెం :లోకల్ గైడ్:రఘునాథపాలెం : మండల కేంద్రం లోని పువ్వాడ నగర్ గ్రామ పంచాయితీ లో పువ్వాడ నగర్ గ్రామం లో ప్రభుత్వ పాఠశాల పర్మినెంట్ బిల్లింగ్ ఏర్పాటు మరియు గ్రామం లో ఆశా వర్కర్ నియమించించుట గురించి నేడు గ్రీవెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ గారిని కలిసి వినతి పత్రం అందచేసి సమస్య ను వివరించిన గ్రామ సర్పంచ్ షేక్ సిద్దిక్ గ్రామం ప్రభుత్వ పాఠశాల పర్మినెంట్ బిల్డింగ్ అవసరం అని మండల ప్రాధమిక పాఠశాల గా ఉన్న స్కూల్ ను 7 వ తరగతి వరకు స్కూల్ అప్గ్రేడ్ చెయ్యాలని కోరారు మరియు గ్రామం లో ఆశ వర్కర్ ను కేటాయించాలని తెలిపారు.సందించిన కలెక్టర్ గారు పాఠశాల సమస్య ను జిల్లా విద్యాశాఖ అధికారి గారికి బదిలీ చేసారు.ఈ కార్యక్రమం కర్నె రాములు, జనార్దన్, సాధిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల విజ్ఞప్తి చిన్న బాబు దినేష్ జైన్ తప్పిపోయాడు ఆచూకీ తెసినవారు తెలుపగలరు



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 02( లోకల్ గైడ్ ప్రతినిధి)నా బిడ్డ నిన్న11:00 గంటల నుండి కనిపించడం లేదు. బిడ్డను 24 గంటలకు పైగా అయింది. అతని తల్లి ఓదార్చలేక ఏడుస్తోంది. మీరందరూ చేతులు జోడించి అభ్యర్థిస్తున్నాను. నా బిడ్డను కనుగొనడంలో నాకు సహాయం చేయండి. నా బిడ్డ ఫోటోను వీలైనన్ని ఎక్కువ నంబర్లలో షేర్ చేయండి. మరియు మీకు ఏదైనా సమాచారం తెలిస్తే, ఇచ్చిన నంబర్లకు కాల్ చేయండి. ఈ సంక్షోభ సమయంలో, మీరు మాత్రమే రక్షకులు. మిత్రులారా, సమయం వృధా చేయకుండా, వెంటనే మీ గ్రూపుల్లో షేర్ చేయండి. 9221402598 మీది (దినేష్ జైన్)

# గీతంలో త్యాగరాజ ఆరాధన



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్-లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో సోమవారం త్యాగరాజ ఆరాధన-2026 వేడుకలను సంగీత కార్యక్రమాల ద్వారా ఘనంగా నిర్వహించి, ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కర్ణాటక సంగీతాన్ని ఓపెన్ ఎలక్టివ్ గా, మైనర్ ప్రోగ్రామ్ గా ఎంపిక చేసుకున్న విద్యార్థులు త్యాగరాజ కీర్తనలను హృద్యంగా ఆలపించారు. వారికి వయోలిన్ పై మహావాది వాసు, మృదంగంపై ఎం.చంద్రకాంత్ సహకారం అందించగా, వారి సహకారం ప్రదర్శన ఆధ్యాత్మిక లోతును, సంగీతంపై శ్రద్ధను పెంచాయి. తొలుత ఈ ప్రదర్శన ఆనందు మురళి, మృదు రవళిల 'ఎందరో మహాను భావులు..తో ఆరంభమై, ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఆ తరువాత మృదు రవళి ఒంటరిగా 'నమో నమో రాఘవ మనవ్యాలకించర బాల కనక మయా..ఆ తరువాత చారుకేశి రాగం, అంతకు మించి ఆలాపన, తాళం, పల్లవిల మేళవిందు, వాద్య సహకార జుగల్ బందీతో అలరించారు. ఆడమోదిగలడే.. 'హరిదాసులు వెడలె ముచ్చటకని. వంటి చక్కని పాటలతో ప్రేక్షకులను మైమరించారు. ఇక విద్యార్థులు 'రామా కోదండ రామా..ళ్యాణ రామా..గంధము పూయరుగా.. పన్నీరు గంధము పూయరుగా. ప్రదర్శనలు ప్రేక్షకుల మన్ననల ను చూరగొని, కరతాళ ధ్వనులతో వేదిక మార్మోగింది. ఈ ప్రదర్శనలు త్యాగరాజ కవి యొక్క ఆధ్యాత్మిక లోతును, సంగీత వారసత్వాన్ని అద్భుతంగా ఆవిష్కరించాయి.శాస్త్రీయ సంగీతం, నృత్యం, సంప్రదాయాన్ని మేళవించి, నిర్వహించిన ఈ ఆరాధన సుసంపన్నమైన సాంస్కృతిక అనుభవాన్ని అందించడమే గాక, మనదేశ గొప్ప కళాత్మక వారసత్వాన్ని కాపాడటానికి గీతం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించింది. లలిత, ప్రదర్శన కళల విభాగం సమన్వయకర్త డాక్టర్ వై.లలితా సింధూరి పర్యవేక్షణలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆనందు మురళి, దర్భా మృదురవళి ఈ ఆరాధనా కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

# కేసీఆర్ తో చిర్రా రవీందర్ యాదవ్ భేటీ
# సిట్ విచారణ అనంతరం కేసీఆర్ ను కలిసిన చిర్రా

శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయ పరిణామాలు వెల్లడించిన చిర్రా రవీందర్ యాదవ్

స్వయంగా కేసీఆర్ కి చిర్రా రవీందర్ యాదవ్ గురించి వివరించిన కేటీఆర్

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కార్యక్రమాలను తెలిపిన కేటీఆర్

పార్టీ కార్యక్రమాలు బాగున్నాయని చిర్రా రవీందర్ యాదవ్ ను ప్రశంసించిన అధినేత కేసీఆర్

తనతో పాటు సోఫాలో కూర్చోబెట్టుకొని అడిగి తెలుసుకున్న కేసీఆర్

పార్టీ బలోపేతంకు మరింత ప్రయత్నించాలని సూచించిన గులాబీ బాస్

భవిష్యత్ లో సముచిత స్థానం కల్పిస్తామని హామీ

చిర్రా రవీందర్ యాదవ్ కార్యక్రమాలపై కేసీఆర్ హర్షం

చేయితట్టి చిర్రా రవీందర్ యాదవ్ కు భరోసాను ఇచ్చిన కెసిఆర్

శేరిలింగంపల్లిలో భారాసను వచ్చే గ్రేటర్ ఎన్నికల్లో గెలిపించాలని చిర్రా రవీందర్ యాదవ్ కు తెలిసిన కేసీఆర్



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:భారాస అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ సమావేశం అయ్యారు. సరదగా కేసీఆర్ తో ముచ్చటించారు. సిట్ విచారణ అనంతరం నందీనగర్ నివాసంలో కేసీఆర్ ను చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయ పరిణామాలను చిర్రా రవీందర్ యాదవ్ వివరించారు. ముందుగా చిర్రా రవీందర్ యాదవ్ గురించి స్వయంగా కేసీఆర్ కి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వివరించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చిర్రా రవీందర్ యాదవ్ చేస్తున్న పార్టీ కార్యక్రమాలను కేటీఆర్ అధినేత కేసీఆర్ కి తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు బాగున్నాయని చిర్రా రవీందర్ యాదవ్ ను అధినేత కేసీఆర్ ప్రశంసించారు. తనతో పాటు సోఫాలో కూర్చోబెట్టుకొని చిర్రా రవీందర్ యాదవ్ ను రాజకీయ పరిణామాలు, పార్టీ కార్యక్రమాలు, శేరిలింగంపల్లిలోని పరిస్థితులను కేసీఆర్ అడిగి తెలుసుకున్నారు.పార్టీ బలోపేతంకు మరింత ప్రయత్నించాలని గులాబీ బాస్ కేసీఆర్, యువనాయకులు చిర్రా రవీందర్ యాదవ్ కు సూచించారు. భవిష్యత్ లో సముచిత స్థానం కల్పిస్తామని కేసీఆర్, శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ కు హామీ ఇచ్చారు. చిర్రా రవీందర్ యాదవ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లిలో భారాసను వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని చిర్రా రవీందర్ యాదవ్ కు కేసీఆర్ తెలిపారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే ప్రతి ఎన్నికల్లో శేరిలింగంపల్లిలో గులాబీ జెండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని డివిజన్ లను కైవసం చేసుకుంటామని వెల్లడించారు. ప్రతి డివిజన్ లో కేసీఆర్ చూపించిన పోరాట స్ఫూర్తితో ప్రజల మనస్సులను గెలుచుకుంటామన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకంలో శేరిలింగంపల్లిని గులాబీ మయం చేస్తామని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. పదేళ్ల పాలనలో హైదరాబాద్ ను అభివృద్ధి చేసింది కేటీఆర్ అని, భవిష్యత్ లోనూ చేసేది భారాసనేనని చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు.నే గ్రేటర్ లో అభివృద్ధి పరుగులు పెడుతుందని వెల్లడించారు.

# మక్త మహబూబ్‌పేట్ సర్వే నెంబర్-44లో అక్రమ నిర్మాణాలకు

-జిహెచ్ఎంసి అధికారుల అండదండలు, సీజ్ చేసిన బిల్డింగ్ లోనే గృహప్రవేశాలు

-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు..తౌటీ రెడ్డి సంతోష్ రెడ్డి




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మక్త మహబూబ్‌పేట్, మియాపూర్ పరిధిలోని సర్వే నెంబర్-44లో ఎలాంటి అనుమతులు లేకుండా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై గతంలో ఐదు సార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోక పోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి తెలిపారు. జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేసిన బిల్డింగులపై ఏర్పాటు చేసిన సీజింగ్ బోర్డులను తొలగించి, నిర్మాణాలు కొనసాగిస్తూ గృహప్రవేశ కార్యక్రమాలు కూడా యథేచ్ఛగా నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ అక్రమాలకు కొందరు జిహెచ్ఎంసి అధికారులు మామూళ్లు తీసుకొని బిల్డర్లకు అండగా నిలుస్తూ, ఎలాంటి భయం లేకుండా అక్రమ నిర్మాణాలు పూర్తి చేసే పరిస్థితి నెలకొందని విమర్శించారు. మేము ఇచ్చిన ఫిర్యాదులను పక్కనపెట్టి, జిహెచ్ఎంసి అధికారులే బిల్డర్లకు కోర్టు నుంచి ఆర్డర్లు తెచ్చుకోవాలని సూచనలు ఇస్తూ, వారు ఇచ్చే డబ్బులకు దాసోహం చేస్తున్నట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజల కోసం పనిచేయాల్సిన అధికారులు బిల్డర్ల ప్రయోజనాల కోసమే పని చేస్తున్న తీరు తీవ్రంగా ఖండనీయమని తెలిపారు. అక్రమ నిర్మాణాలపై కనీసం నోటీసులు కూడా జారీ చేయకుండా, మా ఫిర్యాదులను బుట్టదాఖలు చేయడం అన్యాయమని అన్నారు. అంతేకాకుండా, మేము ఇచ్చిన నోటీసులను చూపెట్టి బిల్డర్ల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్న అధికారులపై విజిలెన్స్ డిపార్ట్‌మెంట్, యాంటీ కరప్షన్ బ్యూరో అధికారులు తక్షణమే దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ సీపీ, మియాపూర్ సర్కిల్-48 ఏసీపీ ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుపై వెంటనే స్పందించి, సీజ్ చేసిన బిల్డింగ్ ల నిర్మాణాలు చేపడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. అలాగే, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న మిగతా అక్రమ బిల్డింగులను కూడా అక్కడికక్కడే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు జిహెచ్ఎంసి అధికారులపై నమ్మకం కలిగేలా ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, మక్త మహబూబ్‌పేట్ సర్వే నెంబర్-44లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న బిల్డింగ్ లలో ఎవరూ కొనుగోలు చేయవద్దని, కొనుగోలు చేసిన వారు భవిష్యత్తులో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ప్రజలకు ఆయన హెచ్చరించారు.

# తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రుల చెంతకు క్షేమంగా చేరిక




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ న్యూ కాలనీకి చెందిన ఓ ఐదేళ్ల బాలుడు తప్పిపోయిన ఘటనలో మియాపూర్ పోలీసులు అప్రమత్తతతో స్పందించి బాలుడిని క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. మియాపూర్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..మియాపూర్ న్యూ కాలనీలో నివాసం ఉంటున్న రాజేష్ కుమారుడు సిద్ధార్థ్ (వయసు ఐదు సంవత్సరాలు) సోమవారం ఉదయం ఇంటి బయట ఆడుకుంటూ అనుకోకుండా దారి తప్పి సుమారు ఒక కిలోమీటర్ దూరం వెళ్లిపోయాడు. బాలుడు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలో విధి నిర్వహణలో భాగంగా పెట్రోలింగ్ చేస్తున్న మియాపూర్ పోలీసులు బాలుడిని గుర్తించి, అతని వివరాలను తెలుసుకుని దాదాపు రెండు గంటల పాటు శ్రమించి బాలుడి తల్లిదండ్రుల ఆచూకీ కనుగొని సురక్షితంగా వారి చెంతకు అప్పగించారు. ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయాలనుకున్న సమయంలోనే పోలీసులు ముందస్తుగా స్పందించి తమ కుమారుడిని క్షేమంగా అప్పగించడంపై బాలుడి తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. మియాపూర్ పోలీసుల మానవీయత, అప్రమత్తతకు స్థానికులు ప్రశంసలు కురిపించారు

# పంటకు 'కరోండా' జీవ కంచె.. రైతుకు రక్షణ, రెట్టింపు ఆదాయం!

-ఇనుప ఫెన్స్‌కు చెక్-వాక్కాయ మొక్కతో శాశ్వత పరిష్కారం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పంట రక్షణ కోసం ఇనుప వైర్ ఫెన్సింగ్, కాంక్రీటు స్తంభాలు ఏర్పాటు చేయాలంటే లక్షల రూపాయలు ఖర్చవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలిక రక్షణతో పాటు అదనపు ఆదాయం అందిస్తున్న కరోండా (వాక్కాయ) మొక్కలు ఉత్తమ ప్రత్యామ్నాయంగా నిలుస్తున్నాయి. కరోండా మొక్కలు వేగంగా పెరిగే పొదల జాతికి చెందినవి. వీటి కాండం, కొమ్మలు గట్టి ముళ్లతో నిండి ఉండటంతో పశువులు, అడవి జంతువులు పొలాలలోకి ప్రవేశించలేవు. దీంతో ఇవి పంటకు సహజ రక్షణ కవచంలా పనిచేస్తూ జీవంత కంచెగా మారుతున్నాయి. తక్కువ ఖర్చు, దీర్ఘకాలిక లాభం పొలం సరిహద్దుల వెంట 2, 3 అడుగుల దూరంలో కరోండా మొక్కలను నాటితే రెండేళ్లలో బలమైన కంచెగా తయార వుతాయి. ఒకసారి స్థిరపడిన తర్వాత ప్రత్యేక సంరక్షణ అవసరం లేకుండా, తక్కువ నీటితోనే పెరుగుతాయి. ఇనుప ఫెన్సింగ్‌లా తరచూ మరమ్మతు లు అవసరం లేకుండా సంవత్సరాల పాటు నిలకడగా ఉంటాయి. కాయలతో అదనపు ఆదాయం కరోండా మొక్కలపై వచ్చే కాయలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. వీటితో పచ్చళ్లు, చట్నీలు, జామ్‌లు, ఆయుర్వేద ఔషధాలు తయారు చేస్తారు. రైతులు స్థానిక మార్కెట్ యార్డులు, రైతు బజార్లు, రీతూ మార్కెట్లు, అలాగే ఆన్‌లైన్ ఫ్రూట్ ప్లాట్‌ఫాంల ద్వారా విక్రయించి అదనపు ఆదాయం పొందవచ్చు. పంట రక్షణ, మార్కెట్ ఆదాయం ఒకేసారి లభించడం ఈ సాగు ప్రత్యేకత."ఎలాంటి భూమికి అనుకూలం?" వ్యవసాయ నిపుణుల ప్రకారం, నీరు నిల్వ ఉండని (వెల్- డ్రైండ్) భూములు అనుకూలం. శాండీ లోం, లేటరైట్, సాంద్ర మట్టి, అల్యూవియల్ నేలల్లో మంచి వృద్ధి, దిగుబడి వస్తుంది. ఉష్ణమండల, ఉప-ఉష్ణమండల వాతావరణంలో బాగా పెరుగుతుంది. ఎక్కడ లభిస్తుంది? అంటే కరోండా మొక్కలు స్థానిక నర్సరీలు, పాడి నర్సరీలు, ఆన్‌లైన్ నర్సరీలలో అందుబాటులో ఉన్నాయి. పెద్ద ఎత్తున సాగు చేయాలనుకునే రైతులు సమూహ ఆర్డర్లుగా కూడా పొందవచ్చు. రైతులకు శాశ్వత పరిష్కారం పెరుగుతున్న ఖర్చులు, అడవి జంతువుల బెడదతో ఇబ్బంది పడుతున్న రైతులకు కరోండా జీవ కంచె ఒక శాశ్వత, సుస్థిర పరిష్కారంగా మారుతోంది. తక్కువ పెట్టుబడితో పంట రక్షణతో పాటు భవిష్యత్ ఆదాయానికి బాట వేసే ఈ విధానంపై రైతులు దృష్టి సారించాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు.

# అలంకరణకు తప్ప ఆకలి తీర్చలేని బంగారం ధర ఆకాశాన్ని అంటుతోంది

-ప్రపంచానికి అన్నం పెట్టే రైతన్న పంట ధర మాత్రం అడుగంటుతోంది



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): దేశ ఆర్థిక వ్యవస్థలో విచిత్రమైన విరుద్ధ పరిస్థితులు కొనసాగుతున్నా యి. అలంకరణకు, పెట్టు బడులకు మాత్రమే ఉపయోగ పడే బంగారం ధరలు రోజురోజుకూ ఆకాశాన్ని తాకుతుంటే, ఈ ప్రపంచానికి అన్నం పెట్టే రైతన్న పండించే పంటలకు మాత్రం గిట్టుబాటు ధరలు లభించక తీవ్ర అన్యాయం జరుగుతోంది. ఇటీవల బంగారం ధరలు చరిత్రలో ఎన్నడూ లేని స్థాయికి చేరాయి. మార్కెట్‌లో పెట్టుబడిదారులు, వ్యాపారులు లాభాలు గడిస్తుండగా, అదే సమయంలో రైతులు పండించిన ధాన్యం, పత్తి, మిర్చి, కూరగాయలు వంటి పంటలకు కనీస మద్దతు ధర కూడా దక్కని పరిస్థితి నెలకొంది. సాగు ఖర్చులు పెరిగినా, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగినా రైతుకు వచ్చే ఆదాయం మాత్రం తగ్గిపోతోంది. రైతు రాత్రింబగళ్లు కష్టపడి పంట పండిస్తే, మార్కెట్‌లో మధ్యవర్తులు, దళారులే లాభపడుతున్నారు. ప్రభుత్వాలు ప్రకటించే కనీస మద్దతు ధరలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. కొనుగోలు కేంద్రాల లోపాలు, నిల్వ సౌకర్యాల కొరత, రవాణా సమస్యల వల్ల రైతు తన పంటను తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తోంది. బంగారం ధరల పెరుగుదలపై రోజూ చర్చలు జరుగుతున్నా, రైతు కష్టాలపై మాత్రం తగినంత చర్చ జరగడం లేదు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ఆర్థికంగా బలపడకపోతే, ఆ దేశం నిజంగా అభివృద్ధి చెందిందని ఎలా చెప్పగలం అనే ప్రశ్న ఇప్పుడు సమాజం ముందుంది. ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకుని రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. పంటల కొనుగోలులో పారదర్శకత తీసుకురావాలి. రైతు శ్రమకు తగిన విలువ లభించే విధంగా విధానాలు అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతు సంఘాలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# మున్సిపల్ ఎన్నికల్లో. మిర్యాలగూడ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాని ఎగురవేయాలి.

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ఫిబ్రవరి 2 (లోకల్ గైడ్ తెలంగాణ) మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో మున్సిపల్ ఎన్నికలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..మున్సిపల్ ఎన్నికల్లో ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ చైర్మన్ తిరునగర్ భార్గవ్ ఆధ్వర్యంలో 48 వార్డులను గెలిపించుకొని మిర్యాలగూడ గడ్డపైన కాంగ్రెస్ పార్టీ జెండాని ఎగురవేయాలని అన్నారు..

# అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ



నారాయణపేట ఫిబ్రవరి 2:(లోకల్ గైడ్ తెలంగాణ)నారాయణపేట మండలం బోయినపల్లి గ్రామంలో సోమవారం అంగన్వాడీ నూతన భవన నిర్మాణం కోసంమార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి భూమి పూజ చేశారు.ఈ భవనాన్ని 12లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నట్లు శివారెడ్డి చెప్పారు. అదేవి ధంగా ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు పత్రాలను లబ్ధిదారులకుఅందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్, మార్కెట్ డైరెక్టర్ లు శరణప్ప, వెంకటయ్య, రామచంద ర్,రాములు, మల్లేశ్,గ్రామ ప్రజలు,ఎంపీడీఓ, ఏ ఈ , పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో ఓ పాజిటివ్ రక్త కణాలు అందజేసిన ఓరుగంటి మల్లేష్ గుప్త

**ఆపదలో ఉన్న మహిళ ప్రాణాలను కాపాడడం అభినందనీయం**



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధికామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మంజీర(45) కు అత్యవసరంగా ఓ పాజిటివ్ తెల్ల రక్త కణాలు అవసరమని యశోద వైద్యశాల వైద్యులు సూచించడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు కు తెలియజేయడంతో వెంటనే స్పందించి ఐవిఎఫ్ నాయకులు ఓరుగంటి మల్లేష్ సహకారంతో తెల్ల రక్త కణాలను సకాలంలో అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదాత ఓరుగంటి మల్లేష్ ఇప్పటివరకు 26 సార్లు రక్తదానం చేయడం జరిగిందని, ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం ఎంత దూరమైనా వెళ్తూ సొంత ఖర్చులతో సకాలంలో రక్తాన్ని అందజేస్తూ నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ ప్రాణాలను కాపాడడం అభినందనీయమని, మానవత్వానికి మించిన మతం లేదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తురగాలన్నారు.ఆపదలో ఉన్నవారికి సహాయంగా నిలువ వలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని అన్నారు.రక్తదాత మల్లేష్ కి అభినందనలు తెలియజేశారు.

# ప్రజావాణి కి 81 దరఖాస్తులు

లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధి ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ లోని 25 వ నెంబర్ లో అర్జీదారుల నుండి కలెక్టరేట్ సయీద్ అహ్మద్ మస్రూర్, ఏఓ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన వివిధ సమస్యల పై 81 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ గ్రీవెన్స్ లో జిల్లా అధికారులు, ఆర్. స్వప్న, సూపరింటెండెంట్ (సి-సెక్షన్), వి. అనిల్, సూపరింటెండెంట్ (ఎఫ్-సెక్షన్)తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్ష సాగు ప్రాజెక్టుకు ఎంపికైన జమ్మిబండ నారాయణ స్కూల్ విద్యార్థి పులి శశాంక్



ఖమ్మం:లోకల్ గైడ్:ఖమ్మం జమ్మిబండ నారాయణ స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి పులి శశాంక్ ప్రతిష్టాత్మకమైన ఎన్ ఎస్ ఎస్ ప్రాజెక్ట్ ( కాస్మోస్ కల్టివ్షన్ ప్రాజెక్ట్ ) కు ఎంపికై పాఠశాలకు మరియు మన ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు . అంతరిక్షంలో మొక్కల పెంపకం మరియు భవిష్యత్తు వ్యవసాయ విధానాలపై పరిశోధన చేసే ఈ అరుదైన అవకాశం శశాంక్‌కు దక్కడం విశేషం అని అన్నారు . ఈ సందర్భంగా నారాయణ ఖమ్మం పాఠశాలల ఏజీఎం రామ్ కీ శశాంక్‌ను ప్రత్యేకంగా అభినందించారు . యన మాట్లాడుతూ శశాంక్ సాధించిన ఈ విజయం మన పాఠశాల యొక్క విద్యా ప్రమాణాలకు మరియు విద్యార్థుల ప్రతిభకు నిదర్శనం . కాస్మోస్ కల్టివేషన్ వంటి వినూత్న ప్రాజెక్టులు విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుతాయి . శశాంక్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాను అని కొనియాడారు . ఈ విజయం పట్ల నారాయణ ఖమ్మం పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు మరియు తోటి విద్యార్థులు శశాంక్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు .

# రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ ఆద్వర్యం లో పూర్తి



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధి2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా సోమవారం కామారెడ్డి జిల్లాలో పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు.ఈ కార్యక్రమం సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్/అదనపు ఎన్నికల అధికారి



మధుమోహన్, అదనపు కలెక్టర్ విక్టర్ల పర్యవేక్షణలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించడం జరిగింది.కామారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో గల పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు ప్రిసైడింగ్ అధికారులు,సహాయ ప్రిసైడింగ్ అధికారులు ఇతర పోలింగ్ అధికారులు (స్త్రాలు)లను ర్యాండమైజేషన్ విధానం ద్వారా కేటాయించారు.పోలింగ్ సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్స్ ద్వారా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సాధారణ పరిశీలకులు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు ఈ నెల 4వ తేదీన నాలుగు మున్సిపాలిటీలలో నిర్వహించబడతాయని, అలాగే పోలింగ్ సామగ్రి పంపిణీ (డిస్ట్రిబ్యూషన్) ప్రక్రియ 10వ తేదీన ఉదయం 7.00 గంటల నుండి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

## శిక్షణ & డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు

బాన్సువాడ : మున్సిపల్ కార్యాలయం శిక్షణడిస్ట్రిబ్యూషన్ కేంద్రం =చీఖ డిగ్రీ కళాశాల దేశాయిపేట. కామారెడ్డి : ప్రభుత్వ డిగ్రీ కళాశాల శిక్షణడిస్ట్రిబ్యూషన్ కేంద్రం గోడౌన్ (ఎస్పీ కార్యాలయం సమీపంలో) బిచ్కుంద : ప్రభుత్వ డిగ్రీ కళాశాల శిక్షణడిస్ట్రిబ్యూషన్ కేంద్రం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఎల్లారెడ్డి : ఎంపిడిఓ కార్యాలయం శిక్షణడిస్ట్రిబ్యూషన్ కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలఈ ఎన్నికల నిర్వహణకు 239 239 645మొత్తం 1195 మంది పోలింగ్ సిబ్బంది, అదనంగా 1398 మంది రిజర్వ్ సిబ్బంది లను నియమించినట్లు సాధారణ పరిశీలకులు తెలిపారు.ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో రఘునందన్ శివకుమార్ కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# గంగాపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాలతో తెప్ప కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధికామారెడ్డి జిల్లా కేంద్రంలోని పట్టణంలో గంగమ్మ పంచముఖి హనుమాన్ మందిరంలోని ఒడిలోకి చేరిన తిప్ప కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో గంగపుత్ర సంఘం ప్రదేశ్ సంఘ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో లింగమూర్తి ప్రధాన కార్యదర్శి కొనింటి అంజయ్య చింతకింది వెంకటేష్ కోశాధికారి కార్యదర్శి పందిరి కిరణ్ మాజీ అధ్యక్షులు పెద్ద బోయిన రాజు గౌరవ అధ్యక్షులు మారవేణి రాజన్న తదితరులు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్




నారాయణపేట ఫిబ్రవరి 2:(లోకల్ గైడ్ తెలంగాణ)జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశించారు.సోమవారం రోజు నారాయణపేట జిల్లా పోలీస్ అధి కారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్లో నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఉన్న పెండింగ్ కేసులు, దర్యాప్తులో నాణ్యత, నేరాల నియంత్రణ అంశాల పై ఎస్పీ సమీక్షించారు. అలాగే ప్రజలకు మెరు గైన పోలీసు సేవలు అందించ డమే లక్ష్యంగా పని చేయాల ని, రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్లైన్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పిం చాలని సూచించారు. మున్సి పల్ ఎన్నికలు పూర్తిగా పారద ర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకో వాలని ఆదేశించారు.ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండేలా దర్యాప్తు చేపట్టి నేరస్తులకు శిక్ష పడేటట్లు చర్యలు తీసుకోవాలని, బాధి తులకు న్యాయం అదేలా చూడాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తే సహించే ది లేదని హెచ్చరించారు. జనసామర్థ్యం గల ప్రదేశా లలో విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని తెలిపారు. జిల్లా లో అక్రమ గంజాయి రవాణా, మట్కా , జూదం వంటి అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, పబ్లిక్ ప్రదే శాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. దొంగతనాల కేసు ల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించి లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పరి ష్కరించి దొంగిలించిన సొత్తు ను బాధితులకు అందించా లన్నారు. మున్సిపల్ ఎన్నిక లలో తీసుకోవలసిన భద్రతా చర్యలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సమస్యాత్మక పోలిం గ్ కేంద్రాలు, సున్నితమైన గ్రామాలను ముందుగానే గుర్తించి అక్కడ ప్రత్యేక బందో బస్తు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు.పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్స్ ను వెంటనే అమలు చేయాలని, రౌడీ షీటర్స్, పాత నేరస్తులు, అసాంఘిక శక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని ఎస్పీ ఆదేశించారు. ఎన్నికల సమయంలో గొడవలు, ఘర్షణలకు ఆస్కారం లేకుండా ముందస్తుగా బైండోవర్ కేసులు నమోదు చేసి, వెపన్స్ డిపాజిట్ ప్రక్రియను కచ్చితంగా అమలు చేయాలన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు ఉండాలని, మహిళలు, వృద్ధులు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉంటూ నిరంతరం తనిఖీలు నిర్వ హించి నగదు, మద్యం, ఇతర ప్రలోభకర వస్తువుల అక్రమ రవాణాను అడ్డుకోవాలని తెలిపారు.ఎన్నికల కోడ్‌ను కచ్చితంగా అమలు చేయాల ని, కోడ్ ఉల్లంఘనలకు పాల్ప డిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు అన్ని పోలీస్ విభాగాలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో శాంతి భద్రతలు కాపాడాలని జిల్లా ఎస్పీ గారు స్పష్టం చేశారు.జిల్లా మున్సి పాలిటీల పరిధిలో, మరికల్ కేంద్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ముందస్తు గత మూడు సంవత్సరాల నుండి ఎక్కువగా జరిగిన రోడ్డు ప్రమాదాల ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాస్ ను గుర్తించి అక్కడ రోడ్డు ప్రమాదాల నివా రణకు తీసుకోవలసిన చర్యల ను రోడ్డు భద్రతా మీటింగులో చర్చించి సంబంధిత అధికా రులతో కలిసి రోడ్డు ప్రమా దాల నివారకు సూచికలను ఏర్పాటు చేయాలని అధికా రులకు తెలిపారు.ఈ సమా వేశంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐలు శివ శంకర్, రామ్ లాల్, సైదులు, భగవత్ రెడ్డి ఎస్సైలు వెంకటేశ్వర్లు, నరేష్, సునీత, రాజు, రాముడు, బాలరాజు, రాజశేఖర్, రాములు, భాగ్యలక్ష్మి రెడ్డి,నవీద్, అశోక్ బాబు, పురుషోత్తం, గాయత్రి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీకి సంబంధించి. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశము.

బి ఎల్ వో ద్వారా ఓటర్ స్లిప్పుల పంపిణీ

ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్





మిర్యాలగూడ ఫిబ్రవరి 2 (లోకల్ గైడ్ తెలంగాణ ) రెండవ సాధారణ ఎన్నికలు -2026 కు సంబంధించి సోమవారం మిర్యాలగూడ మున్సిపాలిటీ సమావేశం మందిరంలో ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీకి సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సహాయ ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ బి ఎల్ ఓ ద్వారా ఓటర్ స్లిప్పు లను పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు ఓటర్ స్లిప్పు లను రాజకీయ నాయకులు కూడా బలుకుగా పంపిణీ చేస్తున్న అది నేరంగా పరిగణింప పడుతుందని తెలియజేసినారు. ఓటర్ స్లిప్పులను జిరాక్స్ కాపీల కింద తీసి పంపిణీ చేయడం కూడా నేరమే అన్నారు. కావాలనుకుంటే టిఎస్సి ద్వారా ఫోటో లేని ఓటర్స్ దిక్కులను డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలియజేశారు డి ఆర్ సి సెంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మిర్యాలగూడ యందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా కౌంటింగ్ కేంద్రాన్ని అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ అవంతిపురం యందు ఏర్పాటు చేయనిందని తెలిపారు. పంపిణీకి పోలింగ్ మూడు రోజుల ముందే పూర్తి కావాలని కమిషనర్ అన్నారు .ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ బాలు, కోటయ్య రాజకీయం పార్టీల నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి,డబ్బికార్ మల్లేష్, ఇలియాస్, ప్రవీణ్ కుమార్ నోడల్ ఆఫీసర్ బక్కయ్య,మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వెంటనే చేపట్టాలి.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం:లోకల్ గైడ్:ప్రజల దరఖాస్తులను అధికారులు ప్రాధాన్యత నిచ్చి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా చింతకాని మండలం లచ్చగూడెం గ్రామం నుండి డి. సుజాత ఉపాధి కొరకు స్వీపర్ పోస్ట్ ఇప్పించగలందులకు దరఖాస్తు చేయగా, జిల్లా ఉపాధికల్పన అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామం నుండి గ్రామస్థులు, గ్రామంలోని ప్రభుత్వ భూమి ఆక్రమణ కాకుండా చర్యలకు దరఖాస్తు సమర్పించగా, సత్తుపల్లి తహసీల్దార్ నకు విచారణ చేసి, చర్యలు చేపట్టాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.స్థానిక పంపింగ్ వెల్ రోడ్ నుండి పిడకల రాంబాయి, తనకు ఇల్లు లేదని, డబల్ బెడ్ రూం ఇల్లు కేటాయించుటకు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.వైరా పట్టణం నుండి ఎస్కె. గాలిబి, తనకు స్థలం ఉందని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామం నుండి పి. వెంకటమ్మ, తన భర్త ఎల్లయ్య జూన్, 2023 లో మరణించారని, తనకు ప్రభుత్వం నుండి వితంతు పెన్షన్ మంజూరుకు దరఖాస్తు సమర్పించగా, డిఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.అనంతరం వివిధ శాఖల్లో పనిచేసి 31 జనవరి న పదవీ విరమణ చెందిన 7 గురు అధికారులు, సిబ్బందిని కలెక్టర్ సన్మానించి, వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు ఛలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ




నారాయణపేట ఫిబ్రవరి 2: సర్వీస్ లో ఉన్న ఉపాధ్యా యులకు టెట్ పరీక్ష రద్దుకై పి ఆర్ టి యు సంఘ ఆధ్వర్యంలో ఈ నెల 5న ఢిల్లీలోని జంతర్- మంతర్ వద్ద తలపెట్టిన ఛలో ఢిల్లీ పార్లమెంట్ మార్చ్ కార్యక్రమ పోస్టర్ ను, ఈరోజు సోమవా రం జిల్లావిద్యా శాఖ కార్యాల యం దగ్గర జిల్లా అధ్యక్షులు వై. జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. వెంకట్ రెడ్డి, ఏ ఎం ఓ విద్యాసాగర్, ఈ ఎస్ ఓ శ్రీనివాస్ ఆవిష్కరించారు.చలో డిల్లీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్య లో పాల్గొని దిగ్విజ యం చేయగలరని కోరారు. ఇట్టి కార్యక్రమంలోజిల్లా విద్యాశాఖ కార్యాలయం సిబ్బంది సూపరేండెంట్ నర్సింహా రెడ్డి, ఉదయభాను జిల్లా శాఖ ప్రతినిధులతో పాటు,నారాయణ పేట మండలం అధ్యక్షులు ఎం. రఘువీర్, ప్రధాన కార్యదర్శి ఎం. జనార్దన్, దామార్ గిద్ద మండలం అధ్యక్షులు సత్య నారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, ఉట్కూర్ మండలం అధ్యక్షులు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి నర్సింహా రెడ్డి, ధన్వాడ మండలం ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ రాష్ట్ర, జిల్లా మండల బాధ్యులు నారాయణ రెడ్డి, విజయ్ కుమార్, సత్య నారాయణ, అరవింద్ కుమార్, నర్సిములు, అఖిల్, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి విధానంపై శిక్షణ




నారాయణపేట ఫిబ్రవరి 2:లోకల్ గైడ్ నారాయణపేట కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి విధానాలపై ఏ పి ఈ డి ఏ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్ర మం నిర్వహించారు.ఈ శిక్షణలో ఏ పీ ఈ డీ ఏ అసిస్టెంట్ మేనేజర్ సుకేష్ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి విధానం, లైసెన్సింగ్, ఐ ఈ సి సర్టిఫికెట్ పొందే విధానం, ఆర్ సి ఎం సీ నమోదు ప్రక్రియ వంటి అంశాలను విపులంగా వివరించారు. అదనంగా బయ్యర్ సెల్లార్ మీటింగ్, ఫారిన్ ట్రేడ్ ఫేర్ నిర్వహి స్తామని, వీటిలో పాల్గొనే వారికి ప్రయాణ ఖర్చులపై 50 శాతం రాయితీ అందిస్తామని తెలిపారు. అలాగే, ఎగుమతి మౌలిక సదుపాయాల అభి వృద్ధికి సాధారణంగా 40శాతం ప్రభుత్వ సంస్థలకు 90శాతం వరకు రాయితీ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఆర్గానిక్ సర్టిఫికేషన్ కూడా ఏ పీ ఈ డీ ఏ ద్వారా అందిస్తామని తెలిపారు.జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ గారు మాట్లాడుతూ యువకులు, ఎఫ్ పీ వో సంఘాలు, రైతులు ఈ అవ కాశాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు చేపట్టి మన రాష్ట్ర ఆర్థికాభి వృద్ధికి తోడ్పడాలని పిలుపుని చ్చారు.కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సాయిబాబా పాల్గొని ఉద్యా నవన పంటల ఎగుమతులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా బియ్యం, మామి డి వంటి పంటలకు అమెరికా యూరోపియన్ యూనియ న్ ,ఆసియన్ దేశాల్లో అధిక డిమాండ్ ఉందని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో నారా యణపేట జిల్లా వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యా నవన శాఖ అధికారులు, రైతు సోదరులు, ఎఫ్ పీ వో ల ప్రతినిధులు,సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఎగుమతి అవకాశాలపై విలువైన సమాచారాన్ని పొందారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ చిదెళ్ళ సత్యవేణి వెంకటేశ్వర్లు.




మిర్యాలగూడ ఫిబ్రవరి 2 (లోకల్ గైడ్ తెలంగాణ )మిర్యాలగూడ పట్టణం సీతారాంపురం 42వ వార్డు మాజీ కౌన్సిలర్ చిదెళ్ళ సత్యవేణి వెంకటేశ్వర్లు ఆయిల్ శ్రీను దంపతులు మళ్లీ తమ సొంతగూటైన భారత్ రాష్ట్ర సమితి బీఆర్ఎస్ పార్టీలో చేరారులి. సోమవారంపట్టణంలోని రెడ్డికాలనీ లో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో వారు అధికారికంగా బీఆర్ఎస్ పార్టీలో చేరగా, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు చిదెళ్ళ దంపతులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ, పార్టీ ఆలోచనలకు, ప్రజాసేవకు నిబద్ధత కలిగిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం పార్టీ బలాన్ని మరింత పెంచుతుందని తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలో బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయడంలో చిదెళ్ళ దంపతులు కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, యువనేత నల్లమోతు సిద్ధార్థ, కట్టా మల్లేష్ గౌడ్, రెడ్డి కాలనీ అభ్యర్థి గుడుగుంట్ల శరణ్య శివ గణేష్, రేపాల అనంత్ రెడ్డి, వేణు, అర్జున్ రెడ్డి, ఎలుగుబెల్లి నాగరాజు, కోలా నాగరాజు, జేర్రిపోతుల గిరిబాబు, పరమేష్, రామావతారం తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో

-ఈ-ఆఫీస్ ను ప్రారంభించిన..సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ సైబర్ క్రైమ్స్ వై.వి.ఎస్.సుధీంద్రలతో కలిసి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఈ-ఆఫీస్ వ్యవస్థను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాలలో కాగితాల వినియోగాన్ని తగ్గిస్తూ డిజిటల్ మార్పులకు ఈ-ఆఫీస్ కీలకమని తెలిపారు. ఫైల్ ట్రాకింగ్, నిర్ణయాలలో వేగం, పారదర్శకత, బాధ్యత పెంపుతో పాటు ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా ఫైళ్లను యాక్సెస్ చేసే సౌలభ్యం ఈ వ్యవస్థ ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. ఫైళ్ల నమోదు, చలనం, భద్రపరిచే ప్రక్రియలన్నింటిని ఆటోమేషన్ తో నిర్వహించే ఈ-ఆఫీస్ ద్వారా పాలనా సమర్థత పెరుగుతుందని అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పేపర్‌లెస్ గవర్నెన్స్ దిశగా ఈ వ్యవస్థను అమలు చేస్తున్నామని, సిబ్బందికి శిక్షణ, సాంకేతిక సహకారం అందిస్తామని అధికారులు భరోసా ఇచ్చారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి... రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని



ఖమ్మం :లోకల్ గైడ్:మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికలో ఎక్స్ ఆఫీషియో సభ్యులు ఓటు హక్కు వినియోగం



తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమలులో ఉండాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే సమాచారం అందించాలని, పోలింగ్, లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సందర్శించిన భద్రాద్రి జిల్లా వైద్యాధికారి రాథోడ్

ఫీవర్ కేసుపై నిర్లక్ష్యం చేస్తే సిబ్బంది పై చర్యలు తప్పవు - డాక్టర్ తుకారాం రాథోడ్



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారం రాథోడ్‌చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పీ హెచ్ సీలను సందర్శించారు. ఈ సందర్శనలో చర్ల, సత్యనారాయణపురం రెండు ప్రాథమిక ఆరోగ్యాంకేంద్రాల సిబ్బంది తో అన్ని కార్యక్రమాలపై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ ఎక్కడైతే జ్వరాలు నమోదు అవుతున్నాయో ఆ గ్రామంలో



ప్రతిరోజు ఇంటింటికి సర్వే నిర్వహించి, జ్వర నమోదు చేయాలని, ఆ గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించాలని, అన్ని గృహాలు సందర్శించాలని అన్నారు.ఫ్రైడే, డ్రై డే నిర్వహించాలని,అన్ని జ్వరాలకు రక్త నమూన తప్పక సేకరించి పరీక్షకు పంపించాలని,ప్రతి ఫీవర్ కేసుని తగ్గేంత వరకు వారికి చికిత్స చెయ్యాలి ఆదేశించారు. ఆశ కార్యకర్తలు ఫ్రైడే డ్రై డే తప్పకుండా ఫార్మెట్ ప్రకారం చేయాలని, ఫీవర్ కేసు విషయం నిర్లక్ష్యం చేసిన సిబ్బంది పై చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.గర్భనిలు నార్మల్ డెలివరీకి ఏ విధంగా ప్రోత్సహించాలో తెలియజేశారు. అనంతరం చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ స్పందన, డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓహ్ డాక్టర్ శ్రీధర్, సత్యనారాయణ పురం వైద్యాధికారి డాక్టర్ దివ్య నయన, మొబైల్ డాక్టర్ సచిన్, హోమియో డాక్టర్ పూజ, డీపీఎంవో మోహన్, సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మారావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుపై నిర్ణయం

- జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గం రాక...
- జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో భారీ కార్యక్రమం....
- అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ, ఆహ్వాన కమిటీల ఏర్పాటు...
- అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పలువురు రాష్ట్ర ప్రముఖులు రాక....
- ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా ఉన్నతాధికారులను ఆహ్వానించనున్న కమిటీ......
- ఆవిష్కరణ అనంతరం జిల్లా మాలల ఆత్మీయ సమ్మేళన సభ....

అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుపై నిర్ణయం

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పలువురు రాష్ట్ర ప్రముఖులు రాక



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :మండల పరిధిలోని తేగడ వై జంక్షన్ వద్ద త్వరలో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణ మూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి తెలిపారు. ఈ మేరకు సోమవారం నాడు మండల కేంద్రంలోని శ్రీనివాస కళ్యాణం మండపంలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో దళితరత్న, మహానాడు రాష్ట్ర నాయకులు తడికల లాలయ్య అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సమావేశంలో తోటమల్ల రమణమూర్తి, ఎడెల్లి గణపతి మాట్లాడుతూ మండల మాల మహానాడు ప్రముఖ సీనియర్ నాయకులు తడికల లాలయ్య, కొంగూరు నరసింహారావు( రిటైర్డ్ ఉపాధ్యాయులు), కొంగూరు రమణారావు, దొడ్డ ప్రభుదాస్ మోతుకూరి వెంకటేశ్వర్లు, మండల గౌరవాధ్యక్షులు మోతుకూరి ప్రభాకర్ రావు సలహాలు సూచనలతో మండల పరిధిలోని తేగడ వై జంక్షన్ వద్ద అంబేద్కర్ కాంస్య విగ్రహం త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు, దీనికిగాను విగ్రహావిష్కరణ కమిటీ, ఆహ్వాన కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో జరగబోయే అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పలు జిల్లాల నాయకులు, జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన మాలమహానాడు నాయకులు హాజరుకానున్నట్లు వెల్లడించారు.అంబేద్కర్ విగ్రహావిష్కరణ అనంతరం జిల్లా మాలల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్టు తెలిపారు.ఈ సమావేశంలో డివిజన్ నాయకులు నిట్ట అబ్బులు, రూంజా సుమన్, కొంగూరు సత్యనారాయణ, ఇప్పా ప్రభుదాసు, చీదరగడ్డ రవి, కొంగూరు శ్యామసుందర్, జెట్టి వెంకటేశ్వర్లు, తోకల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట గడ్డపై గులాబీ గర్జన దగా కోరు కాంగ్రెస్‌కు చరమగీతం పాడుదాం

అధికార పార్టీ కనుసన్నల్లో అధికారులు

ఖబర్దార్ ఎవరినీ వదలం!

సీతారామ సాగరం కేసీఆర్ సంకల్పం

.... విలేకరుల సమావేశంలో ఉప్పల వెంకటరమణ నిప్పులు



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల క్షేత్రంలో రాజకీయం రణరంగంగా మారింది. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు అధికార మదంతో ప్రతిపక్షాలను అణచివేయాలని చూస్తోందని బిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జి ఉప్పల వెంకటరమణ నిప్పులు చెరిగారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టడమే కాకుండా, అధికార పార్టీకి తొత్తులుగా మారుతున్న అధికారులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. "అబద్ధం అంటేనే రేవంత్ రెడ్డి, దగా అంటేనే కాంగ్రెస్ అంటూ ఉప్పల వెంకటరమణ విమర్శనాస్త్రాలు సంధించారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు అని చెప్పి ప్రజలను మభ్యపెట్టిన కాంగ్రెస్, నేడు ఉచిత బస్సు తప్ప మరేదీ అమలు చేయలేక చేతులెత్తేసిందని ఎద్దేవా చేశారు. వృద్ధులకు 4 వేలు, రైతుబంధు 15 వేలు, కల్యాణ లక్ష్మికి తులం బంగారం అంటూ ఇచ్చిన హామీలన్నీ బుట్టదాఖలయ్యాయని విమర్శించారు. గ్యారెంటీ కార్డులను దాచుకోమన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇప్పుడు ఆ కార్డులను ఎక్కడ దాచుకోవాలో చెప్పాలి?" అని ఆయన ప్రశ్నించారు.75 ఏళ్ల కాలంలో ఎందరో మంత్రులు, ఎమ్మెల్యేలు వచ్చినా అశ్వారావుపేటకు ఏ ప్రాజెక్టు నుండి కూడా చుక్క నీరు తీసుకురాలేదని, కానీ కేసీఆర్ గోదావరి జలాలను ఒడిసి పట్టి సీతారామ ప్రాజెక్టును డిజైన్ చేశారని గుర్తు చేశారు. సాక్షాత్తు వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇంటి ముందు నిలబడితే సీతారామ కాలువ కనిపిస్తుందని, అది బిఆర్ఎస్ చేసిన అభివృద్ధికి నిదర్శనమని వారు ధీమా వ్యక్తం చేశారు. అశ్వారావుపేటలో అధికారులు అధికార పార్టీ అనుచరులుగా వ్యవహరిస్తున్నారని వెంకటరమణ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 20వ వార్డు అభ్యర్థి మీరాబాయి ఇంటిపై పోలీసులు, ఎక్సైజ్ అధికారులు దాడులు చేయడం ముమ్మాటికీ కక్ష సాధింపు చర్యేనని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 9 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ నామినేషన్ పత్రాలలో తేడాలు ఉన్నాయని, ఫిర్యాదు చేశామని, స్థానిక అధికారులు పట్టించుకోకపోతే, జిల్లా స్థాయిలో కూడా ఫిర్యాదులు ఇచ్చామని వారు తెలిపారు. కలెక్టర్ సైతం ఫోన్లు లిఫ్ట్ చేయడం లేదని, మా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోన్ చేసినా స్పందన లేదని వారు తెలిపారు. రేపు రాబోయేది మా ప్రభుత్వమేనని, ప్రజా క్షేత్రంలో మిమ్మల్ని నిలదీస్తామని, చట్టపరమైన చర్యలు తప్పవని వారు అధికారులను హెచ్చరించారుఅశ్వారావుపేట అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. గతంలో అధికారంలో ఉండగానే రూ.36 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని, గెలిచిన వెంటనే మిగిలిన పనులు పూర్తి చేస్తామని వారు హామీ ఇచ్చారు.పట్టణాన్ని ఎల్ఈడీ వెలుగులతో నింపుతామని, డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తామని చెప్పారు.ముఖ్యంగా పట్టణ ప్రజలను వేధిస్తున్న కోతుల బెడదను, మున్సిపల్ పీఠం దక్కించుకున్న 100 రోజుల్లోనే శాశ్వతంగా పరిష్కరిస్తామని, రాజ్యాంగబద్ధంగా కోతులను బంధించి అడవుల్లో విడిచిపెడతామని హామీ ఇచ్చారు.మూడవ తేదీన అభ్యర్థుల బీ-ఫారమ్స్ సమర్పించే ముందు, అశ్వారావుపేటలో గుంతలమయంగా మారిన రింగ్ రోడ్డు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి కాంగ్రెస్ పాలనలోని వైఫల్యాలను ఎండగడతామని ఆయన వెల్లడించారు. అబద్ధాలు చెప్పే హస్తం పార్టీకి ప్రజలు సరైన రీతిలో బుద్ధి




చెప్పాలని, నిరంతరం అభివృద్ధిని కాంక్షించే టిఆర్ఎస్ పార్టీని మున్సిపల్ ఎన్నికలలో అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, సత్యవరపు సంపూర్ణ, ఉపాధ్యాయుల సూర్యప్రకాశ్రావు, సంక ప్రసాద్, మందపాటి రాజమోహన్ రెడ్డి, కాసాని చంద్రమోహన్, చైర్పర్సన్ అభ్యర్థి కాసాని నాగ శేష పద్మ, వగెల పూజ, అంకోలు విషయం వెంకటేశ్వరరావు, జూపల్లి రమణ రావు, పద్మజ, సున్నం నాగమణి, జుజ్జారపు శ్రీరామ్మూర్తి, పాలవలస జీవన్ రావు, నారం రాజశేఖర్, నార్లపాటి శ్రీను, కట్రం స్వామి దొర, ఊకే సుమలత, ఆసిఫ్, తగరం జగన్నాథం, వివిధ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాదచారుల భద్రతే లక్ష్యంగా రాయదుర్గం..టీ హబ్ స్కైవాక్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ ఐటీ కారిడార్‌లో పాదచారుల భద్రతను మెరుగుపరచడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించడమే లక్ష్యంగా రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి టీ హబ్ వరకు తొలి దశ స్కైవాక్ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ నేతృత్వంలో అధికారుల బృందం క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించింది. ఐకియా ఫ్లైఓవర్, ఐసీఐఎల్ మీదుగా టీ హబ్ వరకు నిర్మించనున్న ఈ స్కైవాక్ పూర్తయితే ట్రాఫిక్ రద్దీ సుమారు 30 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. తొలి దశలో 500 మీటర్ల స్కైవాక్‌తో పాటు టీ హబ్ నుంచి మైండ్ స్పేస్ సీ-గేట్ వరకు 400 మీటర్ల అండర్‌పాస్ నిర్మాణానికి కూడా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టును ఎస్సీఎస్సీ సహకారంతో వివిధ సంస్థల భాగస్వామ్యంతో చేపట్టనుండగా, జీహెచ్ఎంసీ, టీజీఐఐసీ, ఐఏఎల్‌ఏ ఆధ్వర్యంలో పనుల పురోగతిని పర్యవేక్షించనున్నారు.

## గత ప్రభుత్వంలో ఇక్కడ పాలకులు చేసినది ఏమీ లేదు... శూన్యం...

ఒక్క సీసీ రోడ్డు వేసి అభివృద్ధిగా చెప్పుకుంటున్న గత పాలకులు...

పువ్వాడ గ్రామం సర్పంచ్.. ఎస్.కె సిద్దిక్...



ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం (లోకల్ గైడ్) :-ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం. పరిధిలో పువ్వాడ గ్రామం లో గత ఐదు సంవత్సరాల నుంచి టిఆర్ఎస్ ప్రభుత్వం చేసినది ఏమీ లేదు.. ప్రజలు గత ప్రభుత్వములో ప్రజలు చాలా కష్టాలకు గురి అయినారు..కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తూ... అందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్లలతో మొదలు పెడుతూ రెండు కోట్ల 65 లక్షల సిసి రోడ్లు తీసుకొని రావటం జరిగినది..ఇంకా మిగిలిన కొన్ని అభివృద్ధి కార్యక్రమములు విడతల వారీగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయబడుతుంది.. వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు అభివృద్ధి.. చేయబడుతున్నది.. గ్రామం లో ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తామని ప్రజలకు మా మీద మా ప్రభుత్వం మీద నమ్మకం ఉన్నది..పువ్వాడ నగర గ్రామ పంచాయతీ ప్రజల నుంచి ఈ ప్రభుత్వంనికి గ్రామ ప్రజలలో మంచి ఆదరణ ఉన్నది అని.. గ్రామ సర్పంచిగా ఎస్.కె సిద్దిక్ సంతోషం వ్యక్తం చేశారు..తుమ్మల యుగంధర్ అన్నకు కూడా నా కృతజ్ఞతలు తెలియపరుస్తున్నాను.. సంతోషం వ్యక్త పరిచినారు...

## మియాపూర్‌లో అర్ధరాత్రి దోపిడీ

యువకుడిపై దాడి, మొబైల్ ఫోన్ లాక్కెళ్లిన దుండగులు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ మెట్రో స్టేషన్ సమీపంలో అర్ధరాత్రి ఓ యువకుడిపై దోపిడీ జరిగింది. 2026 జనవరి 29, 30 మధ్య రాత్రి 12:30 గంటల సమయంలో ఆల్విన్ 'ఎక్స్' రోడ్ నుంచి ఇంటికి వెళ్తున్న బాధితుడిని ముగ్గురు వ్యక్తులు బ్లాక్ యాక్టివా స్కూటర్‌పై వచ్చి అడ్డగించారు. ఇద్దరు చేతులు పట్టుకోగా, మరో వ్యక్తి రాయితో దాడి చేసి వివో వై 18ఈ మొబైల్ ఫోన్ ను లాక్కుని పరారయ్యారు. ఈ ఘటనలో బాధితుడికి ముఖంపై రక్తస్రావ గాయం కాగా, తులసీ నగర్‌లోని ప్రసాద్ హాస్పిటల్‌లో చికిత్స పొందారు. నిందితులను గుర్తించగలనని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బెల్లంపల్లి మున్సిపాలిటీలో 2విత్ డ్రాలు




బెల్లంపల్లి (లోకల్ గైడ్)మున్సిపల్ ఎలక్షన్ ప్రక్రియలో భాగంగా 2,6వవార్డుల నుండి ఇద్దరు అభ్యర్థులు బిఆర్ఎస్ పార్టీ నుండి నామినేషన్లు దాఖలు చేసినట్లు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి తెలిపారు.2వ వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థి భాస్కరి శ్రీలత,19వ వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థి నశ్రీన్ మహమ్మద్ లు విత్ డ్రా చేసుకున్నారని బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

# కేసీఆర్ ను కలిసిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్) సిట్ విచారణ అనంతరం నందినగర్ లోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కేసీఆర్ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాట్లాడుతూ... సిట్ విచారణ కేవలం కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్ష సాధింపు చర్యనేనని,దానిలో ఎటువంటి వస్తాములేదని కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలలో లబ్ధి కొరకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.

## షాద్‌నగర్ టౌన్ లెవెల్ చెస్ టోర్నమెంట్ 2026

ఫిబ్రవరి 8 నా ఇండియన్ హైట్స్ పాఠశాల ప్రాంగణంలో నిర్వహణ

బాలబాలికల ప్రతిభకు .... షాద్‌నగర్ టౌన్ లెవెల్ చెస్ టోర్నమెంట్ వేదిక.




( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్‌నగర్ పట్టణంలో ఈ నెల ఫిబ్రవరి 8వ తేదీన ఇండియన్ హైట్స్ పాఠశాలలో టౌన్ లెవెల్ చెస్ టోర్నమెంట్ 2026 పాఠశాల ప్రిన్సిపల్ విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విశ్వేశ్వర్ మాట్లాడుతూడ చదరంగం క్రీడపై ఆసక్తి ఉన్న చిన్నారులు, యువ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను వెలుగులోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ టోర్నమెంట్‌లో అండర్ 08, 10, 12, 14, 16 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయగా, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.ఆసక్తి గల చెస్ క్రీడాకారులు ముందస్తుగా తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా చివరి తేదీ ఫిబ్రవరి 6 వరకే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలు మరియు రిజిస్ట్రేషన్ కోసం 9133344664, 9346843126 నంబర్‌ను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.ఈ పోటీలు విద్యార్థుల్లో మేధస్సు వికాసానికి, క్రమశిక్షణకు, నిర్ణయాత్మక శక్తి పెంపొందించడానికి ఎంతో దోహదపడతాయని, షాద్‌నగర్‌లో చెస్ క్రీడకు కొత్త ఉత్సాహం తీసుకొస్తాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పేదింటి చదువుల తల్లికి అండగా నిలిచిన డా.శ్రీ తుమ్మల యుగంధర్




ఖమ్మం: లోకల్ గైడ్:మట్టిలో మాణిక్యం అంటారు,అలాంటి ఒక విద్యకుసుమానికి బాసటగా నిలిచారు తుమ్మల యుగంధర్ గారు,ఈరోజు ఉదయం క్యాంపు కార్యాలయంలో ఒక అరుదైన సంఘటన చోటు చేసుకుంది, యుగంధర్ అన్నని కలిస్తే నా సమస్య తీరుతుందని భావించింది, ఆర్థిక సమస్యతో ఉన్న తను ఉన్నత స్థానంలో చేరుకోవాలని పట్టుదలతో ఉన్నా.ఆర్థిక సమస్య భారం కాకూడదని అనుకున్నది,తుమ్మల యుగంధర్ అన్నని కలిసి తన పరిస్థితిని వివరించింది,తనకి ఒక ప్రైవేటు డిప్లొమా కాలేజిలో సీటు కావాలని ప్రాధేయపడింది,వెంటనే చలించిపోయిన తుమ్మల యుగంధర్ గారు ఖమ్మంలో ఉన్న ఒక ప్రముఖ విద్యాసంస్థతో మాట్లాడి సిటుని ఇప్పించడం జరిగింది,ఈ సందర్భంగా యుగంధర్ గారు భవిష్యత్తులో ఏ అవసరం కావాలన్న తనని సంప్రదించాలని ఆ విద్యార్థినికి చెప్పారు, భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని ఆ చిన్నారిని దీవించారు,దీంతో ఆ విద్యార్థిని తుమ్మల యుగంధర్ గారికి కృతజ్ఞతలు తెలపడం జరిగిందిలి

## డ్వాక్రా భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ ఎం శ్రీను నాయక్

డ్వాక్రా భవనం మంజూరు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న కు

దేవుని బండ తండా మహిళలంతా రుణపడి ఉంటరూ

మాట ఇచ్చిన విధంగా దేవుని బండ తండ గ్రామపంచాయతీకి

త్వరలో సిసి రోడ్లు వేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే శంకరన్న



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్నగర్ నియోజకవర్గం ఫరూక్నగర్ మండలం లో ఉన్నటువంటి దేవుని బండ తండ గ్రామపంచాయతీకి మహిళల సంక్షేమం కోసం మహిళా సంఘం కోసం మంజూరు అయిన డ్వాక్రా భవనానికి దేవునిబండ తండ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎం శ్రీను నాయక్ భూమి పూజ చేశారు డ్వాక్రా భవనం మంజూరు చేసిన గౌరవనీయులు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ షాద్నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే శంకరన్న కు దేవుని బండ తాండ ప్రజలంతా రుణపడి ఉంటామని గ్రామ సర్పంచ్ ఎం శ్రీను అన్నారు అదేవిధంగా అతి త్వరలో మన తాండ ను దృష్టిలో పెట్టుకొని మాట ఇచ్చిన ప్రకారం సిసి రోడ్లు కూడా వేయిస్తానని ఎమ్మెల్యే అన్నారు. అని ఆయన తెలిపారు తాండ ప్రజలంతా ఐక్యమత్యంతో ఉండి అందరూ కలిసిమెలిసి మన గ్రామ పంచాయతీని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్యామ్ లాల్ అంగన్వాడీ టీచర్ సుమతి బాదావత్ శంకర్ రూప్లా నాయక్ రమేష్ మంగమ్మ సురేష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# మౌలిక వసతులకు బడ్జెట్‌లో పెద్దపీట సిమెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ హర్షం





కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 02 (లోకల్ గైడ్ ప్రతినిధి)ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'వికసిత్ భారత్ 2047', 'ఆత్మనిర్భరత' విజన్ స్ఫూర్తితో ప్రజల ఆకాంక్షలు, సమగ్ర వృద్ధిని సమతుల్యం చేస్తూ 2026-27 కేంద్ర బడ్జెట్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడాన్ని సిమెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. గడిచిన 12 ఏళ్లుగా భారతదేశం అనుసరిస్తున్న క్రమశిక్షణతో కూడిన ఆర్థిక విధానాలు, స్థిరమైన వృద్ధి, నియంత్రణలో ఉన్న ద్రవ్యోల్బణం దేశ ఆర్థిక పథాన్ని పటిష్టం చేశాయని ఈ బడ్జెట్ నొక్కి చెప్పింది. ఇది సిమెంట్ వంటి మౌలిక సదుపాయాల అనుబంధ రంగాలకు బలమైన డిమాండ్‌ను కల్పిస్తోంది. ఈ సందర్భంగా సిమెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్థ్ జిందాల్ మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనకు ఇచ్చే ప్రాధాన్యతలో భాగంగా ప్రభుత్వ మూలధన వ్యయాన్ని గత ఆర్థిక ఏడాది (2025-26) లో ఉన్న రూ.11.2 లక్షల కోట్ల నుంచి రూ.12.2 లక్షల కోట్లకు పెంచారన్నారు. నగరాల అభివృద్ధికి ఐదు లక్షల కంటే ఎక్కువ జనాభా కలిగిన టైర్ 2, టైర్ 3 నగరాలపై ప్రత్యేక దృష్టిసారించారన్నారు. ఒక్కో నగర ఆర్థిక ప్రాంతానికి ఐదేళ్ల కాలానికి రూ.5,000 కోట్ల కేటాయింపులు జరిగాయన్నారు. ఈ నిర్ణయాల వల్ల గృహనిర్మాణం, రవాణా, పట్టణ సేవల రంగాలలో నిర్మాణ కార్యకలాపాలు వేగవంతం అవుతాయన్నారు. ఇది దేశవ్యాప్తంగా సిమెంట్ వినియోగాన్ని పెంచడమే కాకుండా, సిమెంట్ పరిశ్రమకు దీర్ఘకాలిక భరోసానిస్తుందని తెలిపారు. బడ్జెట్‌లో ప్రకటించిన లాజిస్టిక్స్, కనెక్టివిటీ చర్యలు సిమెంట్ పరిశ్రమకు అత్యంత కీలకమన్నారు. ఈ క్రింది నిర్ణయాలు రవాణా సామర్థ్యాన్ని పెంచడంలో, ఖర్చులను తగ్గించడంలో సహాయపడతాయని తెలిపారు. సరుకు రవాణా కోసం ప్రత్యేక రైల్వే కారిడార్ల ఏర్పాటు, రాబోయే ఐదేళ్లలో 20 అదనపు జాతీయ జలమార్గాలను అందుబాటులోకి తీసుకురావడం, జలమార్గాలు, తీరప్రాంత షిప్పింగ్ వాటాను ప్రస్తుతం ఉన్న ఆరు శాతం నుంచి 2047 నాటికి 12 శాతానికి పెంచడానికి ప్రత్యేక పథకం, ఓడల మరమ్మత్తు వ్యవస్థల అభివృద్ధి ద్వారా మల్టీమోడల్ రవాణా సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ఇది సిమెంట్ రంగం కాలుష్యం తగ్గించడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఏడు హై-స్పీడ్ రైల్ కారిడార్లను 'గ్రోత్ కారిడార్ల'గా ప్రకటించడం వల్ల ప్రాంతీయ అభివృద్ధి, నిర్మాణ రంగంలో డిమాండ్ పెరుగుతుందన్నారు. భారతదేశం 'వికసిత్ భారత్' దిశగా పయనిస్తున్న తరుణంలో ఈ బడ్జెట్‌లో పేర్కొన్న మూడు 'కర్తవ్యాలు' దేశ ఆర్థిక వృద్ధికి, సామర్థ్య పెంపునకు, సమగ్ర పురోగతికి స్పష్టమైన మార్గాన్ని చూపాయన్నారు. తయారీ రంగం పోటీతత్వం, పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల ఆధునీకరణపై ఈ బడ్జెట్ చూపుతున్న శ్రద్ధను అభినందించారు. 350 పైగా సంస్కరణలు ఉన్నాయని తెలిపారు. జీఎస్టీ సరళీకరణ, లేబర్ కోడ్‌లు, క్వాలిటీ కంట్రోల్ హేతుబద్ధీకరణ, రాష్ట్రాలతో సమన్వయం చేస్తూ తీసుకువచ్చిన డీరెగ్యులేషన్ సంస్కరణలు పరిశ్రమకు ఎంతో మేలు చేస్తాయన్నారు. యువశక్తికి ప్రాధాన్యత ఇవ్వడం 'ఆత్మనిర్భరత' కింద దేశీయ తయారీ సామర్థ్యాన్ని పెంచడం వల్ల సిమెంట్ వంటి భారీ మూలధన పెట్టుబడితో కూడిన రంగాలకు పెట్టుబడి వాతావరణం మెరుగుపడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సిమెంట్మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ రాఘవ్‌పత్ సింఘానియా మాట్లాడుతూసిమెంట్ వంటి ఉద్గారాలు ఎక్కువగా వెలువడే పరిశ్రమల కోసం బడ్జెట్‌లో రూ.20,000 కోట్ల వ్యయాన్ని కేటాయించారన్నారు. ఇది భారత పారిశ్రామిక రంగంలో డీకార్బనైజేషన్ (కర్బన ఉద్గారాల తగ్గింపు) దిశగా ఒక విప్లవాత్మక మార్పు అన్నారు. సిమెంట్ రంగం భారీ స్థాయిలో ఉద్గారాలను తగ్గించడానికి ఇది ఒక శక్తివంతమైన సాధనమన్నారు. ఈ నిధులు సాంకేతిక, వ్యయపరమైన సవాళ్లను అధిగమించడానికి తోడ్పడతాయన్నారు. 2070 నాటికి 'నెట్ జీరో' చేరుకోవాలన్న భారత ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా, దేశ మౌలిక అవసరాలను తీరుస్తూనే పర్యావరణాన్ని రక్షించడానికి సిమెంట్ పరిశ్రమ కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం మౌలిక సదుపాయాలపై చూపుతున్న నిరంతర ఆసక్తి ఉపాధి కల్పనకు, ప్రాంతీయ అభివృద్ధికి, సప్లయ్ చైన్ బలోపేతానికి ఎంతో కీలకమన్నారు. సిమెంట్ తయారీ కేంద్రాలు ఆయా ప్రాంతాలలో ఆర్థిక చోదక శక్తులుగా ఉంటూ నిర్మాణం, లాజిస్టిక్స్ వంటి అనుబంధ రంగాలలో జీవనోపాధిని మెరుగుపరుస్తున్నాయని తెలిపారు. టైర్ 2, టైర్ 3 నగరాలపై దృష్టి, సిటీ ఎకనామిక్ రీజియన్ల ఏర్పాటు సిమెంట్ రంగానికి కొత్త ఊపిరి పోస్తాయన్నారు. పర్యాటక సౌకర్యాలు, వారసత్వ సంపద, బౌద్ధ సర్క్యూట్లు, 'పూర్వోదయ' పథకం కింద ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కేటాయించిన నిధులు నిర్మాణ రంగ కార్యకలాపాలను విస్తరింపజేస్తాయని తెలిపారు. జిల్లా ఆసుపత్రులలో ఎమర్జెన్సీ, ట్రామా కేర్ మౌలిక సదుపాయాల బలోపేతం వంటి నిర్ణయాలు సిమెంట్ రంగం సామాజిక పాత్రను నొక్కి చెబుతున్నాయన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ద్రవ్య లోటును జీడీపీలో 4.3 శాతం వద్ద అంచనా వేస్తూ ప్రభుత్వం పాటిస్తున్న ఆర్థిక క్రమశిక్షణను సానుకూలంగా చూస్తున్నామన్నారు.

## ఘనంగా మున్సిపల్ కోశాధికారి చింత సాయి తేజశ్వర్ పుట్టినరోజు వేడుకలు

శాలువాతో సన్మానించిన శుభాకాంక్షలు తెలియజేసిన.

కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడుజండగూడెంసుదర్శన్ గౌడ్,కర్రోళ్ల సురేందర్



లోకల్ గైడ్ కొత్తూరు.:చింత సాయి తేజేశ్వర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజశ్వర్ జన్మదిన సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, షాద్ నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, చిలక మర్రి నరసింహ హాజరై పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ..మున్సిపాలిటీ అభివృద్ధిలో మరియు పార్టీ బలోపేతంలో సాయి తేజేశ్వర్ పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు.నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనే సాయి తేజేశ్వర్ కు యువతలో మంచి ఆదరణ ఉందన్నారు.భవిష్యత్తు లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో హాసన్,కుమ్మరి అంజయ్య,వడ్ల రమేష్,తోట మహిపాల్, చిలకమర్తి విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులకు నిబంధనల ప్రకా రం గుర్తులను కేటాయించాలి

అదనపు కలెక్టర్ శ్రీను




నారాయణపేట ఫిబ్రవరి 2:లోకల్ గైడ్ :మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తులు కేటాయించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు మందిరంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్స్ ముద్రణపై రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. నామినేషన్ల విత్ డ్రా అనంతరం వివిధ రాజకీయ పార్టీల తరపున, స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచిన వారికి ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి ఆయా గుర్తులను కేటాయించాల్సి ఉంటుందన్నారు. వార్డుల వారీగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వివరాలతో కూడిన బ్యాలెట్ పేపర్ ల ముద్రణ విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఫైనల్ ప్రూఫ్ రీడింగ్ అనంతరం రిటర్నింగ్ అధికారులు బ్యాలెట్ పేపర్స్ ముద్రణ చేయించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే వారందరికీ పోస్టల్ బ్యాలెట్స్ అవకాశం కల్పించడం జరుగుతుందని, నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిటర్నింగ్ అధికారులందరూ హ్యాండ్ బుక్కును క్షుణ్ణంగా అధ్యయనం చేసి అందులోని నిబంధనల ప్రకారం ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వర్తించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో నాలుగు మున్సి పాలిటీల కమిషనర్లు గోల్కొండ నర్సయ్య, శ్రీ రాములు, నాగరాజ్, శ్రీకాంత్, ఎన్నికల నోడల్ అధికారులు, శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# "పదేళ్లు పత్తాలేరు.. ఇప్పుడొచ్చి దండాలు పెడుతున్నారా



( ఖమ్మం లోకల్ గైడ్)- పేదోళ్లకు రేషన్ కార్డు ఇవ్వనోళ్ళు ఓట్లడిగేందుకు ఏ ముఖం పెట్టుకొస్తున్నారు- మిమ్మల్ని ముంచింది 'కారు' సర్కారు.. గట్టెక్కించేది 'హస్తం' ప్రభుత్వమే!- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరులో గులాబీ నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు!ఏదులాపురం మున్సిపాలిటీ : "పదేళ్ల పాటు ప్రజలను గాలికొదిలేసి.. ఇవాళ ఎన్నికలు రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న నాయకులను నమ్ముదామా? పేదోడికి ఓ రేషన్ కార్డు ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్లీ ఓట్లు వేయాలా?" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గులాబీ నేతలపై విరుచుకుపడ్డారు. సోమవారం ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2, 22, 23, 24, 26, 27వ వార్డుల్లో నిర్వహించిన రోడ్ షోల్లో ఆయన ప్రసంగం ఆద్యంతం వాడివేడిగా సాగింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

### గాలి మోటార్ల నాయకులకు.. గల్లీ కష్టాలేం తెలుసు

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తనదైన శైలిలో సెటైర్లు వేశారు.



"నాడు ఫామ్ హౌస్‌లకే పరిమితమై, గాలి మోటార్లలో తిరిగిన నాయకులకు.. ఈ గల్లీల్లో డ్రైనేజీలు పొంగుతుంటే, ఇళ్లు మునుగుతుంటే ఏనాడైనా కనిపించాయా?" అని నిలదీశారు. రాజీవ్ గృహకల్ప వాసులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని వారు, ఇవాళ ఎన్నికల కోసం కొత్త నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చి ఆకలి తీర్చామని, అది కాంగ్రెస్ మార్కు పాలన అని చెప్పారు.

### ముంపు కష్టాలకు 'రిటైనింగ్' చెక్!

"మాట ఇస్తే మడమ తిప్పే అలవాటు తనకు లేదన్నారు... జూన్ కల్లా కరకట్ట పూర్తి చేసి మీ ముంపు కష్టాలు తీర్చి తీరుతా" అని మంత్రి మరోమారు హామీ ఇచ్చారు. రూ. 690 కోట్లతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ ఏదులాపురానికి రక్షణ కవచంలా మారుతుందని, రాజీవ్ గృహకల్ప ఇళ్లకు కొత్త హంగులు అద్దడంతో పాటు ప్రతి ఇంటికీ నల్లా నీరు ఇచ్చే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కలిపి సుమారు రూ.308 కోట్లతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, ఏదులాపురాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకే ఓటేయాలని, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పొంగులేటి పిలుపునిచ్చారు.

## మాజీ ప్రధాని షేక్ హసీనాకు పదేళ్ల జైలు శిక్ష



ఢాకా : రెండు అవినీతి కేసుల్లో బంగ్లాదేశ్ కోర్టు సోమవారం బహిష్కృత ప్రధాని షేక్ హసీనాకు పదేళ్ల జైలు శిక్ష విధించింది. రెండు కేసుల్లో ఐదేళ్ల చొప్పున మొత్తం పదేళ్లు శిక్ష విధిస్తున్నట్లు ఢాకా ప్రత్యేక జడ్జీల కోర్టు -4 జడ్జి రబియుల్ఆలం ఈ ఉత్తర్వులను జారీ చేసినట్లు ప్రభుత్వ మీడియా తెలిపింది. పూర్బాచల్‌లోని రజక్ న్యూటౌన్ ప్రాజెక్టుకి సంబంధించి ప్లాట్ల కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై హసీనా, ఆమె మేనల్లుడు రద్వాన్ ముజిబ్ సిద్ధిక్, ఆమె మేనకోడళ్లు తులిప్ రిజ్వానా సిద్ధిక్, అజ్మినా సిద్ధిక్ మరియు ఇతరులకు కోర్టు శిక్ష విధించింది. తీర్పు మధ్యాహ్నం 12.30గంటలకు వెలువడింది. తులిప్ సిద్ధిక్‌కి రెండు కేసుల్లోనూ చెరో రెండేళ్లు కలిపి నాలుగేళ్లు, రద్వాన్ ముజిబ్ సిద్ధిక్, అజ్మిన్ సిద్ధిక్‌లకు రెండు కేసుల్లోనూ చెరో ఏడేళ్లు శిక్ష విధించింది. ఈ కేసులో కోర్టు ఎదుట లంగిపోయిన నిందితుడు, రజక్ సభ్యుడు మొహమ్మద్ కుర్షీద్ అలంకి రెండు కేసుల్లోనూ ఏడాది పాటు మొత్తంగా రెండేళ్లు శిక్ష విధిస్తున్నట్లు తెలిపింది. అలాగే దోషులందరికీ ఒక్కొక్కరికీ రూ.లక్ష జరిమానా విధించింది. జరిమానా చెల్లించని వారికి అదనంగా ఆరునెలల జైలుశిక్ష విధించాలని ఆదేశించింది. పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగడంతో గతేడాది ఆగస్ట్5న బంగ్లాదేశ్ నుండి పారిపోయిన షేక్ హసీనా ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. ఆమెను పరారైన వ్యక్తిగా కోర్టు గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. హసీనా రూ.10లక్షలవిలువైన రెండుప్లాట్ల కేటాయింపుల్లో ఆమె అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు అవినీతి నిరోధక శాఖ (ఏసిసి) కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే.

## చీరపైనే ఫోకస్.. ఇలాంటి ప్రశ్నలు వారిని అడుగుతారా
### - మంత్రి నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ : దేశ ఆర్థిక ముఖ చిత్రాన్ని ఆవిష్కరించే కేంద్ర బడ్జెట్ ప్రసంగం కంటే, తన వస్త్రధారణపై సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అనంతరం ఈ విషయమై ఆమె ఘాటుగా స్పందించారు. ప్రతి సంవత్సరం బడ్జెట్ రోజు తాను ఏ చీర ధరించబోతున్నాననే ప్రశ్నలు తనకు ఒత్తిడిగా మారుతున్నాయని మంత్రి నిర్మలా ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు 'ఎందుకు ఇలా ప్రశ్నలతో వేధిస్తున్నారు ? అని అడిగారు. " ప్రతి ఏటా బడ్జెట్ సమయంలో నేను ఎలాంటి చీర ధరించాను అనే అంశంపైనే ఎక్కువ ఫోకస్ పెడుతున్నారు. అదే ఒక పురుష మంత్రి బడ్జెట్ ను ప్రవేశపెడితే.. ఆయన వేసుకున్న సూట్ గురించో, బట్టల గురించో చర్చ జరుగుతుందా ? ఇలాంటి ప్రశ్నలు వారిని అడుగుతారా ? " అంటూ ఆమె సూటిగా ప్రశ్నించారు. దేశాభివృద్ధికి సంబంధించిన ఆర్థిక విధానాలు, పన్ను సంస్కరణలు, కేటాయింపులపై లోతైన చర్చ జరగాల్సిన సమయంలో.. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మహిళా మంత్రి ధరించే దుస్తులపై దృష్టి సారించడం సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు.

## 2027 జనగణనలో కుల నమోదుపై పిల్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు




న్యూఢిల్లీ : 2027 జనగణనలో పౌరుల కులాన్ని నమోదు చేసేందుకు అనుసరించే ప్రక్రియను ప్రశ్నిస్తూ దాఖలైన ప్రజాప్రయోజనవ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు సోమవారం కొట్టివేసింది. పిటిషన్‌దారు, విద్యావేత్త ఆకాష్ గోయల్ పిల్‌లో చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని కేంద్రాన్ని, భారత రిజిస్ట్రార్ జనరల్ మరియు సెన్సస్ కమిషనర్ కార్యాలయాన్ని ఆదేశించింది. కుల సమాచారాన్ని గుర్తించడానికి "ముందుగా నిర్ణయించిన డేటా" లేదని ధర్మాసనం తెలిపింది. "ఈ ప్రక్రియ జనాభా గణన చట్టం 1958, మరియు 1990 రూపొందించిన నిబంధనల ప్రకారం నియంత్రించబడుతుంది. జనగణన కార్యకలాపాల విధానాలు, పద్ధతులను నిర్ణయించడానికి సంబంధిత అధికారులకు అధికారం ఇస్తుంది" అని ధర్మాసనం పేర్కొంది. లీగల్ నోటీసు మరియు పిటిషన్‌లో లేవనెత్తిన సూచనలను అధికారులు పరిగణనలోకి తీసుకోవచ్చని మరియు పిల్‌ను కొట్టివేయవచ్చని ధర్మాసనం పేర్కొంది. పౌరుల కుల సమాచారాన్ని నమోదు చేయడానికి, వర్గీకరించడానికి మరియు ధృవీకరించడానికి వినియోగించే పారదర్శక ప్రశ్నాపత్రాన్ని పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ముక్తా గుప్తా కోరారు. కులగణన ఎస్‌సి,ఎస్‌టి వర్గాలను దాటి ఉందని అంగీకరించినప్పటికీ, పౌరుల కుల గుర్తింపును నమోదు చేసే ప్రామాణిక విధానాన్ని జనగణన కార్యాలయం వెల్లడించలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. 2027 జనగణన అధికారికంగా 16వ జాతీయ జనగణన. 1931 తర్వాత సమగ్ర కుల గణనను చేర్చిన మొదటి జనగణన, దేశంలో మొట్టమొదటి పూర్తి డిజిటల్ జనగణన కానుంది.

## హింసను ప్రేరేపించటానికి వైసిపి కుట్రలు పన్నుతోంది




అమరావతి : రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైసిపి కుట్రలు పన్నుతోందని టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు ఆరోపించారు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని, అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రాష్ట్ర మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో ముఖ్యమంత్రి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైసిపి అడ్డంగా దొరికిపోయిందని, రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీని చీదరించుకుంటున్నారని అన్నారు. చేసిన పాపాలను దారిమళ్లించాలనేది వైసిపి కుట్ర అని నిప్పులుచెరిగారు. పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా అని అన్నారు. అది వైసిపి నేతలకు నచ్చడం లేదని, అందుకే అడ్డుకునేందుకు కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతామన్నారు. టిడిపి కార్యకర్తలు సంయమనం పాటించేలా మంత్రులు, నేతలు బాధ్యత తీసుకోవాలని కోరారు. కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వైసిపి ట్రాప్‌లో పడొద్దు అని సూచించారు. అలా జరగకుండా పార్టీ నేతలు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైసిపి పుట్టిందనీ, ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదు అని చంద్రబాబు అన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీలో " పైసా వసూల్ " రాజాలు

అత్తాపూర్ సర్కిల్లో శానిటేషన్ వర్కర్ అక్రమ వసూళ్ల దందా
నెల మామూళ్లు ఇస్తే ఒకే ...
లేదంటే బండిలో సామాగ్రీ వేసుడే
చెప్పినట్టు వినకుంటే ఫుట్పాత్ వ్యాపారులకు భారీగా జరిమాణాలు విధించుడే
గతంలో ఫుట్ పాత్ వ్యాపారీ వద్ద బలవంతపు వసూళ్లకు దిగితే దాడి చేసినా తీరు మార్చుకోని ఈ శానిటేషన్ వర్కర్ డైరీ ఫార్మ్ చౌరస్తా సమీపంలో పండ్ల వ్యాపారి అడిగినన్ని డబ్బులు ఇవ్వలేదని ఆదివారం సామాగ్రీని స్వాధీనం చేసుకున్న శానిటేషన్ వర్కర్ సురేష్ మాతో కలిసి ఉంటేనే నీ వ్యాపారం లేదంటే నీ వ్యాపారం సాగదికా అంటూ వ్యాపారికి వార్నింగ్
ప్రతి నెల 5000 వేల లంచం ఇస్తుండే.... ఈ నెల వ్యాపారం లేక ఇవ్వలేక పోయానని ఆవేదన వ్యక్తం చేసిన చిరు వ్యాపారీ
పొట్టకూటి కోసం ఫుటపాట్ వ్యాపారం చేసే నాకు న్యాయం చేయాలని వేడుకోలు




రాజేంద్రనగర్ ఫిబ్రవరి 2 (లోకల్ గైడ్): జిహెచ్ఎంసి అత్తాపూర్ సర్కిల్లో ఎన్ పోర్స్ మెంట్ వాహనం లో పనిచేసే ఓ శానిటేషన్ వర్కర్ ఫుట్ పాత్ వ్యాపారుల వద్ద బలవంతపు వసుళ్లకు పాల్పడుతున్నాడు. తాను అడిగినన్ని డబ్బులు ఇవ్వకుంటే భారీ మొత్తంలో జరిమానాలు విధించడం లేదంటే ఆ వ్యాపారుల వద్ద నుంచి సామాగ్రిని స్వాధీనం చేసుకోవడం ఆయన విధిగా భావిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. గతంలో ఈ వసూల్ రాయుడు చింతల్ మెట్ కు వెళ్లే దారిలో ఓ ఫుట్పాత్ వ్యాపారి వద్ద అక్రమ వసూళ్లకు దిగితే ఆ వ్యాపారి ఇతనిపై దాడి చేశాడు. అయినా ఆ వసూల్ రాయుడు తీరు మార్చుకోకపోగా ఆదివారం డైరీ ఫార్మ్ చౌరస్తా సమీపంలో ఓ ఫుట్పాత్ వ్యాపారి నెలవారి మామూళ్లు (డబ్బులు) ఇవ్వలేదని ఆ వ్యాపారీ వద్ద సామాగ్రిని స్వాధీనం చేసుకోన్నాడు. రోడ్లపై అక్రమంగా వ్యాపారాలు చేసే వారికి ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయాలి లేదంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం నోటీసులు ఇచ్చి హెచ్చరించాలి. అయినా ఆయా వ్యాపారులు చెబితే వినకుంటే వ్యాపారన్ని బట్టి జరిమానాలు విధించాల్సి ఉంటుంది. అలాంటివేమి చేయకుండా ఇతడు మీ వ్యాపారాలు సాగాలంటే మాకు నెలవారి మామూలు ఇచ్చుకోవాల్సిందే. లేదంటే భారీ ఎత్తున జరిమానాలు విధిస్తాం... ఇంకా ఎక్కువ చేస్తే మీ వ్యాపారాలు సాగవు అంటూ నెలవారి మాముళ్లు ఇవ్వని చిరు వ్యాపారుల సామాగ్రిని( జీ హెచ్ ఎం సీ కార్యాలయం కు తరలించడం ) స్వాధీనం చేసుకోవడం నిత్యం అయన విధిగా మారిందనే ఆరోపణలున్నాయి. అత్తాపూర్ సర్కిల్ పరిధిలో వందలాదిమంది ఫుట్పాత్ వ్యాపారం కొనసాగిస్తున్నారు. కొందరు చిరు వ్యాపారులు రోడ్లను సైతం ఆక్రమించి వ్యాపారం చేస్తుండటంతో ఇతనికి తోడు మరికొందరు శానిటేషన్ సూపర్వైజర్లు, జవాన్లు సహకరిస్తుండటంతో ఈ అక్రమ వసుళ్ల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతొందనే విమర్శలున్నాయి. చాలామంది చిరు వ్యాపారులు ఇతని ఆగడాలకు భయపడి ఎంతో కొంత ఇచ్చుకొని తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. ఇదే అదునుగా భావించిన అతను ఫుట్పాత్ వ్యాపారుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతూ రెండు చేతుల సంపాదిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఆయన విధి శానిటేషన్ వర్కర్.... చేసేదీ పైసా వసూల్ దందా....! జిహెచ్ఎంసి అత్తాపూర్ సర్కిల్లో శానిటేషన్ కార్మికుడిగా విధులు నిర్వహించాల్సిన సురేష్ ఇన్ ఫోర్స్ మెంట్ వాహనంలో విధులు నిర్వహిస్తున్నాడు. ప్రతి రోజు ఇతనితో పాటు మరో జావాన్, ఆ వాహనం డ్రైవర్ ఉంటారు. వీరు సర్కిల్ పరిధిలోని అక్రమ హోల్డింగ్స్, బ్యానర్స్, ఫ్లెక్సీలను ఎప్పటికప్పుడు తొలగించడంతోపాటు ఫుట్ పాత్ పై వ్యాపారాలు కొనసాగించే వారికి ఆయా వ్యాపార సముదాయాలను బట్టి ఆన్లైన్లో జరిమానాలు విధించాల్సి ఉంటుంది. అయితే సురేష్ మాత్రం చిరు వ్యాపారుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడటం, జరిమానాలు విధించడం, అతడు చెప్పినట్టు వినకుంటే ఆయా వ్యాపారుల వద్ద సామాగ్రిని స్వాధీనం చేసుకోవడమే పనిగా పెట్టుకొని విధులు నిర్వహిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వ్యాపార సముదాయాల నుంచి నెలవారి మామూళ్లు.... లేదంటే తోలాగించుడే అన్నట్లుగా ఎన్ పోర్స్ మెంట్ వాహనం పై పనిచేసే సురేష్ వ్యవహార శైలి కొనసాగుతుందనే విమర్శలున్నాయి. పైసలివ్వనందుకే సామాగ్రీ తీసుకెళ్లాడు.... న్యాయం చేయండి సారూ. రాజేంద్ర నగర్ డైరీ ఫార్మ్ సమీపంలోని సర్వీస్ రోడ్డు లో చిరువ్యాపారం చేసుకొని జీవనం సాగించే ఓ వ్యాపారీ నెలవారి (ఐదు వేలు) మామూళ్లు ఇవ్వకపోవడంతో ఆదివారం సామాగ్రి ని తీసుకెళ్లాడు. మాతో కలిసుంటే నీ వ్యాపారం కొనసాగుతుంది లేదంటే నీ వ్యాపారాన్ని చేసుకోనివ్వను అని సోమవారం సైతం వార్నింగ్ ఇచ్చాడాని బాదితుడు షఫీ ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రతినెల ఐదు వేలు సురేష్, మరో వ్యక్తి తీసుకెళ్ళేవారు. ఈ నెల వ్యాపారం సక్రమంగా జరుగకపోవడం ఈ నెల ఐదువేలు ఇవ్వలేక పోవడం తో సామాగ్రిని తీసుకెళ్లాడని ఆవేదన వ్యక్తం చేశాడు విచారించి చర్యలు తీసుకొంటాము. జీ హెచ్ ఎం సీ అత్తా పూర్ సర్కిల్ లో ఎన్ పోర్స్ మెంట్ వాహనం పై పనిచేసే శానిటేషన్ వర్కర్ సురేష్ పై వచ్చిన ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారించి చర్యలు తీసుకుంటామని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య తెలిపారు.

# గ్రామ స్వరాజ్యానికి ఆర్థిక స్వావలంబనే పునాది

భారత ప్రజాస్వామ్యానికి బలమైన పునాది గ్రామస్థాయి పరిపాలనే. దేశ రాజ్యాంగంలోని 73వ సవరణ ద్వారా గ్రామ పంచాయతీలకు రాజ్యాంగ హోదా కల్పించిన ప్రధాన ఉద్దేశం.. అధికారాలు, బాధ్యతలు, ఆర్థిక వనరులు ప్రజలకు దగ్గరగా ఉండాలన్నదే. ఈ దృష్టికోణాన్ని రాష్ట్ర స్థాయిలో అమలు చేయడానికి రూపొందించిందే ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం- 1994. గ్రామాభివృద్ధి మాటల్లో కాదు, గ్రామ పంచాయతీల ఆర్థిక స్వావలంబనలోనే ప్రతిఫలిస్తుంది. ఆ స్వావలంబనకు పునాది పన్నుల వసూలు వ్యవస్థ...

### గ్రామ ఆదాయమే ఆధారం..

రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 + ప్రకారం పంచా యతీలు స్థానిక ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయానికి సంబంధించిన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాల్సిన బాధ్యత కలిగి ఉంటాయి. పదకొండో షెడ్యూల్‌లో పేర్కొన్న అంశాలపై పథకాలను అమలు చేసే అధికారాన్ని కూడా రాజ్యాంగం కల్పించింది. ఈ క్రమంలోనే ఏపీ పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్-62 గ్రామ పంచాయతీలకు ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను, వృత్తి పన్ను, గ్రామ ఉత్పత్తులపై పన్ను, మార్కెట్ ఫీజులు, సేవా రుసుములు వసూలు చేసే అధికారం ఇస్తుంది. గ్రామ అవసరాలకు గ్రామ ఆదాయమే ఆధారం కావా లన్నదే ఈ నిబంధనల సారాంశం.

### పరిమితమైన అధికారాలు..

అయితే, గ్రామ పంచాయతీలకు చెందిన స్థలాల లీజులపై కనీస ధర నిర్ణయం, ప్రకటనలపై పన్నుల విధింపు వంటి కీలక అధికారాలు జిల్లా పరిషత్‌లకు పరిమితం చేయడం వల్ల గ్రామ పంచాయతీలకు ఆర్థిక నష్టం జరుగుతోంది. దీనివల్ల పంచాయతీ భూములు అన్యాక్రాంతం అయ్యే ప్రమాదం కూడా ఏర్పడుతోంది. గతంలో గ్రామ పంచాయతీల పన్నుల వసూలు విధానం సరళంగా ఉండేది. గ్రామ సభల్లో పన్నులపై చర్చలు జరిగేవి.. ప్రజాప్రతినిధుల పాత్ర స్పష్టంగా ఉండేది. ప్రజలు చెల్లించిన పన్నులు గ్రామంలోనే వినియోగం అవుతున్నాయన్న విశ్వాసం ఉండేది.. ప్రస్తుతం



డిజిటలైజేషన్, ఆన్‌లైన్ చెల్లింపులు, ఈ-రసీదుల వల్ల పారదర్శకత పెరిగి నప్పటికీ, గ్రామ పంచాయతీల నిర్ణయాధికారాలు పరిమిత మయ్యాయన్న భావన పెరుగుతోంది.

### గ్రామ పాలనపై కొత్త ఆశలు..

ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన సమస్య చట్టం, అమలు మధ్య ఉన్న అంతరం. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామ పాలనపై కొత్త ఆశలు ఏర్పడ్డాయి. గ్రామాలు కేంద్రంగా అభివృద్ధి జరగాలన్న ఆయన దృష్టి గ్రామ స్వరాజ్య భావనకు అనుగుణంగా ఉంది. ఈ దశలో పవన్ కళ్యాణ్ పరిపాలన ద్వారా గ్రామ పంచాయతీలు ఆశిస్తున్నది చట్టం ఇచ్చిన అధికారాల పునరుద్ధరణ, ఆర్థిక స్వావలంబనకు దారి చూపే సంస్కరణలు జరగాలని కోరుకుంటున్నారు.

### కేంద్రం దృష్టిలో గ్రామ స్వరాజ్యం..

భారత ప్రభుత్వం స్పష్టంగా చెబుతున్న విషయం ఏమిటంటే, లోకల్ సెల్ఫ్ గవర్నెన్స్ లేకుండా సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదు.. 73వ రాజ్యాంగ సవరణ, గ్రామ సభల ప్రాధాన్యం, ఈ-పంచాయత్, డిజిటల్ ఇండియా, ఫైనాన్స్ కమిషన్ల ద్వారా నిధుల బదిలీ ఇవన్నీ గ్రామ పంచాయతీలను ఆర్థికంగా, పరిపాలనా పరంగా బలోపేతం చేయడానికే ఉద్దేశింపబడినవి. కేంద్ర ప్రభుత్వ దృష్టిలో పన్నులు ప్రజలపై భారం కాదు, అవి స్థానిక అభివృద్ధికి పెట్టుబడి. కానీ ఆ పెట్టుబడి ప్రయోజనం ప్రజలకు కనిపించాలి. అప్పుడే పన్నుల చెల్లింపుపై ప్రజల అంగీకారం పెరుగుతుంది.

### గ్రామ పంచాయతీలకు భారీ నష్టం

పంచాయతీ పరిధిలో ఖాళీ స్థలాలపై పన్ను నిబంధన లేకపోవడం వల్ల గ్రామ పంచాయతీలకు భారీ ఆర్థిక నష్టం జరుగుతోంది. కనీసం రూర్బన్ గ్రామ పంచాయతీలలో అయినా ఖాళీ స్థలాలపై పన్ను విధించే అధికారం కల్పిం చాలి. అదే విధంగా సీఆర్‌డీఏ, అర్బన్ డెవలప్‌మెంట్, కమర్షియల్ టాక్స్ శాఖల ద్వారా గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులు సకాలంలో అందడం లేదు. గ్రామ స్వయం పాలన లక్ష్యం మరుగున పడకుండా డిజిటలైజేషన్ అమలు చేయాలి. రిజిస్ట్రేషన్ శాఖ (స్టాంప్ డ్యూటీ), వాణిజ్య పన్నుల శాఖ (వృత్తి పన్ను), గనుల శాఖ (సీనరేజ్ గ్రాంట్లు)లను స్వర్ణ గ్రామపంచాయతీ పోర్టల్‌తో అనుసంధానం చేసి, గ్రామ పంచాయతీలకు చెందాల్సిన నిధులు సకాలంలో జమయ్యేలా చర్యలు తీసుకోవాలి. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం నిధులు, విధులు, సిబ్బంది బదలాయింపు జరిగితే గ్రామపంచా యతీలు ఆదాయ సమీకరణ పెంచుకోవడమే కాకుండా, మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్య కల సాకారం దిశగా పయనించే అవకాశం ఏర్పడుతుంది.

# దావోస్ వేదికపై తెలంగాణ రైజింగ్

2026 దావోస్ సదస్సులో తెలంగాణ ప్రత్యేక ఆకర్షణగా నిలవడం రాష్ట్రం అనుసరిస్తున్న అభివృద్ధి మార్గంపై పెట్టుబడిదారుల విశ్వాసం మరింత బలపడుతున్నదనడానికి స్పష్టమైన సంకేతంగా నిలుస్తోంది. గ్రేటర్ హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన 2025 గ్లోబల్ సమ్మిట్, దావోస్‌లో జరిగిన 2026 వరల్డ్ ఎకనామిక్ ఫోరం.. ఈ రెండు వేదికలు తెలంగాణకు పెట్టుబడుల సోపానాలుగా మారాయి. భారతదేశ స్వాతంత్ర్యం శతాబ్ది దశకు చేరువవుతున్న నేపథ్యంలో, తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను ప్రకటించింది. ఈ లక్ష్యానికి అనుగుణంగా ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడమే ప్రధాన ఉద్దేశంగా పెట్టుకుంది. 2025 గ్లోబల్ సమ్మిట్‌లోనే రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు సాధించడం ఈ దిశలో కీలక ముందడుగు.

### మారనున్న రాష్ట్ర భవిష్యత్

2026 జనవరి 20 నుంచి 22 వరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధుల బృందం, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఏనర్జీ, తయారీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సస్టైనబిలిటీ, స్కిల్లింగ్ వంటి ఆధునిక రంగాల్లో పలు అంతర్జాతీయ సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం రాష్ట్ర భవిష్యత్ దిశను స్పష్టంగా చూపిస్తోంది.

### తెలంగాణకు భారీ పెట్టుబడులు..

దావోస్ వేదికపై తెలంగాణ ప్రభుత్వం సాధించిన పెట్టుబడి ప్రతిపాదనలు గణనీయమైనవే.. రూ.12,500 కోట్లతో రష్మి గ్రూప్ స్టీల్ ప్లాంట్, రూ.6,000 కోట్లతో న్యూక్లియర్ సంస్థ విద్యుత్ ప్లాంట్, రూ.3,500 కోట్లతో లోరియల్ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్, రూ.5,000 కోట్లతో యూపీసీ వోల్డ్ డేటా సెంటర్, రూ.1,000 కోట్లతో విమానాల మరమ్మతు యూనిట్, రూ.623 కోట్లతో స్పైడర్ సంస్థ విస్తరణ, రూ.150 కోట్లతో గోద్రేజ్ డెయిరీ ప్లాంట్ విస్తరణ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర పారిశ్రామిక భవిష్యత్తుకు కొత్త ఊపునిస్తున్నాయి. నెదర్లాండ్స్‌కు చెందిన యూపీసీ రెన్యూవబుల్స్ సంస్థ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐ డేటా




సెంటర్ ఏర్పాటు చేయనుంది.

### వేల సంఖ్యలో ఉద్యోగాల కల్పన..

ఈ పెట్టుబడులతో పాటు ఉద్యోగావకాశాలు కూడా గణనీయంగా పెరగనున్నాయి. రష్మి స్టీల్ ప్లాంట్ ద్వారా సుమారు 12 వేల మందికి, యూపీసీ వోల్డ్ డేటా సెంటర్ ద్వారా 4 వేల మందికి, యూపీసీ రెన్యూవబుల్స్ ప్రాజెక్ట్ ద్వారా నిర్మాణ దశలోనే 3 వేల మందికి ఉపాధి లభించనుంది. లోరియల్ సంస్థ హైదరాబాద్‌ను తన గ్లోబల్ టెక్ హబ్‌గా ఎంపిక చేయడంతో 2 వేలకుపైగా టెక్, ఏఐ ఉద్యోగాలు సృష్టించబడే అవకాశముంది. ప్రతి ఏటా దావోస్ సదస్సు అనంతరం గ్రేటర్ హైదరాబాద్‌లో సమీక్షా సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు.. ఇది పెట్టుబడి ఒప్పందాల అమలును వేగవంతం చేసే అవకాశం కల్పిస్తుంది.

### ప్రపంచ యవనికపై రైజింగ్ స్టేట్

గ్రేటర్ హైదరాబాద్ ఇప్పటికే ఐటీ రాజధానిగా పేరు తెచ్చుకుంది. ప్రస్తుతం 1500కు పైగా ఐటీ కంపెనీలు, 10 లక్షలకుపైగా ఉద్యోగులు ఈ రంగంలో ఉన్నారు. ఫార్మా, వైద్య రంగాల్లోనూ హైదరాబాద్ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందుతోంది. కాలుష్య నియంత్రణకు ప్రత్యేక చర్యలతో ఫ్యూచర్ సిటీలో పరిశోధన ఆధారిత పరిశ్రమలకే ప్రాధాన్యం ఇవ్వడం ప్రభుత్వ దూరదృష్టిని చాటుతోంది. దావోస్ వేదికగా కురిసిన పెట్టుబడుల వర్షం కార్యరూపం దాల్చితే తెలంగాణ ప్రపంచ యవనికపై రైజింగ్ స్టేట్ గా కనిపించడం ఖాయమనే ధీమా వ్యక్తమవుతోంది.

# శ్రీలంక లో ఫిబ్రవరి 4 నుండి జరిగే యంగ్ లీడర్స్ డైలాగ్ 2026 కు తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ కు అరుదైన ఆహ్వానం

కాన్రాడ్-అడెనౌర్-స్టిఫ్టంగ్ (కాస్), శ్రీలంక యువ పార్లమెంటు సభ్యుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం జరుగనుంది.



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 02 (లోకల్ గైడ్ ప్రతినిధి)2026 ఫెబ్రవరి 4 బుధవారం నుండి 2026 ఫెబ్రవరి 6 శుక్రవారం వరకు శ్రీలంకలో జరిగే బే ఆఫ్ బెంగాల్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026 కార్యక్రమానికి తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బ్లూ ఎకనామీ, క్లైమేట్ రెసిలియెన్స్, కోస్టల్ గవర్నెన్స్‌కు సంబంధించిన సవాళ్లు, అవకాశాలపై చర్చించేందుకు బే ఆఫ్ బెంగాల్ ప్రాంతానికి చెందిన యువ రాజకీయ నాయకులు, కొన్రాడ్ అడెనౌర్ స్కూల్ ఫోర్ యంగ్ పొలిటిషియన్స్ , పూర్వ విద్యార్థులు, నిపుణులు పాల్గొంటారు..ఈ కార్యక్రమం పాలసీ చర్చలను వాస్తవ ప్రపంచ జీవనోపాధి , ఆర్థిక వృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సాంస్కృతిక వారసత్వం మధ్య సమతుల్యతను పరిష్కరించే లక్ష్యంతో ఉంటుంది..ఈ కార్యక్రమంలో మెట్టు సాయికుమార్ కూడా ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా మెట్టు సాయికుమార్ కుమార్ కార్యక్రమ వివరాలు తెలియజేశారు.2026 ఫెబ్రవరి 4 బుధవారం: అంతర్జాతీయ పాల్గొనేవారి ఆగమనం, గాలె ప్రాంతానికి రవాణా2026 ఫిబ్రవరీ 5 గురువారం పూర్తి-రోజు సమావేశం, పాలసీ సంవాద సెషన్స్,2026 ఫెబ్రవరి 6 శుక్రవారం: అర్ధ-రోజు సమావేశం, గాలెలో గిడెడ్ విజిట్, కొలంబోకు రవాణా, వీడ్కోలు రిసెప్షన్,బే ఆఫ్ బెంగాల్ ప్రాంతంలోని ఉద్భవిస్తున్న నాయకుల మధ్య సహకారం,బలోపేతం చేయడానికి ఈ ప్రాంతీయ సంవాదానికి హాకరు కావాలని కోరారు.

# గురుకుల కాంట్రాక్టర్ల బిల్లులను వెంటనే చెల్లించాలి

రాష్ట్ర అధ్యక్షులు నర్సింగ్ రావు



కామారెడ్డి జిల్లా లోకల్ గైడ్ ప్రతినిధి ఫిబ్రవరి 02 రాష్ట్రంలో ప్రభుత్వం ద్వారా నడుస్తున్నటువంటి గురుకుల పాఠశాలల్లో సరుకుల రవాణా వివిధ వర్గాల సప్లయర్ల సంబంధించిన బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని తెలంగాణ గురుకుల పాఠశాలల కాంట్రాక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నర్సింగరావు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నడుపుతున్న ఒక వెయ్యి 23 గురుకుల పాఠశాలలకు సంబంధించి పనిచేస్తున్నటువంటి సుమారు 5000 మంది కాంట్రాక్టర్లు సంబంధించిన బిల్లులను గత ఐదు నెలల నుండి చెల్లించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సకాలంలో బిల్లులు చెల్లిస్తే విద్యార్థులకు సకాలంలో నాణ్యమైన సరుకుల రవాణాలో ఎటువంటి ఇబ్బందులు ఉండవని వారు తెలిపారు. ప్రభుత్వం చెల్లించని యెడల తీవ్ర నష్టాల్లో సరుకుల రవాణా సరఫరా చేస్తున్నామని మాకు తరితగతిన బిల్లులు చెల్లించిన యెడల విద్యార్థులకు సకాలంలో నాణ్యమైన భోజనమంది ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. త్వరలో ప్రభుత్వానికి వినతి పత్రాన్ని సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు నల్ల శ్రీనివాస్, ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. నూతన కార్యవర్గం ఏర్పాటు...... కామారెడ్డి జిల్లా అధ్యక్షునిగా కృష్ణారెడ్డి కార్యదర్శిగా నవీన్, ఉపాధ్యక్షులుగా కే హరిప్రసాద్, బాలకిషన్, కోశాధికారిగా కే శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నగేష్, రషీద్, అమీన్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన బీఫారం అందుకున్న అభ్యర్థి అశ్విని క్రిష్ణ..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా18వ వార్డు నుండి శ్రీమతి అశ్విని కృష్ణ మొదటి బి ఫామ్ అందుకున్నారు.ఈ మేరకు జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ మంతెన సంపత్,మంచిర్యాల జిల్లా నాయకులు తన్నీరు మధుకర్ లు ఆమెకు అధికారికంగా సోమవారం బీ ఫారం అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతు కాంట్రాక్టర్ బస్తీ18వ వార్డు ప్రజలు భారీ మెజార్టీతో ఆమెను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.జనసేన పార్టీ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని,మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి ప్రజల మద్దతు పెరుగుతుందని తెలిపారు.ఇందులో పిఓసి సభ్యులు సలిగంటి శ్రీనివాస్,మేకల పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వలసలు.

- బిఆర్ఎస్ ను వీడిన 80 మంది కార్యకర్తలు.

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో చేరిక.



లోకల్ గైడ్/ తాండూర్: తాండూరు పట్టణంలో కాంగ్రెస్ లోకి చేరికల పర్వం కొనసాగుతోంది. మున్సిపల్ పరిధిలోని 10,21 వార్డుల నుంచి దాదాపు 80 మంది బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో అందరు కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడాలన్నారు. ఎలాంటి గ్రూపు రాజకీయాలకు తావులేకుండా కలిసికట్టుగా ముందుకెళ్లాలని సూచించారు.

# ఎమ్మెల్యే సహకారంతో వార్డు అభివృద్ధి చేస్తాం.

- 36వ వార్డులో “శ్రీ చందన“ను ఆశీర్వదించండి.

- కౌన్సిలర్ అభ్యర్థి శ్రీ చందన బ్రదర్ రాజ వంశీ.



లోకల్ గైడ్/ తాండూర్: ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో 36 వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని కౌన్సిలర్ అభ్యర్థి శ్రీ చందన సోదరుడు కాల్వ రాజ వంశీ పేర్కొన్నారు. సోమవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పేదల అభ్యున్నతి కోసం పాటు పడుతుందని తెలిపారు. పేదల అభివృద్దే లక్ష్యంగా ఆరు గారంటీలను అమలు చేస్తుంది అని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 36 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి చందన కు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాజ వంశీ, అంతారం సంతోష్ ముదిరాజ్, సి. మల్లన్న, సర్దార్ ఖాన్, పి బసవరాజ్, నరసింహ, గుర్రాజ , పి రాజు, నవాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# పండుగ రోజే టెండర్ల ప్రహసనం.. మైనార్టీల పట్ల అధికారుల నిర్లక్ష్యం!

రేపే షబ్-ఎ-బరాత్.. రేపు మధ్యాహ్నమే టెండర్ల గడువు ముగింపు

పవిత్ర దినాన పనులు చేస్తారా? పండుగ ముగిశాక మొదలెడతారా?

శ్మశాన వాటికల నిర్వహణలో అధికారుల, పాలకుల తీవ్ర జాప్యం

నిధుల స్వాహా కోసమేనా ఈ చివరి నిమిషం హడావుడి?

మాతృశ్రీ నగర్ శ్మశాన వాటికను గంగారాం సంగారెడ్డి,కార్తిక్ రాయల, పొట్ట నరేందర్ యాదవ్ మరియు వీఎ గౌస్ గర్లతో కలిసి పరిశీలించిన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి

లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:విందు ముగిశాక విస్తరాకులు ఎత్తినట్లు.. సరిగ్గా ఇదే తీరు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కనిపిస్తోంది. ముస్లిం మైనార్టీ సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే షబ్ ఎ బరాత్ పర్వదినం రేపు (మంగళవారం) జరగనుంది. అయితే, విడ్డూరంగా శ్మశాన వాటికల శుభ్రత కోసం పిలిచిన టెండర్ల గడువు కూడా రేపు మధ్యాహ్నం వరకు విధించడం అధికారులు,ప్రజాప్రతినిధుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.రేపు మధ్యాహ్నం 2 గంటలకు టెండర్లు ఖరారు చేసి, ఇంకెప్పుడు పనులు ప్రారంభిస్తారని మైనార్టీలు ప్రశ్నిస్తున్నారు. పండుగ అయిపోయాక శ్మశానాలను శుభ్రం చేస్తారా? అని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే, అధికారుల నిర్లక్ష్య వైఖరికి ఇది పరాకాష్ట అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



**అధికారుల పనితీరుకు అద్దం పడుతున్న తేదీలు:**

అధికారులు టెండర్ల ప్రక్రియను ఎంత అపహాస్యం చేశారో ఈ గడువు తేదీలే స్పష్టం చేస్తున్నాయి.

**రేపే (03/02/2026) పండుగ కాగా, టెండర్ల వివరాలు ఇలా ఉన్నాయి:**

దీప్తి శ్రీ నగర్ (వార్డు 239): రూ. 69,457/- (ముగింపు: రేపు మధ్యాహ్నం 2.00 గంటలకు)మియాపూర్: రూ. 47,871/- (ముగింపు: రేపు మధ్యాహ్నం 2.00 గంటలకు)హాఫీజ్‌పేట్ (వార్డు 236): రూ. 72,000/- (ముగింపు: రేపు మధ్యాహ్నం 2.00 గంటలకు)మాదాపూర్ (వార్డు 239): రూ. 1,22,000/- (ముగింపు: ఈరోజు సాయంత్రం 5.00 గంటలకు)శేరిలింగంపల్లి సర్కిల్: రూ. 1,49,000/- (ముగింపు: రేపు ఉదయం 11.45 గంటలకు)రేపు మధ్యాహ్నం టెండరు ఖరారైతే, సాయంత్రం జరిగే పండుగకు ఏర్పాట్లు ఎప్పుడు చేస్తారు? ఇది ముమ్మాటికీ మైనార్టీల మనోభావాలతో ఆడుకోవడమేనని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి మండిపడ్డారు. ఆమె ఆదిత్య నగర్ లోని శ్మశాన వాటికను స్వయంగా పరిశీలించి, అధికారుల, ఎమ్మెల్యే తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**గౌరవం నిధులకేనా.. మైనార్టీలకు లేదా**



నిధులు లేనప్పుడు కోట్లాది రూపాయలతో శిలాఫలకాలు వేస్తూ హడావుడి చేసే ప్రజాప్రతినిధులు, ఉన్న నిధులను మైనార్టీల శ్రేయస్సు కోసం సకాలంలో ఖర్చు చేయడానికి ఎందుకు వెనుకాడుతున్నారు? వారం రోజుల క్రితమే పూర్తి చేయాల్సిన టెండర్ల ప్రక్రియను, ఉద్దేశపూర్వకంగా పండుగ రోజు వరకు సాగదీయడం వెనుక ఆంతర్యమేమిటి? కేవలం నిధులను కాజేసేందుకే (నిధుల స్వాహా) ఈ చివరి నిమిషం నాటకమాడుతున్నారా అనే అనుమానాలు బలపడుతున్నాయి.

**పశువుల నిలయంగా పవిత్ర స్థలాలు**

మరోవైపు క్షేత్రస్థాయిలో పరిస్థితి దారుణంగా ఉంది. మాతృశ్రీ నగర్ డివిజన్, ఆదిత్య నగర్ సర్వే నెంబర్ 80లోని ముస్లిం మైనార్టీ శ్మశాన వాటిక పశువుల సంచారంతో అపరిశుభ్రతకు నిలయంగా మారింది. తమ పెద్దల సమాధుల వద్ద ప్రార్థనలు చేసుకునే పవిత్ర స్థలాన్ని కనీసం శుభ్రం చేయించకపోవడం బాధాకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులను ప్రశ్నిస్తే రేపు చేస్తాం అంటూ దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారని మండిపడుతున్నారు.

# నమ్మకంతో గెలిపించండి.

- ఎమ్మెల్యే సహకారంతో వార్డు అభివృద్ధికి పాటు పడతాం.

- 15వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ సుమిత్ర రాథోడ్.

- వార్డు ప్రజలతో జోరుగా ప్రచారం.



లోకల్ గైడ్/తాండూర్: ఈనెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎల్లప్పకు నమ్మకంతో ఓటేయండి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధికి పాటుపడతామని వార్డు ఇంచార్జ్ సుమిత్ర రాథోడ్ తెలిపారు. సోమవారం వార్డు ప్రజలతో కలిసి జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం కౌన్సిలర్ అభ్యర్థి ఎల్లప్ప మాట్లాడుతూ... గత 15 ఏళ్ల నుంచి 15 వార్డులో అభివృద్ధి కుంటు పడిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. 15వ వార్డులో డ్రైనేజీ, సిసి రోడ్డు,నీటి సమస్య అధికంగా ఉందని తెలిపారు. ముఖ్యంగా రైల్వే గేట్ నుంచి పాత తాండూర్ వరకు వంతెన నిర్మాణ పనులు సాగుతున్నాయి. కాలనీవాసులు తమకు న్యాయం చేయాలని కోరారు. తప్పకుండా మీ అమూల్యమైన ఓటు ద్వారా నన్ను గెలిపించండి. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో మీకు ఏ కష్టం రాకుండా అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# పొరపాట్లకు తావు ఉండొద్దు.

- మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి.

- ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం.



లోకల్ గైడ్/ తాండూర్: రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికారులు జాగ్రత్తగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా విధులు నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు కమిషనర్ దిశ నిర్దేశం చేశారు. సోమవారం తాండూర్ పట్టణంలోని నెంబర్ వన్ పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులకు ట్రైనింగ్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో తప్పిదాలకు తావు లేకుండా సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఇందుకోసం ఎన్నికల సిబ్బంది ముందుగా సంసిద్ధమై ఉండాలని తెలిపారు.ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా శిక్షణలో ఇచ్చినటువంటి విషయాలను తుచా తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, టీఓ టీలు మూసావీర్, సంతోష్, బసవరాజ్, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో కలకలం.. సంచిలో మృతదేహం



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధి: కామారెడ్డి పట్టణంలో సంచిలో వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన కలకలం రేపింది. సగం మృతదేహాన్ని దుండగులు కట్టి చెత్తకుప్పలో పడేశారు. పోలీసుల కథనం ప్రకారం పట్టణంలోని సీఎస్ఐ చర్చి (సి ఎస్ ఐ చర్చి) సమీపంలోని చెత్త కుప్పలో చెత్త కాగితాలు ఏరుకునే వారికి గోనె సంచిలో నుంచి కాళ్లు కనిపించాయి. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు (కామారెడ్డి పోలీస్) ఘటనా స్థలికి చేరుకుని గోనె సంచిని తెరిచి పరిశీలించగా.. తల నుంచి నడుం భాగం వరకు లేకుండా నడుం నుంచి కాళ్ల వరకు మాత్రమే ఉన్న సగం మృతదేహం లభించింది. మృతదేహంలోని మిగతా భాగం కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినప్పటికీ లభించలేదని పోలీసులు తెలిపారు. మృతదేహం సగం మాత్రమే ఉండడంతో మృతుడు ఎవరో గుర్తించడం కష్టంగా మారిందన్నారు. రెండు మూడు రోజుల క్రితమే హత్య చేసి, మృతదేహాన్ని ముక్కలుగా కోసి గోనె సంచిలో కట్టి ఇక్కడ పడేసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# 10వ వార్డులో జోరందుకున్న కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం



లోకల్ గైడ్ తెలంగాణ కామరెడ్డి ప్రతినిధి కామారెడ్డి పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల్లో దేవునిపల్లిలోని పదవ వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి నీలం కళావతి రమేష్ ఆ వార్డులో ప్రచారం జోరుగా కొనసాగిస్తున్నారు. ఈ మేరకు సోమవారం రోజున వార్డులోని గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మహిళలతో మాట్లాడుతూ సమస్యలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా వార్డ్ లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి వార్డ్ సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా తన వంతు సహకారం అందిస్తామన్నారు. చదువుకున్న విద్యావంతురాలు నీలం కళావతి రమేష్ చదువులో ఉన్నత చదువులు చదివి తన సొంత వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండి కృషి చేస్తానని తెలిపారు. ఈ పర్యటనలో ఆమెతో పాటు వార్డు సభ్యులు మహిళా సంఘాల నాయకులు మహిళా కాంగ్రెస్ సభ్యులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లంకె బిందెల పేరుతో లక్షల టోఖరా... నిందితుడి అరెస్ట్

7లక్షల నగదు, రెండు కార్లు స్వాధీనం....

జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర




సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02 లోకల్ గైడ్ : ఇతర జిల్లాలకు చెందిన ఒక వ్యక్తి మృత్యు భయం చూపి, కృద్ర పూజలు, లంకె బిందెల పేరుతో లక్షల దోపిడీకి పాల్పడిన మాయగాడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రాజేష్ చంద్ర వివరాలు వెల్లడించారు. గతనెల 26న నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం హోన్నాజీపేట గ్రామానికి చెందిన దుమ్మల్ల బీరవ్వ అనే మహిళకు ఓ అపరిచిత వ్యక్తి పరిచయం అయ్యాడు. తనకు వాస్తు, క్షుద్ర పూజలు, అతీంద్రియా శక్తులున్నాయని నమ్మించాడు. ఆమె ఇంట్లో లంకె బిందెలు ఉన్నాయని అవి తీసేయకపోతే మరణం తప్పదని భయపెట్టాడు. ఈ మేరకు పూజల పేరుతో రూ.8.20 లక్షలు తీసుకుని మోసం చేశాడు. కామారెడ్డిలో డబ్బులు చేతులు మారడంతో సదరు బాధితురాలు కామారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సిరిసిల్ల జిల్లా వేములవాడకు చెందిన కడమంచి నర్సింలు అలియాస్ నర్సారెడ్డితో పాటు మరొక ఇద్దరు కలిసి అమాయక ప్రజలను మూఢనమ్మకాల పేరుతో నమ్మించి డబ్బులు తీసుకుంటున్నారని తేలింది. ఈ ముగ్గురు గత అక్టోబర్ నెలలో చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన లాస్య అనే మహిళ కుటుంబంలో ఆరోగ్య సమస్యలు ఉన్నాయని ముందుగా తెలుసుకుని లాస్య సోదరుడు సురేష్‌కు కిడ్నీ వ్యాధి, తల్లికి కూడా ఆరోగ్య సమస్యలు ఉన్నట్టు చెప్పడంతో అతన్ని నమ్మారు. తర్వాత వాళ్ళ ఇంట్లో లంకె బిందెలు ఉన్నాయని, వాటితోనే ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, తీసేయకపోతే కుటుంబంలో ఎవరో ఒకరు చనిపోతారని భయపెట్టారు. రూ.14 లక్షలు ఖర్చవుతాయని రూ.2.93 లక్షలు తీసుకున్నారు.జనగామ జిల్లాలోనూ కేసులుఈ ముగ్గురు నిందితులు కలిసి జనగామ జిల్లా కోడకండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు చేసినట్లు విచారణలో తేలిందని ఎస్పీ పేర్కొన్నారు. అనంతరం నర్సింలును అరెస్ట్ చేసి అతని వద్ద రూ.7 లక్షల నగదు, మారుతి స్విఫ్ట్ డిజైర్, హ్యుందాయ్ క్రేటా కార్లు, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఇలాంటి ఘటనలతో అనేక మంది రూ.లక్షల్లో ముట్టజెప్పినట్లు తెలిసిందని, బాధితులు ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలు ఇలాంటి మూఢ నమ్మకాలు నమ్మవద్దని, ఇలాంటి వాటితో భయపెడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పట్టణ సీఐ నరహరి తదితరులు పాల్గొన్నారు.



## టెట్ మినహాయింపు కోరుతూ ఫిబ్రవరి 5 న చలో ఢిల్లీ

తెలంగాణ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ....మరియు ప్రెస్ మీట్......




లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధికామారెడ్డి జిల్లా కేంద్రం లోని జూలీబ భవనం లో ఉపాధ్యాయులసంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో 5న చలో ఢిల్లీ కార్యక్రమ గోడప్రతుల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో నాయకులు మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, పాఠశాలల మూసివేత, విలీనం నిలిపివేసి, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని, కాంట్రాక్టు, తాత్కాలిక ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని తదితర డిమాండ్లతో జాతీయ ఉపాధ్యాయ ఫెడరేషన్ల పిలుపు మేరకు ఫిబ్రవరి 5న నిర్వహించే పార్లమెంట్ మార్చ్ కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునివ్వడానికి రావాలన్నారు. ఉపాధ్యాయులు అందరూ 5న ఉదయం 10 గంటలకు జంతర్ మంతర్ వద్దకు చేరుకోవాలని కోరారు. జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు, వివిధ జాతీయ సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్. జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు, పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ , జిల్లా అధ్యక్షులు బషీర్, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు లింగం,డీటీఫ్ జిల్లా అధ్యక్షులు దేవుల, ఎస్ సి ఎస్ టి యు ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగయ్య ,స్కస్తుస్ జిల్లా అధ్యక్షులు యాదయ్య, టీజీపేట జిల్లా అధ్యక్షులు స్వామి గౌడ్,రాజురూయా ప్రధాన కార్యదర్శి మధుసూదన్ పీఆర్టీయూ తెలంగాణ అధ్యక్షులు అంబీర్ మనోహర్ ఇంకా తదితర సంఘ బాధ్యులు ఈట విజయ్ ఖాఖీ జిల్లా నాయకులు రూప్ సింగ్, నారాయణ, సాయి గౌతమ్, రత్నం,ఖఖీ నాయకులు ప్రభాకర తదితర నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బి ఫామ్ అందచేత.



నారాయణపేట ఫిబ్రవరి 2:లోకల్ గైడ్ : నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ లో ఉన్న అభ్యర్థులకు సోమవారం సివిఆర్ భవన్ లో డిసిసి అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, టిపిసిసి సభ్యులు చిట్టెం అభిజయ్ రెడ్డి లు కాంగ్రెస్ పార్టీ తరపున బీఫాం లు అందజేశారు. వార్డుల్లో ప్రచారం ముమ్మరం చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు ఓటర్లకు వివరించి పార్టీ అభ్యర్థులుగా ఘనవిజయం సాధించాలని ఈ సందర్భంగా వారు పార్టీ అభ్యర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం, జిల్లా ఉపాధ్యక్షులు గాజుల శివకుమార్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, వైస్ చైర్మన్ కోనంగేరి హనుమంతు, మాజీ మార్కెట్ చైర్మన్ సరాఫ్ నాగరాజ్, లిక్కి రఘు బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో గ్రూపు రాజకీయాలకు స్వస్తి 'సమన్వయమే' విజయ మంత్రం

జిల్లా అభ్యర్థులకు బీ-ఫామ్‌లు అందజేసిన మహేష్ కుమార్ గౌడ్, షబ్బీర్ అలీ, అజారుద్దీన్ సురేష్ కుమార్ షెట్కర్

కామారెడ్డి నియోజకవర్గంలో ఏకతాటిపైకి కాంగ్రెస్ శ్రేణులు



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధికామారెడ్డి: "కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గ్రూపు రాజకీయాలు లేవు.. అందరం కలిసికట్టుగా ప్రజాక్షేత్రంలోకి వెళ్తాం" అని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి జిల్లా అభ్యర్థులకు బీ–ఫామ్‌ల పంపిణీ కార్యక్రమం సోమవారం అత్యంత ఉత్సాహంగా జరిగింది.సమన్వయంతోనే గెలుపు సాధ్యం: కామారెడ్డి నియోజకవర్గంలో పార్టీ కేడర్ మధ్య పూర్తి సమన్వయం ఉందని, వర్గ పోరుకు తావులేకుండా అందరూ ఏకతాటిపైకి రావడం శుభపరిణామమని నేతలు పేర్కొన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో 'సమన్వయమే మంత్రం'గా ముందుకు సాగి అన్ని వార్డుల్లో జయకేతనం ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ముఖ్య నేతల సమక్షంలో బీ–ఫామ్‌ల పంపిణీ:మహేష్ కుమార్ గౌడ్, షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కర్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మహమ్మద్ అజారుద్దీన్,గారు డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ గారికి మున్సిపల్ ఎన్నికల అభ్యర్థుల బీ–ఫామ్‌లు అందజేశారు.జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యం గాపిలుపు: కార్యకర్తలు, నాయకులు విభేదాలు పక్కన పెట్టి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించాలి రెబల్ అభ్యర్థులు లేకుండా చూసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కడియాల కుంట తండా మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్ జన్మదిన వేడుకలు





( లోకల్ గైడ్ షాద్ నగర్)ఫరూక్నగర్ మండలం కడియాలకుంట తండా మాజీ సర్పంచ్ మూడవత్ బుజ్జి రాజు నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు తాండ పెద్దల సమక్షంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడియాల కుంట తండా డిప్యూటీ సర్పంచ్ తావు సింగ్ నాయక్ మరియు వార్డు సభ్యులు తావు సింగ్ నాయక్, దేవి రవి నాయక్, ప్రియాంక దేవేందర్ నాయక్, వివోఎ రాజు నాయక్ , సేవ్య, రెడ్యా, శంకర్,మోహన్ ,రాత్లావత్ రమేష్, రాజా, రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## పోలింగ్ కేంద్రానికి పూర్తి బాధ్యత అధికారులు నిర్వహించాలి

- ఒక్క ఓటర్ ఒక్క ఓటుకు మాత్రమే నిబంధన పాటించాలి

- వికలాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలి

వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్




లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా ప్రతినిధి:వికారాబాద్ జిల్లా లో 2 వ సాదారణ మున్సిపల్ ఎనికల్లో విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు బాధ్యతతో ఎన్ని విధులు నిరవహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు.సోమవారము కలెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల నియమ నిభంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, పోలింగ్ కేంద్రానికి పూర్తి బాధ్యత వహించాలని, చట్టబద్దమైన నిర్ణయాలు తీసుకునే అదికారము ఉంటుందని, పోలింగ్ సామగ్రి స్వీకరించి తనికి చేసుకోవాలని,ఒక ఓటర్ ఒక్క ఓటు నిబంధన పాటించాలని, మహిళలకు , వికలాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.అనంతరము పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార మాస్టర్ ట్రైనర్స్ తో ఎన్నికల విధుల పై అవగాహనా కలిపించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ నోడల్ అధికారి మాధవ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విక్రమ సింహ రెడ్డి , నాగరాజు, నటరాజు , తదితరులు పాల్గొన్నారు.

## 15కోట్ల రైతులను నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) దేశ రైతాంగం నిరంతరంగా చేస్తున్న డిమాండ్ల పట్ల కేంద్ర బడ్జెట్ లో ఎలాంటి స్పందన వ్యక్తం కాలేదని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ ఆరోపించారు.కేంద్ర బడ్జెట్లో వ్యవసాయానికి,గ్రామీణ అభివృద్ధికి కేవలం13శాతం నిధులను మాత్రమే కేటాయించారని,గుప్త పెట్టుబడిదారుల కోసం పారిశ్రామిక రంగానికి ఇచ్చిన ప్రాధాన్యత వ్యవసాయ రంగానికి ఇవ్వలేదని తెలిపారు.దేశ వ్యాప్తంగా శ్రమిస్తున్న రైతులకు వారి అభివృద్ధికి ఈ సంవత్సరం కేటాయించిన నిధులు ఏమాత్రం సరిపోవని,ప్రధానమంత్రి సమ్మాన్ నీది ఎకరాకు18వేలు కేటాయించాలని,రుణమాఫీ చట్టం చేయాలని,పంటల మద్దతు ధరలను సి2+50 శాతం ప్రకారం నిర్ణయించాలని డిమాండ్ చేశారు.బీమా పథకం అమలు చేయాలని,ఎరువుల సబ్సిడీ పెంచాలని,15కోట్ల మంది రైతులు పంటలను సాగు చేయటానికి అనుకూల పరిస్థితులను ఏర్పాటు చేయాలని నిరంతరంగా పోరాడుతున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రైతులు ఉత్పత్తి చేసిన వరి ధాన్యం మన దేశంలోనే కాదు చైనా దేశంలో వరి ఉత్పత్తి కంటే ఎక్కువ అని,కేంద్ర బడ్జెట్లో వరి,గోధుమ,నూనె గింజలు,పప్పు దినుసులు వీటి మద్దతు ధరకు సంబంధించి ఒక్క మాట కూడా మాట్లాడలేదని,సాగునీటి ప్రాజెక్టులపై అసలు స్పందన లేదన్నారు.ఎఐ విస్తారంగా ఇతర నైపుణ్యాలను పెంచే కార్యక్రమాలు కార్పొరేట్ వ్యవసాయాన్ని కొనసాగించే వారికి మాత్రమే ఉపయోగకరంగా ఉన్నాయని,ఐసిఏఆర్ వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు వ్యవసాయ పరిశోధనలకు సంబంధించి కేటాయించిన 6వేల2వందల కోట్లు గత బడ్జెట్ కంటే తక్కువ అని,దేశ రైతాంగం లేవనెత్తిన డిమాండ్ల పట్ల కేంద్ర బడ్జెట్లో ఊసు లేకపోవటం శోచనీయం అన్నారు.కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసుకుంటు కేవలం రాజకీయ అధికారాన్ని కాపాడుకోవడానికి మాత్రమే పాలకుల విధానాలు ఉన్నాయని,రైతు వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకించాలని ఆయన అన్నారు.

## శంషాబాద్ ముచ్చింతల్ చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో వైభవంగా సమతాకుంభ్-2026

శ్రీరామానుజాచార్యా 108 దివ్యదేశాల 4వ బ్రహ్మోత్సవాలు





శంషాబాద్ ,ఫిబ్రవరి 02 (లోకల్ గైడ్)లి; రంగా రెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని చిన్నజీయర్ స్వామి



ఆశ్రమంలో సోమవారం త్రిదండి చిన్నజీయర్ స్వామి పర్యవేక్షణలోసమతాకుంభ్2026 బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.సమతాకుంభ్2026 శ్రీరామానుజాచార్య 108 దివ్యదేశాల 4వ బ్రహ్మోత్సవాల మూడోవ రోజు ఉదయం యాగశాలలో ప్రత్యేక ఆరాధనలు, తీర్థగోష్ఠి నిర్వహించారు. సమాతమూర్తి ప్రాంగణంలో రామానుజ నూత్తందాది పారాయణం చేయడం మన అదృష్టంరెండొవ రోజున జరికిన గరుడ వాహనంపై ఊరేగిన 18 దివ్యదేశ మూర్తులకి తిరుమంజన సేవలు నిర్వహించి, అనంతరం అభిషేకం చేశారు.సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం అనంతరం 37వ దివ్యదేశం నుండి 54వరకు దివ్యదేశాధీశులకు 18 గరుడ సేవలు జరిగాయి సాకేత రామచంద్ర ప్రభువుకు హనుమద్వాహనాము పైన దర్శనం ఇచ్చారు.

## ఆప్యాయంగా అన్నప్రాసన వేడుకలో మాదారం సర్పంచ్ ఉమారాణి నరేష్ కుమార్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 2 : సింగరేణి మండలం మాదారం గ్రామ పంచాయతీ గోవిందు తండా కాంగ్రెస్ పార్టీ యూవ నాయకుడు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వీర అభిమనీ వాంకుడోత్ వీరన్న మౌనిక లా కుమారుడి అన్న ప్రసన్న వేడుకలను సాక్షాత్తు కులాదైవం, నమ్మిన్న వారికీ కోరినాకోరిక్కేలు తీర్చే... ఆ కొరవి వీరభద్రుణ్ని సన్నిధిలో కుటుంబ సమేతంగా మొక్కులను చెల్లించుకోని వీరన్న మౌనికలు కుమారుని అన్నప్రాసన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎల్లప్పుడూ తన వెన్నంటూ ఉంటు సొంత తమ్ముడికంటే ప్రేమ అభిమానం, సర్పంచ్ పదవిలో తన గెలుపు కొరకు అహర్నిశలు కష్టపడ్డా వంకుడోత్ వీరన్న పిలుపు మేరకు నిత్యం ఎన్నో పంచాయతీ పనుల్లాలో బిజీగా గడిపే మాదారం సర్పంచ్ అజ్మీర ఉమారాణి నరేష్ కుమార్ లు వెంటనే స్పందించి తన తమ్ముడైనా వీరన్న కుమారుని అన్న ప్రసన్న వేడుకకు హాజరై పిల్లాడినీ సర్పంచ్ దంపతులు చెంతకు తీసుకొని ఆడిస్తూ, పక్కకవరినీ సరదాగా పాలకరిస్తూ సర్పంచ్ ఉమారాణి వీరన్న తల్లిదండ్రుల యోగక్షేమలను అడిగితెలుసుకొని ఇరువురిని చెంతకు తీసుకోని తమ సాంప్రదాయ రీతిలో యాడి బాపు వారుచూ అంటూ సర్పంచ్ ప్రేమ తో అందరిన్ని పాలకరిస్తూ అన్నప్రాసన కార్యక్రమం లో సందడి చేసినారు. వీరన్న మౌనిక లకు, బాబుకు పట్టు వస్త్రాలను ప్రేమతో అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో మాదారం కాంగ్రెస్ పార్టీ నేత కాసాని, గుర్రం కిట్టు, కిలారి అప్పారావు, బానోత్ కోటేష్( కోఠి) , భర్మవత్ వంశీ, షేక్. బందేలి, శ్యామలాల్, బి ఆర్ ఎస్ నేతలు కిలారి వెంకటేశ్వర్లు, అజ్మీర రవి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

## ఎస్పీ రాజేష్ చంద్ర




లోకల్ గైడ్ తెలంగాణ కామరెడ్డి ప్రతినిధి: కామారెడ్డి ఎస్పీ తాళాలు వేసిన ఇళ్లు, షట్టర్లను టార్గెట్ చేస్తూ చోరీ పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఎస్పీ రాజేష్ చంద్ర వివరాలు వెల్లడించారు. గతనెల 2వ తేదీన అశోక్ నగర్ కాలనీలో జరిగిన చోరీకి సంబంధించి బాధితుడు మాలోత్ బాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో నెల్లూరు జిల్లా (నెల్లూరు డిస్ట్రిక్ట్) వేదాయ పాలెంకు చెందిన చిల్లకూరి కృష్ణారెడ్డి అలియాస్ చండి కృష్ణను పోలీసులు గతనెల 9న అరెస్ట్ చేశారు. ఈ కేసులో తప్పించుకుని తిరుగుతున్న మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన మూడవత్ అంజియా, యప్రల్‌కు చెందిన సత్యనారాయణ (దొంగసొత్తు కొనుగోలు చేసిన వ్యక్తి)లను సిరిసిల్ల బైపాస్ రోడ్డు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు పట్టుకున్నారు.

### తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల్లో..

వీరిద్దరూ కృష్ణారెడ్డి, గొడుగు ప్రభాకర్ లతో కలిసి తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల్లో చోరీలకు పాల్పడుతున్నట్లు తేలింది. చోరీల (తీఫ్ట్) కోసం బైకును చోరీచేసి నంబర్ ప్లేట్ మార్చి వినియోగిస్తున్న విషయంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు కూడా నమోదైనట్లు ఎస్పీ వెల్లడించారు. దొంగిలించిన బంగారు, వెండి ఆభరణాలను ముతూట్ ఫైనాన్స్‌లో తనఖా పెట్టారు. అలాగే గుర్తు తెలియని వ్యక్తులకు సెల్‌ఫోన్లను అమ్మడం, సత్యనారాయణ అనే వ్యక్తి ద్వారా ఇతరులకు అమ్మించి వచ్చిన డబ్బును జల్సాలు, మద్యం, పేకాటకు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి మొబైల్, ఒక వెండి మొలతాడు, ఒక వెండి ఉంగరం, ఒక వెండి గొలుసు, 89 గ్రాములు గల 9 వెండి ముద్దలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పట్టణ సీఐ నరహరి పాల్గొన్నారు.

### లిఫ్ట్ ఇచ్చి బంగారం చోరీ చేసిన వ్యక్తి అరెస్ట్

కామారెడ్డి పట్టణంలోని ఓ వృద్ధురాలిని లిఫ్ట్ ఇచ్చి బంగారం చోరీ చేసిన కేసులో దుండగుడిని అరెస్ట్ చేసినట్టు ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. భరత్ రోడ్డులో నివాసం ఉంటున్న బట్టు నర్సవ్వ కూరగాయల వ్యాపారం చేసుకుంటుంది. భుపుత్రమ్మ కల్యాణ మండపం వద్ద ఆమెతో మాట కలిపిన గాంధారి మండలం నడిమి తండాకు చెందిన రాత్ల రవి గత నెల 30న ఇంటివద్ద దింపుతానని బైకుపై ఎక్కించుకుని తీసుకెళ్లాడు. ఇంటికి వెళ్లక వృద్ధురాలికి కల్లు తాగించి మత్తులోకి జారుకోగానే మెడలో ఉన్న తులం బంగారు గుండ్లను బలవంతంగా లాక్కుని పరారయ్యాడు.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో సొత్తును అమ్మడానికి వెళ్లిన రవిని సుభాష్ రోడ్డులో పట్టుకుని అరెస్ట్ చేశారన్నారు. గుర్తు తెలియని వ్యక్తులను నమ్మి లిఫ్ట్ కోసం వాహనం ఎక్కవద్దని ఎస్పీ సూచించారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ మరో మాయాజాలం

ఎమ్మెల్యే కొత్త పల్లవి – పేదలకు శాశ్వత భవనాలు!

గెలుపే పరమావధిగా అధికార పార్టీ హామీలు!




అశ్వారావుపేట, లోకల్ గైడ్ : అలీ లేదు చూలూ లేదు కొడుకు పేరు సోమలింగం అన్న చందంగా తయారైంది అశ్వారావుపేటలో రాజకీయాల తీరని ప్రజలు విమర్శిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల జోరు పెరుగుతున్న వేళ, పాత వాగ్దానాలు అడ్రస్ లేకపోయినా, కొత్త అబద్ధాలతో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందుకు వస్తున్నారని, ఎమ్మెల్యే సాక్షిగా ఇవన్నీ జరుగుతుండటంతో ప్రజలు ముక్కున వేలేసుకునే పరిస్థితి ఎదురైందని ప్రజలు పుంకాలు పొంకాలుగా చర్చించుకుంటున్నారు. గతంలో నారాయణ రాజ్ ఎస్టేట్ ఇళ్ల స్థలాలంటూ అశ్వారావుపేట ప్రజల 25 ఏళ్ల కలను సాకారం చేస్తామని చెప్పి, చివరకు పేదలకు మిగిల్చింది గుండు సున్నా అని, ఏమి చేయకపోయినా పర్వాలేదు కానీ, పేదవాళ్ళందరం కలిసి ప్రభుత్వ భూమిలో నిర్మించుకున్న 300 ఇళ్లను, ఎటువంటి నోటీసు సమయం ఇవ్వకుండా పోలీస్ పహారాలో జెసిబి లతో పెకిలించి వేసిన వాసనలు మరువకముందే, నేడు మళ్ళీ అదే పాత నాటకాన్ని శాశ్వత భవనాల పేరుతో కొత్త రంగు పులుముతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. పేదోడి గుడిసెపై జెసిబిల ప్రతాపం ఏంటి, కబ్జాదారులకు మాత్రం రెడ్ కార్పెట్ అంటూ ప్రజలు అసహనానికి గురవుతున్నారు. అశ్వారావుపేట పట్టణంలో పేదవాడిపై అధికార పార్టీకి ఉన్న కసి గతంలోనే స్పష్టమైందని, 300 మంది నిరుపేదలు ప్రభుత్వ స్థలాల్లో తలదాచుకుంటే, కనీసం ముందస్తు సమాచారం లేకుండా పోలీసులను మోహరించి, జెసిబిలతో వారి కలలను నేలమట్టం చేసిన చరిత్ర ఈ ప్రభుత్వానిది కాదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రింగ్ రోడ్డులో ఎంపీడీవో ఆఫీస్ పక్కన చిన్నపాటి షెడ్లు వేసుకుని జీవించే కార్మికులపై రోడ్డు వెడల్పు సాకుతో విరుచుకుపడ్డారని, పాత ప్రభుత్వ హాస్పిటల్ పక్కన ఉన్న సామాన్యుడి స్థలాన్ని సైతం వదలకూడదని విశ్వప్రయత్నం చేశారని, ఎంతో కష్టపడి నిర్మించుకున్న పూల కొట్టు చిరంజీవి ఇంటిని నేలమట్టం చేసిన ఘనత ఎవరిదని, ఇదే పట్టణంలో దొంతికుంట చెరువు, మంగళ కుంట చెరువు వంటి ప్రభుత్వ నీటి వనరులు, ఇతర ఖరీదైన ప్రభుత్వ స్థలాలు అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే కబ్జాలకు గురవుతున్నా, పేదవాడికి సెంటు భూమి ఇవ్వడానికి మనసు రాని ఎమ్మెల్యేకు, నాయకులకు ఓటు అడిగే హక్కు ఉందా అంటూ ప్రజలు పెదవిరుస్తున్నారు. అర్హులైన నిరుపేదలకు దక్కాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అధికార పార్టీ నాయకులు తమ అనుచరులకు పంచిపెట్టుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను మా ఇళ్లు ఏవి? అని ప్రజలు నిలదీస్తున్నట్లు సమాచారం. ఓటర్లు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నేతలు ముఖం చాటేయడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.అధికారం ఉన్నప్పుడు కనిపించని పేదవాడు, ఎన్నికలు రాగానే గుర్తుకు రావడం ఈ నాయకుల నైజమని, శాశ్వత భవనాలు కట్టిస్తామనే కొత్త వాగ్దానం కేవలం ఓట్ల కోసమే అని ప్రజలు గ్రహించాలని, 300 పేదల గృహాలను కూల్చేసిన ఈ కాంగ్రెస్ పార్టీ, శాశ్వత భవనాలు కట్టించటం అనేది కేవలం ఎన్నికల హామీ అని ప్రతిపక్ష పార్టీలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తుండడం గమనార్హం. అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు మాతోనే అభివృద్ధి సాధ్యం అంటున్న అధికార పార్టీ కాంగ్రెస్ ను గెలిపిస్తారో, మా వల్లనే అభివృద్ధి ఇప్పటివరకు జరిగిందంటున్న బిఆర్ఎస్ ను గెలిపిస్తారో వేచి చూడాల్సిందే.

# భారత దేశ వినియోగదారుల చైతన్య యాత్ర ప్రారంభమై

నేడు తెలంగాణ రాష్ట్ర మూలో హైద్రాబాద్ కు చేరుకున్న సందర్భంగా

తెలంగాణ రాష్ట్ర కమిటీఅధ్యక్షుడు మామిడి భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్

వెంకటేశ్వర నగర్ సత్‌ జ్ఞాన హై స్కూల్ ప్రిన్సిపల్ సీహెచ్ మల్లేశంగారి చొరవ తో వినియోగదారుల చైతన్య కార్యక్రమం నిర్వహించడం జరిగినది




కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 02 ( లోకల్ గైడ్ ప్రతినిధి)దేశంలోనీ వినియోగదారులను చైతన్య పరుస్తూ, జాతీయ వినియోగదారుల సమాఖ్యలను సంఘటిత పరుస్తూ, రక రకాలుగా వస్తున్న మోస పూరిత ప్రకటనల ద్వారా మోస పోతున్న ప్రజల ను రక్షిశీచడమేలక్ష్యంగా కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ ద్వారా ప్రారంభమై,డిసెంబర్ 24 2025 న జాతీయవినియోగదారుల దినోత్సవం సందర్భంగా, భారత దేశ వినియోగదారుల చైతన్య యాత్ర ప్రారంభమై నేడు తెలంగాణ రాష్ట్ర మూలో హైద్రాబాద్ కు చేరుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కమిటీఅధ్యక్షుడు మామిడి భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ వెంకటేశ్వర నగర్ సత్‌ జ్ఞాన హై స్కూల్ ప్రిన్సిపల్ మల్లేశం గారి చొరవ తో వినియోగదారుల చైతన్య కార్యక్రమం నిర్వహించడం జరిగినది,, ఈ కార్యక్రమంలో జాతీయ వినియోగదారుల సమాఖ్య ఫౌండర్ చైర్మన్ డా అనంత్ శర్మ ,, సమాఖ్య జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి ప్రీతి పాండ్య, గౌరవ అతిథి రిటైర్డ్ జడ్జి నేరెళ్ళ మాల్యాద్రి,జాతీయవినియోగదారుల మండలి ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి,, జాతీయ కో ఆర్డినెటర హరిప్రియ,, రాష్ట్ర కార్య నిర్వహణ అధ్యక్షురాలు దొంతి శిల్పా రెడ్డి,, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హత్వార్ సుప్రభ, జాతీయ సీనియర్ కార్యదర్శి శివ పార్వతి, సి సి ఐ రాష్ట్ర కోఆర్డినేటర్ అయూబ్ ఖాన్,, అందే శ్రీధర్ రెడ్డి,, కోటి ధర్మ తేజ, ప్రవీణ , విప్లవ జ్యోతీ,సత్‌ జ్ఞాన హై స్కూల్ టీచర్స్ & స్టాఫ్,, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కార్మిక వ్యతిరేక 'లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి..

ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి..

డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు చైతన్య రెడ్డి



కుత్బుల్లాపూర్ జనవరి 02 (లోకల్ గైడ్ ప్రతినిధి)కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 'లేబర్ కోడ్స్'ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, సీఐటీయూ తదితర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, రైతులు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) మేడ్చల్ జిల్లా కమిటి పిలుపునిచ్చింది. ఈ సమ్మెకు మద్దతుగా సోమవారం జిల్లా నాయకులు చైతన్య రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేసారు. లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే దేశం మళ్లీ బానిస వ్యవస్థ వైపు నడుస్తుందని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ చట్టాల ద్వారా యాజమాన్యానికి కార్మికులను ఇష్టానుసారంగా నియమించుకునే, తొలగించే అధికారం లభిస్తుందని, ఫలితంగా శాశ్వత ఉద్యోగాలు తగ్గి కాంట్రాక్ట్, క్యాజువల్ ఉద్యోగాలు పెరిగే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. దీంతో కోట్లాది కార్మికులు ఉద్యోగ భద్రత కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేసింది. కొత్త చట్టాల ప్రకారం రోజుకు 8 గంటల బదులు 12 గంటల వరకు పని చేయించే అవకాశాన్ని కల్పించడం కార్మికుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, అదనపు పని చేసినా సరైన ఓవర్‌టైమ్ వేతనం ఉండదని విమర్శించింది. ఇది కార్మికుల కుటుంబ జీవితం, సామాజిక జీవనాన్ని కూడా దెబ్బతీస్తుందని పేర్కొంది. ట్రేడ్ యూనియన్ల హక్కులను హరిస్తూ, సమ్మె చేయాలంటే ముందస్తు అనుమతులు, నోటీసులు తప్పనిసరి చేయడం ద్వారా సంఘటిత పోరాటాలను అణిచివేయాలనే కుట్ర ఈ చట్టాల్లో స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించింది. అలాగే ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యుటీ వంటి సామాజిక భద్రతా పథకాలు బలహీనపడతాయని, ముఖ్యంగా అసంఘటిత రంగంలో పనిచేసే కోట్లాది కార్మికులు ఎలాంటి రక్షణ లేకుండా మిగిలిపోతారని తెలిపింది. లేబర్ కోడ్స్ వల్ల లాభపడేది కేవలం కార్పొరేట్ సంస్థలేనని, నష్టపోయేది దేశ సంపదను సృష్టించే కార్మిక వర్గమేనని స్పష్టం చేసింది. కార్మికులను హక్కుల్లేని యంత్రాల్లా మార్చడమే ఈ చట్టాల అసలు ఉద్దేశమని విమర్శించారు. ఇది కేవలం కార్మికుల సమస్య మాత్రమే కాదని, ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిగా భావించాలని, లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు పోరాటం ఆగదని ప్రకటిస్తూ ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కార్మికులు, యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మదీనాగూడలో శానిటేషన్ వైఫల్యాలపై ప్రజావాణిలో ఫిర్యాదు

-దోమల బెడదతో ప్రజల ప్రాణాలతో చెలగాటం

-జిహెచ్ఎంసి నిర్లక్ష్యంపై పవన్ కుమార్ ఆగ్రహం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): జిహెచ్ఎంసి పరిధిలోని మియాపూర్ సర్కిల్-48, మదీనాగూడ డివిజన్ శాంతినగర్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాలలో నెలకొన్న తీవ్ర శానిటేషన్ సమస్యలు, స్వచ్ భారత్-స్వచ్ హైదరాబాద్ కార్యక్రమాల అమలులో ఉన్న లోపాలు, అలాగే విపరీతంగా పెరుగు తున్న దోమల బెడదపై మదీనాగూడ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు పవన్ కుమార్ ప్రజావాణి వేదికగా అధికారికంగా ఫిర్యాదు చేశారు.స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించిన పవన్ కుమార్, దోమల నియంత్రణకు తగిన చర్యలు చేపట్టకపోవడం వల్ల డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ వంటి ప్రమాదకర వ్యాధులు ప్రబలే పరిస్థితి ఏర్పడిందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రజారోగ్యంపై జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యానికి స్పష్టమైన నిదర్శనమని ఆయన మండిపడ్డారు. స్వచ్ భారత్, స్వచ్ హైదరాబాద్ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలు కాగితాలకే పరిమితమై, క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని విమర్శించిన పవన్ కుమార్, డ్రెయినేజీ శుభ్రత, చెత్త సేకరణ, ఫాగింగ్ వంటి మౌలిక పనులు సక్రమంగా జరగకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నార ని తెలిపారు. ఈ నేపథ్యంలో మదీనాగూడ డివిజన్‌లో తక్షణమే ఫాగింగ్, యాంటీ-లార్వా స్ప్రే, సమగ్ర శానిటేషన్ కార్యక్రమాలను అమలు చేసి ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించాలని ప్రజావాణి ద్వారా జిహెచ్ఎంసి అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజల సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని, అధికారులు స్పందించకపోతే మరింత ఉద్యమాత్మకంగా పోరాటం చేస్తానని పవన్ కుమార్ స్పష్టం చేశారు.

# ప్రజావాణి వినతుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02(లోకల్ గైడ్ న్యూస్):ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వినతులను నిర్ణీత గడువులో పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. వివిధ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ప్రజలు వినతి పత్రాలు సమర్పించి తమ సమస్యలను వివరించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, హౌజింగ్, విద్యుత్, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 91వినతులు అందినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలు సీరియస్‌గా పరిగణించి పక్షం రోజుల్లోగా తీసుకున్న చర్యలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్‌ను ఆదేశించారు. పరిష్కరించిన ప్రతి దరఖాస్తుకు సంబంధించిన పూర్తి వివరాలను డీఆర్‌ఓకు అందజేయాలని అధికారులను సూచించారు.పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, హాస్టల్స్‌ను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించాలని ఆదేశించారు. ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహణ, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయులు అధ్యాపకుల పనితీరు తదితర అంశాలపై నివేదిక సమర్పించాలని తెలిపారు.అలాగే హాస్టల్స్‌లో ఏర్పాటు చేసిన ఫిర్యాదు పెట్టెలను పరిశీలించి, అందులో వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసి సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. హాస్టల్స్‌లో శుద్ధమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం, తాజా కూరగాయలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.స్టూడెంట్ వెల్నెస్ కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి సారించి, 8వ తరగతి నుండి 12వ తరగతి వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని తెలిపారు.అలాగే పెండింగ్‌లో ఉన్న ఆర్టీఐ ఫిర్యాదుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ,సంబంధిత శాఖల పీఐఓలతో డీఆర్ఓ ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, డీఆర్డీవో మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు

# ఈరోజు ఏదులాపురంలో మంత్రి పొంగులేటి రోడ్ షో



ఖమ్మం: లోకల్ గైడ్: ఉదయం 8 గంటల నుంచి 8,9,12,13,7వ వార్డుల్లో పర్యటనఏదులాపురం : మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం (రేపు) ఏదులాపురం మున్సిపాలిటీలో రోడ్ షో నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటల నుంచి 8,9,12,13,7వ వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించనున్నారు. ఆయా వార్డుల ప్రధాన కూడళ్లలో జరిగే రోడ్ షోల ద్వారా అభ్యర్థుల విజయానికి మద్దతుగా ఆయన ప్రసంగించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులు, పార్టీ శ్రేణులు, వార్డు ఇన్ చార్జిలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# త్రివేణి స్కూల్ ఎన్సిసి ఆఫీసర్ శ్యాంసింగ్ కి పదోన్నతి




ఖమ్మం: లోకల్ గైడ్:ఖమ్మం పట్టణంలో త్రివేణి పాఠశాలకు చెందిన మరియు అసోసియేట్ ఎన్సిసి ఆఫీసర్(టూచీూ) గా విధులు నిర్వహిస్తున్న శ్యాంసింగ్ కి థర్డ్ ఆఫీసర్ నుంచి సెకండ్ ఆఫీసర్ గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా 11( ు) బెటాలియన్ కార్యాలయంలో నిర్వహించిన ర్యాంక్ సెర్మని కార్యక్రమంలో కమాండింగ్ ఆఫీసర్ , కల్నల్ గాఖ భద్ర మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నవీన్ యాదవ్ యాదవ్ కలిసి శ్యాంసింగ్ భుజాలపై షోల్డర్ స్టార్స్ ను అధికారికంగా ధరింపజేశారు. ఈ కార్యక్రమం సైనిక సాంప్రదాయాలు క్రమశిక్షణతో అత్యంత గౌరవప్రదంగా నిర్వహించబడింది . శ్యాంసింగ్ గారు ఎన్సిసి క్యాడేట్ల శిక్షణలో క్రమశిక్షణ, దేశభక్తి,నాయకత్వ లక్షణాల అభివృద్ధికి, అంకితభావంతో సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ఈ పదోన్నతి లభించడం గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా త్రివేణి ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ తోటి పి ఈ టి మిత్రుడు సెకండ్ ఆఫీసర్ గా పదోన్నతి పొందడం మాకు, మా సంస్థకు,చాలా గర్వంగా ఉందని తెలియజేశారు. స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం శ్రేయోభిలాషులు సెకండ్ ఆఫీసర్ శ్యాంసింగ్ గారి కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

# ఫోటో ఓటర్ స్లిప్ లు ప్రతి ఇంటికి పంపిణీ చేస్తూ రసీదు తీసుకోవాలి.

ముస్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్




మిర్యాలగూడ ఫిబ్రవరి 2 (లోకల్ గైడ్ తెలంగాణ )ఫోటో ఓటర్ స్లిప్ల పంపిణీ కోసం బి ఎల్ వో లా సమావేశం ఏర్పాటు చేయనున్నది ఈ సమావేశంలో బిఎల్వోలు కు ఈ సి ఐ వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసిన ఫోటో ఓటర్ స్లిప్పులను ఎలక్ట్రాల్ రోల్ ఓటర్ల జాబితాను అందించినది ఈ



సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఫోటో ఓటర్ స్లిప్పులు ప్రతి ఇంటికి తిరిగి పంపిణీ చేస్తూ వారి నుంచి రసీదు తీసుకోవాలని ఓటు హక్కు కలిగిన వారికి మాత్రమే ఇవ్వాలని ఇంట్లో ఉన్న చిన్న పిల్లలకు ఫోటో ఓటర్ స్లిప్పులు ఇవ్వద్దని అలాగే ఎక్కువ మొత్తంలో ఒకేసారి ఒకే వ్యక్తికి ఇవ్వకూడదని ఈ పంపిణీ కార్యక్రమం ఎన్నికల రోజు కంటే మూడు రోజుల ముందుగానే పూర్తి చేయాలని ఇంకా ఎవరైనా చనిపోయిన వారు కానీ వలస వెళ్లినవారు కానీ ఉన్నట్లయితే వారి యొక్క లిస్టును తయారు చేయాలని అలాగే ఎవరైనా పర్సన్ విత్ డిజబిలిటీ కలిగిన హ్యాండ్ క్యాప్డ్ ఓటర్స్ వివరాలను కూడా నమోదు చేసి అందజేయాలని పోలింగ్ సిబ్బందికి సహకరించాలని వారికి కావలసినటువంటి ఏర్పాట్లను చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు బాలు గుడిపాటి కోటయ్య, సైదిరెడ్డి, మెప్మా సిబ్బంది బక్కయ్య శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది సహజ్ శంకర్ జానీ బిఎల్ఓ సూపర్వైజర్లు బిఎల్వోలు పాల్గొన్నారు

# తక్షణమే సమస్యలను పరిష్కరించాలి మజ్దూర్ యూనియన్ డోర్నకల్ బ్రాంచ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 2 : కారేపల్లి రైల్వే జంక్షన్ అవరణంలో ఎ ఐ ఆర్ ఫ్ ఎస్ సీ ఆర్ ఎమ్ యు పిలుపు మేరకు రైల్వే కార్మికుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మజ్దూర్ యూనియన్ డోర్నకల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో రైల్వే కార్మికులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఆందోళన కార్యక్రమాలు కారేపల్లి రైల్వే స్టేషన్, (పీ వే) ఆఫీస్ యూనిట్లలో శాంతియుతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రైల్వే కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, రైల్వే యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ సీ ఆర్ ఎమ్ యు డోర్నకల్ బ్రాంచ్ చైర్మన్ కామ్రేడ్ చరణ్ నాయక్, సెక్రటరీ కామ్రేడ్ అంజి యాదవ్, అసిస్టెంట్ సెక్రటరీలు కామ్రేడ్ కరణ్ సింగ్, కామ్రేడ్ బాలాజీ, వైస్ చైర్మెన్లు కామ్రేడ్ సుందరయ్య, కామ్రేడ్ అరుణ్, యూత్ కమిటీ సభ్యులు బెజవాడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో టేకు చెట్లు మాయం గేట్ కారేపల్లి ఆశ్రమ పాఠశాలలో...!



ఖమ్మం జిల్లా, కారేపల్లి:లోకల్ గైడ్, ఫిబ్రవరి 2 : గేట్ కారేపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో టేకు చెట్లు మాయం.. మండల పరిధిలోని గేట్ కారేపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వకుండానే పచ్చని టేకు కలప చెట్లను నరికి వేయడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నరికిన చెట్ల సమాచారంను పాఠశాల హెచ్ఎం వెంకటరమణ గోప్యంగా ఉంచడం పలు విమర్శలకు తావిస్తోంది. నరికిన చెట్ల ఆనవాళ్లను కనిపించకుండా పాఠశాల హెచ్ఎం నానా తంటాలు పడుతున్నట్లు సమాచారం. ఓ వైపు విద్యాశాఖ ఉన్నత అధికారులు పాఠశాలలో పచ్చదనానికి అధిక ప్రాముఖ్యత ఇస్తుండగా, గేట్ కారేపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో మాత్రం అందుకు భిన్నంగా కొనసాగుతుండడం కనిపిస్తున్నది. నరికిన టేకు దుంగల నిల్వ ఉంచిన సమాచారం సంబంధిత ఉన్నతాధికారులకు తెలియపరచకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ఐటీడీఏ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి పచ్చని చెట్లను నరికివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

# పోలంపల్లి లో ఉపాధి హామీ పనుల ప్రారంభం

సర్పంచ్ హేమలత బాలాజీ





ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 2 : కారేపల్లి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ పథకం కింద పనులను గ్రామపంచాయతీ సర్పంచ్ హేమలత బాలాజీ ఆధ్వర్యంలో విజయవంతంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ అభివృద్ధికి, గ్రామ ప్రజల జీవనోపాధికి ఎంతో దోహదపడుతోంది.ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో నిరుద్యోగ సమస్యను తగ్గించడం, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు స్థిరమైన ఆదాయం కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం. ఈ నేపథ్యంలో శ్రీమతి హేమలత బాలాజీ ముందడుగు వేసి, గ్రామంలోని అవసరాలను గుర్తించి పనులను ప్రారంభించారు. కాలువల శుభ్రపరిచే పనులు, రోడ్ల మరమ్మతులు, మొక్కలు నాటడం, చెరువుల అభివృద్ధి వంటి పనులు చేపట్టడం వల్ల గ్రామ సుందరీకరణతో పాటు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ఆస్తులు కూడా ఏర్పడుతున్నాయి.సర్పంచ్ సమర్థ నాయకత్వం వల్ల ఉపాధి హామీ పనులు పారదర్శకంగా, ప్రజల భాగస్వామ్యంతో సాగుతున్నాయి. కూలీలకు సమయానికి పనులు కల్పించడం, వారి వేతనాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవడం ద్వారా గ్రామ ప్రజల్లో సర్పంచ్ పై నమ్మకం మరింత పెరిగింది. ముఖ్యంగా మహిళా కార్మికులకు ఉపాధి లభించడం వల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతోంది.మొత్తానికి, పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులను హేమలత బాలాజీ నాయకత్వంలో ప్రారంభించడం గ్రామ అభివృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తోంది. ఈ విధమైన ప్రజాహిత కార్యక్రమాలు కొనసాగితే పోలంపల్లి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# క్రీడలతో క్రమశిక్షణ,శారీరక, మానసిక స్థితి మెరుగవుతుంది

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

కేశంపేట మండల్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం

కొండారెడ్డిపల్లిలో టోర్నీని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్) క్రీడలతో మానసిక శారీరక, ఆరోగ్య పరిస్థితులు మెరుగవుతుందని,క్రీడాకారులు క్రమశిక్షణతో ఆడుతూ మండల్ లెవెల్ నుండి రాష్ట్ర మరియు దేశ స్థాయి వరకు రాణించాలని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.కేశంపేట మండలంలో మండల్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ సీసన్-1 ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల్ లెవెల్ క్రీడాకారులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ



కార్యక్రమంలో కొండారెడ్డిపల్లి సర్పంచ్ పల్లె ఆనంద్,మాజీ సర్పంచ్ సీనియర్ బీఆర్ఎస్ నాయకులు శేఖర్ పంతులు,తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి,లింగం దాన సర్పంచ్ నాగిళ్ల వెంకటేష్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,తూర్పు గడ్డ తండా సర్పంచ్ తుకారాం,లేమామామిడి సర్పంచ్ సులోచన శ్రీనివాస్,మాజీ సర్పంచ్ జంగయ్య,ఆంజనేయులు,మాజీ ఎంపిటిసిలు రాంచందర్,యాదయ్య,ఉపసర్పంచ్ సర్పంచులు బీఆర్ఎస్ నాయకులు రాంరెడ్డి,సుదర్శన్,తాంద్ర నరేందర్ రెడ్డి,మన్మధ రెడ్డి,సాజీద్,నాగరాజ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పోమాల్ పల్లిలో శ్రీ శ్రీ శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ కేశం పేట్) కేశంపేట మండలం పోమాల్ పల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వెంకటేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి, కొండారెడ్డిపల్లి సర్పంచ్ పల్లె ఆనంద్,మాజీ సర్పంచ్ సీనియర్ బీఆర్ఎస్ నాయకులు శేఖర్ పంతులు,తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి,లింగం దాన సర్పంచ్ నాగిళ్ల వెంకటేష్,తూర్పు గడ్డ తండా సర్పంచ్ తుకారాం,లేమామామిడి సర్పంచ్ సులోచన శ్రీనివాస్,మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి,ఆంజనేయులు,మాజీ ఎంపిటిసిలు రాంచందర్,యాదయ్య,ఉపసర్పంచ్ సర్పంచులు బీఆర్ఎస్ నాయకులు రాంరెడ్డి,సుదర్శన్,తాంద్ర నరేందర్ రెడ్డి,మన్మధ రెడ్డి,సాజీద్,నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\